www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 253 ఆదివారం, జూన్ 07, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం

- అష్టదరిద్రులు అడ్డంపడ్డా అభివృద్ధి ఆగదు
- ఎవరెంత ఏడ్చినా.. ఆర్ఆర్ఆర్ నిర్మిస్తాం
- వరి వేస్తే ఉరి అనే రోజులు పోయాయి
- కాళేశ్వరం లేకున్నా లక్ష టన్నుల ధాన్యం పండింది
- ఇంతకాలం ఎక్కడ నీళ్లున్నా కాళేశ్వరం అంటూ ప్రచారం
- ధాన్యం కొనకుంటే మోడీ సంగతి తేలుస్తాం
- అభివృద్ధి నిరోధకంగా బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు
- కోహెడ పండ్ల మార్కెట్‌కు శంకుస్థాపనలో సిఎం రేవంత్ రెడ్డి



**రంగారెడ్డి,జూన్ 6 :** రంగారెడ్డి జిల్లాలోని కోహెడలో నిర్మించనున్న సమీకృత పండ్ల మార్కెట్ మనకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొ స్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్థానికంగా పండ్ల మార్కెట్‌తో పాటు ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ కాంప్లెక్స్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భ ంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. నగరంలోని పండ్ల మార్కెట్‌ను కోహెడకు తరలించిన



ప్పుడు తాత్కాలిక టెంట్లు వేశారు. గాలివాన వచ్చినప్పుడు రైతులకు గాయాలయ్యాయి. ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మిస్తానని నాడు ఎంపీగా ఉన్నప్పుడు హామీ ఇచ్చాను. పండ్లు, కూరగాయలు అన్నీ లభించేలా ఈ మార్కెట్‌ను నిర్మిస్తున్నాం అన్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. తాగేందుకు నీళ్లు ఉండవు.. కూర్చునేందుకు స్థలం ఉండదు. అందుకే అన్ని మిగతా2లో...

# పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యం

## - ఆర్థిక సలహా మండలితో ప్రధాని సమావేశం



**న్యూఢిల్లీ,జూన్ 6 :** పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీ కీలక భేటీకి అధ్యక్షత వహించారు. శనివారం పీఎం-ఆర్థిక సలహా మండలితో సమావేశయ్యారు. యుద్ధం ముగింపుపై అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో యుద్ధ ప్రభావాన్ని తగ్గించే చర్యలపై చర్చించినట్లు సమాచారం. ఆర్థికవృద్ధిని బలోపేతం చేయడం, బయటి నుంచి వచ్చే ఒడుదొడుకులను తట్టుకునే మిగతా2లో...

# వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

- ముందస్తు చర్యలకు సిద్ధం కండి
- ధాన్యం కొనుగోళ్లు, సిఎం పర్యటనలపై జాగ్రత్తలు
- కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ ఆదేశాలు

**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణలో వర్షాల హెచ్చ రికల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాని, ముందస్తు చర్యలకు దిగాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాల పరిస్థితులు, వరి కొనుగోళ్లు, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపై

మిగతా2లో...






## మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. పాల్గొన్న కేటీఆర్

**కౌలాలంపూర్,జూన్ 6:** బీఆర్ఎస్ మలేషియా శాఖ , మలేషియా తెలంగాణ అసోసియేషన్ (మైటా) ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాలా కౌలాలంపూర్ నగరంలోని ఎంఈసీసీకన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఇతర నాయకులు మిగతా2లో...

# ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

- భూదందాలో సిఎం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ ప్రముఖులు
- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపణలు



**హైదరాబాద్,జూన్ 6 :** రూ.లక్ష కోట్ల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి సర్కార్ పెద్దలకు అప్పగిస్తోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం కుటుంబ సభ్యులు, ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు భూదందాలో చురుకుగా ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ప్రభుత్వ భూములను సుప్రీంకోర్టు వరకు వెళ్లి తాము కాపాడుతామని స్పష్టం చేశారు. హైడ్రా..పేదల కాలనీల్లో దాడులు చేసి ఆ భూములను పెద్దలకు అప్పగిస్తోందని మండిపడ్డారు. శ్రీఆదిత్య కంపెనీ రివర్ బెడ్‌పైన ప్రాజెక్టు కడుతోందని.. ఆ కంపెనీ వెనుక ఓ ఎంపీ ఉన్నారన్నారు. శ్రీ ఆదిత్య కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే పర్మిషన్ ఇచ్చారని.. దాన్ని ముట్టుకునే దమ్ము ప్రభుత్వానికి ఉందా మిగతా2లో...



## సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

### మలేషియా ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణలో సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మలేషియా కంపెనీలు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేలా ముందుకు రావాలని సూచించారు.

మిగతా2లో...

# సింగరేణిలో 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు

- సగటున 50 లక్షల టన్నులు ఉండాల్సింది
- కొన్ని ప్రాజెక్టుల్లో పనులు ఆగిపోవడంతో తగ్గిన ఉత్పత్తి
- సింగరేణి సంస్థ వివరణ



**హైదరాబాద్,జూన్ 6 :** తెలంగాణకు చెందిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రస్తుతం బొగ్గు నిల్వలు, టెండర్ విధానాలు, ఆరోపణలపై వివరణ ఇచ్చింది. ప్రస్తుతం 26.51 లక్షల టన్నుల బొగ్గు మాత్రమే అందుబాటులో ఉందని సంస్థ తెలిపింది. గత 10 సంవత్సరాల్లో ఇదే అత్యల్ప స్థాయి స్టాక్‌గా నమోదు అయినట్లు స్పష్టం చేసింది. 2014-2024 మధ్య సగటు బొగ్గు నిల్వలు సుమారు మిగతా2లో...

## ఇసుక అక్రమ రవాణ నిరోధానికి చర్యలు

- అధికారునుద ఆదేశించిన మంత్రి వివేక్

2లో




## సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

### అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూన్ 6 :** మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. 8 వేల గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఇవి మహిళల ఆత్మగౌరవ భవనాలని మంత్రి సీతక్క అభివర్ణించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సర్ అధికారులతో మంత్రి సీతక్క శనివారం సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. మహిళా భవనాల నిర్మాణ పురోగతిని రోజూ మిగతా2లో...

# వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రత్యామ్నాయం... బ్లూకలర్ జాబ్స్

- పరిస్తితులకు అనుగుణంగా యువత్ స్కిల్ అలవర్చుకోవాలి
- జలవనరులను కాపాడేందుకే హైడ్రా ఏర్పాటు
- డ్రగ్స్ నివారణకు ఈగిల్ ఫోర్టస్ ఏర్పాటు: సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి




## నీట్ రీ-ఎగ్జామ్ పేపర్ లీక్ కాలేదు

- తప్పుడు ప్రచారంపై ఎన్‌టీఏ సీరియస్

వివరాలు 2లో

# వ్యవసాయాన్ని పండగ చేయడమే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వసతులతో కూడిన ఇంటిగ్రేటెడ్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ సదుపాయాలు కల్పించుకుంటేనే.. మనది అంతర్జాతీయ నగరం అవుతుంది. ఎవరెంత ఏడ్చినా.. ఆర్‌ఆర్‌ఆర్ ఆగదు. అభివృద్ధి కూడా ఆగదు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అని నిరూపిస్తున్నాం. కాళేశ్వరం కూలేశ్వరం అయినా.. దేశంలోనే అత్యధిక వరి పండిస్తున్నాం. వరి వేస్తే.. ఉరే అని చెప్పిన రోజులు కావు ఇవి. వరి రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని ధ్వజమెత్తారు. కాళ్లలో కట్టెలు పెట్టినా.. మూసీలో పడి దొర్లినా వాళ్లను పట్టించుకోమని విమర్శించారు. అసూయ పడేవాళ్లు, అజీర్ణం చేసుకునేవాళ్లు ఎప్పుడూ ఉంటారని ఎద్దేవా చేశారు. రూ.2,284 కోట్లతో 239 ఎకరాల్లో ఫ్రూట్ మార్కెట్ నిర్మిస్తున్నారు. చుక్కనీరు ఎత్తిపోయకుండా లక్షల మెట్రిక్ టన్నుల పంట పండలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ నీళు న్నా కాళేశ్వరం నీళ్లు అనేవారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయిందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కాళేశ్వరాన్ని రూ.లక్ష కోట్లు వెచ్చిస్తే గోదావరి పాలయ్యాయని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో విధ్వంసం చేస్తే.. మేం వికాసం వైపు నడిపిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు అసూయ, పగ తమపై చూపండని.. కానీ ప్రజలపై కాదని చెప్పారు. సమస్యలు వస్తే పారిపోమని.. నిలబడి కొట్లాడి పరిష్కరించుకుంటామని అన్నారు. ఫామ్‌హౌస్ కేడీతోనైనా, ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. చేతకాకపోతే దిగిపొమ్మంటున్నారని.. తాము అల్లాటప్పాగా రాలేదని చెప్పారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతామని హెచ్చరించారు. మర్యాద తప్పితే.. పొలిమేరలు కూడా దాటనివ్వమని వార్నింగ్ ఇచ్చారు. మోదీని చూపి భయపెట్టాలనుకుంటే.. ఇక్కడెవరూ భయపడేవారు లేరని చెప్పుకొచ్చారు ఈనెల 15 తర్వాత వడ్లు కొనకపోతే కేంద్రం సంగతి చూస్తామని హెచ్చరించారు. మాకు మాటలే కాదని.. చేతలు కూడా తెలుసునని అన్నారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తెచ్చుకోవాలో తమకు తెలుసునని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోందని వ్యాఖ్యానించారు. భూముల ధరలు బాగా పెరిగాయని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ పెరగడంతో వ్యవసాయం కుంటుపడిందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో 1.34 కోట్ల మంది నివసిస్తున్నారని తెలిపారు. ఒకప్పుడు హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండేవని వెల్లడించారు. గడ్డిఅన్నారం నుంచి ఫ్రూట్ మార్కెట్‌ని ఇక్కడికి తరలించారని ప్రస్తావించారు. రేకుల షెడ్లు వేస్తే.. అవి గాలి దుమారానికి ఎగిరిపోయాయని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ నిర్మిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. పండ్ల మార్కెట్ కోసం మనం చేసిన ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూశారని ధ్వజమెత్తారు. అందరి అవసరాలు తీర్చేలా మార్కెట్ నిర్మాణం చేయబోతున్నామని స్పష్టం చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌తో ఏటా రూ.8 వేల కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. మన ప్రాంతంలో రైతులు అన్ని రకాల పండ్లు పండించాలని ఆకాంక్షించారు. ఫార్మా సిటీ వద్దని ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయి కంపెనీలను ఇక్కడికి తీసుకురాబోతున్నామని వివరించారు. కాలుష్యం లేని పరిశ్రమలే ఈ ప్రాంతానికి వస్తాయని వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ, మార్కెట్, ఆర్ఆర్ఆర్ వద్దంటూ అడ్డం పడుతున్నారని చెప్పుకొచ్చారు. వరంగల్ ఎయిర్‌పోర్టు వద్దని అడ్డుకుంటోందని ఆగ్రహించారు. గతంలో కావాలని మనం పోరాడితే.. ఇప్పుడు అష్టదరిద్రులు అడ్డం పడుతున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చేద్దామంటే అడ్డుపడుతున్నారు.. ధర్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. 2034 వరకు ప్రజాపాలన ఉంటుందని స్పష్టం చేశారు.

# వర్షాకాలం వస్తోంది జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి)

అధికారులకు పలు సూచనలు చేశారు. శనివారం సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో వర్షాల ప్రభావంపై ప్రత్యేకంగా చర్చించిన సీఎస్, అన్ని జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని సులభంగా విక్రయించేలా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న వరి కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని జిల్లా యంత్రాంగానికి సీఎస్ సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షాల హెచ్చరికలు, వరి కొనుగోళ్లు, సీఎం పర్యటనల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనల ఏర్పాట్లపైనా సీఎస్ అధికారులతో చర్చించారు. సీఎం పర్యటనలు విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, ప్రజాసభల నిర్వహణ, రవాణా సౌకర్యాలు, వసతి ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు.

# వైట్ కాలర్ జాబ్స్‌కు ప్రత్యామ్నాయం...బ్లూకలర్ జాబ్స్

**హైదరాబాద్,జూన్ 6:** ఉపాధి విషయంలో.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యువత ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయా రంగాల్లో స్కిల్స్ పెంచుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఏఐ కారణంగా వైట్ కాలర్ జాబ్‌లు పోతున్నాయని అందరూ ఆందోళన చెందుతున్నారు. వైట్ కాలర్ జాబ్‌లకు ప్రత్యామ్నాయం బ్లూ కాలర్ జాబ్స్. యువతరం వాటిపై దృష్టి సారించాలి. అందుకు అవసరమైన స్కిల్స్ పెంచుకోవాలని సీఎం తెలిపారు. జలవనరుల కబ్జాను అడ్డుకునేందుకే హైడ్రాను ఏర్పాటు చేసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నేడు ఎవరైనా చెరువులు, కుంటల వంటివాటి జోలికి వెళ్లాలంటే భయపడుతున్నారని చెప్పారు. బెంగళూరులో ఓ సదస్సులో పాల్గొన్న సీఎం.. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌పై మాట్లాడారు. ధనికులు విలాస భవనాలు, ఫామ్ హౌస్‌ల కోసం చెరువులను ఆక్రమిస్తున్నారు. అంతేకాకుండా తమ భవనాల వ్యర్థాలను చెరువుల్లో కలుపుతున్నారు. ఈ కబ్జాలను అరికట్టేందుకే సీనియర్ ఐపీఎస్ నేతృత్వంలో 3 వేలమందితో హైడ్రా ఏర్పాటు చేశాం. ఇవాళ ఎవరు ఆక్రమణలకు పాల్పడినా.. ఆ కట్టడాలను నేలమట్టం చేస్తున్నాం. డ్రగ్స్ నివారణకు ఏర్పాటు చేసిన ఈగల్ ఫోర్స్ దేశంలోనే ఉత్తమమైనది. హైడ్రా, ఈగల్ ఫోర్స్‌లను దేశమంతా ఆసక్తిగా చూస్తోందన్నారు. తనను మభ్యపెట్టడం అంత ఈజీ కాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పరిపాలనలో కామన్ సెన్స్ అనేదే ముఖ్యమని.. కామన్ సెన్స్‌తో సమస్యలు పరిష్కారం చేసేవే ఎక్కువ అని తెలిపారు. తాను కేసీఆర్ మీడియా పీపుల్స్‌ను కూడా మీడియా సమావేశానికి పిలుస్తానన్నారు. వాళ్ళ మైండ్ సెంట్ ఏంటో తెలుసుకుంటానని చెప్పారు. తనకు వేరే ఏ పని లేదని.. 16 నుంచి 18 గంటలు పని చేస్తానన్నారు. తాను ఫుట్‌బాల్ ఆడతానని.. అందుకే మెస్సీని తీసుకువచ్చినట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు మళ్లించాలనేది తన లక్ష్యమని చెప్పారు.

తాను కొద్ది మంది జర్నలిస్ట్‌లతో రాత్రి సమయంలో మాట్లాడతానని, పాలనపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటా అన్నారు. తనకు వ్యతిరేకంగా వార్తలు రాసినా చూస్తానని, దాని నుంచి కూడా కొంత సమాచారం వస్తుందన్నారు.

పేదలు చెరువు పరిసరాలు ఆక్రమి ంచుకున్నారు అంటే అర్థం చేసుకుంటానని.. కానీ పెద్ద వాళ్ళు కూడా చెరువులను అక్రమిస్తే ఎట్లా? అని ప్రశ్నించారు. హైడ్రా వచ్చాక.. ఎవరైనా ఇప్పుడు ధైర్యం చేస్తారా అడగండి. చెరువు కబ్జా చేయడానికి ఆలోచన చేస్తారేమో అని నిలదీశారు.

ఓ వైపు క్యాస్టిజం వద్దంటం. మరో వైపు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు వేరే హాస్టల్స్ పెడుతుంటామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పెడు తున్న. అందరూ అందులో చదువుకోవాలి. సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ అమలు చేసింది మేమే. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేయలేదు. ఓబీసీ జనాభా లెక్కలు కూడా లేవు. తెలంగాణలో ఆ లెక్కలు కూడా తేల్చేశాం. వెనకబాటు తనం, ఆర్థిక పరమైన అంశమే కాదు. విద్యా, సామాజిక అంశాలు. మేము పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నాం. మేము పిల్లని ఇంటి నుంచి స్కూల్ వరకు వాహనాలు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ ఏడాది ప్రభుత్వం స్కూల్స్‌లో లక్ష మంది విద్యార్థుల సంఖ్య పెరిగింది. ట్రాన్స్పోర్టేషన్, బ్రేక్ఫాస్ట్, ఏర్పాటు చేస్తున్నాం. మా నాన్న రైతు. అందుకే మేము గోచి కడతాం పంచెలు, దోతీలు కూడా కడతాం. మా ఆహార్యం అలాగే ఉంటుంది. ఫ్రెండ్లీ మ్యాచ్ లాగే.. నా పొరుగు రాష్ట్రాలతో ఉంటా. హైడ్రా లాంటి ఆలోచన అన్ని రాష్ట్రాలకు అవసరం లేదు. మెట్రో పాలిటన్ సిటీలకు అవసరం. మహిళా రిజర్వేషన్‌కి మేం హక్కు దారులం. మహిళను రాష్ట్రపతి, ముఖ్యమంత్రులను చేసింది మేమే. సోనియా గాంధీ మహిళలకు రిజర్వేషన్ కోసం ప్రయత్నం చేశారు. మోడీ పొలిటికల్ ఫార్ములా వాడుతున్నారు. మేము నియోజకవర్గాల పెంపు, మహిళా రిజర్వేషన్‌లకు వ్యతిరేకం కాదు. మోడీ చేస్తున్న ఆలోచనకి వ్యతిరేకం. తెలంగాణ, కర్ణాటకలో కూడా బీజేపీ ఎంపీలు గెలిచారు. కానీ కేంద్ర కేబినెట్‌లో ప్రధాన కేంద్ర మంత్రి పదవులు లేవు. ఢిల్లీలో దక్షణాది ఎంపీలు సెకండ్ గ్రేడ్ పీపుల్స్ లాగా చూడొద్దు అంటున్నాం.' అని సీఎం వ్యాఖ్యానించారు.

# ఇసుక అక్రమ రవాణ నిరోధానికి చర్యలు

## • అధికారును ఆదేశించిన మంత్రి వివేక్



**హైదరాబాద్,జూన్ 6 :** రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాపై మంత్రి వివేక్ వెంకటస్వామి సీరియస్ అయ్యారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు నిఘా వ్యవస్థ బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లారీల కదలికలపై నిరంతరం పర్యవేక్షించాలని హుకుం జారీ చేశారు. ఇసుక ఆదాయం పెంపుపై టీజీఎండీసీ అధికారులతో మంత్రి వివేక్ వెంకటస్వామి శనివారం సచివాల యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇసుక నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటించాలని దిశానిర్దేశర చేశారు. అలాగే, సాండ్ బజార్ల పనితీరుపై మంత్రి వివేక్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కీలక ఖనిజాల అన్వేషణ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖనిజ వనరుల సమర్థ నిర్వహణకు అమలు వ్యవస్థ పటిష్ఠం చేయాలని సూచించారు. అక్రమ మైనింగ్ నియంత్రణ చర్యలను మంత్రికి.. టీజీఎండీసీ అధికారులు వివరించారు. రాష్ట్ర ఖనిజ రంగంలో ఆదాయ వృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# పశ్చిమాసియా ఘర్షణల నేపథ్యం

(మొదటి పేజీ తరువాయి)

సామర్థ్యాన్ని పెంచడం, వ్యాపారాలకు మరింత అనువైన వాతావరణాన్ని కల్పించేలా సంస్కరణలు వేగవంతం చేయడం వంటి అంశాలపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

# మలేషియాలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.. పాల్గొన్న కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. కేటీఆర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. అంతకుముందు కేటీఆర్‌కు అక్కడి ప్రవాస తెలంగాణ వాసులు, బీఆర్ఎస్ శ్రేణులు, తెలుగు సంఘాల ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కేటీఆర్ రాకతో మలేషియాలోని తెలంగాణ సమాజంలో సరికొత్త ఉత్సాహం నెలకొంది.

# ప్రభుత్వ భూములను పెద్దలకు దోచిపెడుతున్న రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి నీళ్లపై అవగాహన లేదని కవిత విమర్శించారు. మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే ఏపీ సీఎం ఇవ్వరా? అని ప్రశ్నించారు. ఏపీ సీఎంతో మాట్లాడి 200 టీఎంసీల నీళ్లు తెచ్చి ఆ తర్వాత బనకచర్ల గురించి మాట్లాడాలన్నారు. అప్పుడు కేటీఆర్ పాలన నడిచిందని.. ఇప్పుడు కూడా కేటీఆర్ పాలనే నడుస్తోందన్నారు. అప్పుడు కేటీఆర్ అంటే కేసీఆర్, తన్నీరు హరీష్ రావు, రామారావు.. ఇప్పుడు కేటీఆర్ అంటే కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, బీజేపీ పరస్పర సవాళ్లతో ఒరిగేదేమీ లేదని కవిత విమర్శించారు. తెలంగాణ బరాబర్ ప్రజల జాగీరే అని.. పవన్ కల్యాణ్ జాగీర్ కాదని కవిత స్పష్టం చేశారు. ఆంధ్రా విషకోరల నుంచి తెలంగాణను కాపాడుకున్నామన్నారు. ఇక్కడకు వచ్చి రాజకీయం చేస్తామంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పవన్‌కు మద్దతు ఇస్తే నాలుగు ఓట్లు వస్తాయని బీజేపీ భావిస్తోందని.. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి ఉన్న 8 సీట్లు పోతాయన్నారు. పవన్ కల్యాణ్ 10 ఎకరాలు శిఖం భూమిని కొనుగోలు చేశారని.. కోడికుంట సర్వే నంబర్ 706లో శిఖం భూమి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో అనేక తప్పులు జరిగాయని.. ఆ భూమిని పవన్ తిరిగి ఇచ్చేయాలన్నారు. శిఖం భూమిలో వేసిన కంచెను పవన్ తొలగించాలని కవిత డిమాండ్ చేశారు.

# సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ స్థాయి 'సెమీ కండక్టర్ ఎకోసిస్టం' అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తోందని వెల్లడించారు. హైదరాబాద్‌ను చిప్ డిజైన్, ఎలక్ట్రానిక్స్, అధునాతన సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. సెమీ కండక్టర్, ఏఐ, ఇన్నోవేషన్, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్ వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణను 'గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్'గా మార్చేందుకు అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పెనాంగ్‌కు ఉన్న సెమీ కండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్, ప్యాకేజింగ్ అనుభవం తెలంగాణకు ఉపయోగపడు తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ- మలేషియా మధ్య సాంకేతిక, పెట్టుబడి సహకారాన్ని బలోపేతం చేయాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. మలేషియా ప్రతినిధి వైబీ జగదీప్ సింగ్ దియో తెలంగాణతో కలిసి పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు.

# సింగరేణిలో 26.51 లక్షల టన్నుల బొగ్గు నిల్వలు

(మొదటి పేజీ తరువాయి)

సర్టిఫికెట్‌ను తప్పనిసరి చేసినట్లు సింగరేణి స్పష్టం చేసింది. సైట్‌ను ప్రత్యక్షంగా పరిశీలించకుండా కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేయడం, మధ్యలో నిలిపివేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. శ్రీరాంపూర్ -2 సహా కొన్ని ప్రాజెక్టుల్లో పనులు మధ్యలో ఆగిపోవడం వల్ల సంస్థకు నష్టం వాటిల్లిందని వివరించింది. ఈ కారణంగా మే 2025 నుంచి సైట్ విజిట్ సర్టిఫికేట్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. మెడికల్ బోర్డు నియామకాల్లో అక్రమాల ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ విచారణ కొనసాగుతోందని సంస్థ తెలిపింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు అరెస్టులు జరిగినట్లు, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అలాగే విజిలెన్స్ విభాగం కూడా అంతర్గత విచారణను కొనసాగిస్తున్నట్లు సింగరేణి యాజమాన్యం పేర్కొంది. మొత్తం వ్యవహారంపై పూర్తి పారదర్శకతతో చర్యలు తీసుకుంటున్నామని సంస్థ స్పష్టం చేసింది.

# సత్వరంగా మహిళా సమాఖ్య భవన నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలిస్తామని తెలిపారు. ఈ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం సహించ బోమని హెచ్చరించారు. ఎంపీడీవోలు ఈ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత, పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షించాలని దిశానిర్దేశర చేశారు. ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి పనుల్లో లక్ష్యాల సాధించాలని అధికారులకు.. మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# నీట్ రీ-ఎగ్జామ్ పేపర్ లీక్ కాలేదు

## - తప్పుడు ప్రచారంపై ఎన్‌టీఏ సీరియస్




**న్యూఢిల్లీ,జూన్ 6 :** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ ప్రశ్న పత్రం లీక్ అయిందనీ లేదా అమ్ముడుపోయిందని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) శనివారంతోసిపుచ్చింది. ఈ ప్రచారాన్ని అసత్యం, మోసపూరితంగా ఎన్‌టీఏ కొట్టి వేసింది. అలాంటి ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టీఏ హెచ్చరించింది. నీట్-యూజీ 2026 పునఃపరీక్ష ప్రశ్నపత్రం లీక్ అయిందని, ముందస్తుగా అందుబాటులో ఉందని లేదా అమ్మకం జరిగిందని పేర్కొంటూ వచ్చిన సందేశాలు విద్యార్థులను, తల్లిదండ్రులను తప్పు దోవ పట్టించే లక్ష్యంతో ఉన్నాయని ఎక్స్ పోస్టులో ఎన్‌టీఏ పేర్కొంది. నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ జూన్ 21న జరగనున్నది.

# వాల్మీకి నగర్ లో "ఏళ్ల తరబడి నీటి కష్టాలు.

**- శాశ్వత పరిష్కారానికి తెర పడేదెప్పుడో..**

**-- తాగునీటి సమస్యలపై వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు మొర**

**-- కొత్త కనెక్షన్ ఏర్పాటు చేస్తామని హామీ**

బాలానగర్ జూన్ 07 ( పీపుల్స్ న్యూస్)
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోయినపల్లి సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని వాల్మీకి నగర్ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న తాగునీటి సమస్యపై స్థానికులు మరోసారి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో సరైన తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యకు పూర్తి స్థాయిలో పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గతంలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయించారు. అయితే ప్రారంభ దశలోనే పైప్‌లైన్‌కు అవసరమైన కనెక్షన్ మార్పులు చేపట్టాల్సి ఉండగా, కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆ ప్రక్రియ ఆలస్యమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఇటీవల వేసవి తీవ్రత పెరగడంతో తాగునీటి కొరత మరింత ఎక్కువ కావడంతో కాలనీవాసులు మరోసారి మాజీ కార్పొరేటర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన పండాల సతీష్ గౌడ్ కాలనీని సందర్శించి స్థానికులతో సమావేశమై సమస్యను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను విన్న అనంతరం, ప్రస్తుతం రోడ్డుకు అవతలి వైపున ఉన్న పైప్‌లైన్ నుండి వాల్మీకి నగర్‌కు కొత్త కనెక్షన్ ఏర్పాటు చేసి తాగునీటి సరఫరాను మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గతంలో జలమండలి అధికారులు తవ్విన గుంతల కారణంగా ప్రజలు ఇబ్బందులు




పడుతున్నారని, వాటిని వెంటనే సిమెంట్ ప్యాచ్ వర్క్ ద్వారా పూడ్చివేయాలని జలమండలి అధికారులను కోరారు. స్థానికుల కథనం ప్రకారం, తాగునీటి సమస్య కారణంగా వారు గత కొన్ని సంవత్సరాలుగా ట్యాంకర్లపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. జలమండలిలో అధికారులు తరచూ మారిపోవడం వల్ల సమస్య యొక్క అసలు కారణం కొత్త అధికారులకు పూర్తిగా తెలియకపోవడం, ఫిర్యాదులు వచ్చిన ప్రతిసారి వివిధ ప్రాంతాల్లో గుంతలు తవ్వి వెళ్లిపోవడం జరుగుతోందని వాపోయారు. ప్రారంభంలోనే కనెక్షన్ మార్పులు చేపట్టాలని ఎన్నిసార్లు కోరినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవ డంతో సమస్య సంవత్సరాలుగా కొనసాగుతోందని కాలనీవాసు లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అయినా శాశ్వత పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి నగర్‌కు చెందిన పలువురు కాలనీవాసులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలతో పాటు స్థానిక అశోక్ చారి, మాజీ కార్పొరేటర్ సతీష్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బి. అశోక్, చాంద్ పాషా, రాము గౌడ్, గౌసియా, ప్రకాష్, మున్నా, అమిత్ పటేల్, శ్రీహరి శ్యామ్ పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన జపాన్ దేశస్తులు



(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 06( పీపుల్స్ న్యూస్)
మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శనివారం జపాన్ దేశానికి చెందిన నాకాలిబోర్ షిగా దంపతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ ప్రాముఖ్యత గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట ఈవో భాస్కర్, టూరిస్ట్ పోలీసులు అరుణ్, దశరథ్, బద్రు, దేవాదాయ, పురావస్తు టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు

# బాలానగర్‌లో బడి బాటకు విశేష స్పందన

**-- ప్రత్యేక అవసరాలున్న 15 మంది చిన్నారుల గుర్తింపు**

**-- ప్రభుత్వ విద్యా బలోపేతానికి బడి బాట కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహణ**

**-- పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలపై కఠిన చర్యలు తప్పవు: ఎంఈవో హరిశ్చంద్ర హెచ్చరిక**

బాలానగర్ జూన్ 07 ( పీపుల్స్ న్యూస్)
సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలా నగర్ మండల పరిధిలో ప్రభుత్వ విద్యాభివృద్ధి, ప్రతి చిన్నారికి విద్య అందించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న "బడి బాట" కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎంఈవో) హరిశ్చంద్ర స్వయంగా పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి ఫిరోజ్‌గూడ, బాలానగర్ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి విద్యార్థుల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు దూరంగా ఉన్న, ప్రత్యేక అవసరాలు కలిగిన 15 మంది చిన్నారులను గుర్తించి, వారికి విద్యా అవకాశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆ చిన్నారులను పాఠశాలలో చేర్పించి, వారితో ఆటలు ఆడిస్తూ




స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించారు. విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఈవో హరిశ్చంద్ర మాట్లాడుతూ, ప్రతి చిన్నారి విద్యను పొందడం వారి హక్కు అని, ముఖ్యంగా ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను విద్యకు దూరం కాకుండా చూడటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బాలానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్లు, యాజమాన్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల విక్రయాలు చేపట్టడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో లేదా పాఠశాల పేరుతో స్టాల్స్ ఏర్పాటు చేసి పుస్తకాలు, యూనిఫాంల విక్రయాలు చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపే చర్యలకు పాల్పడితే సంబంధిత పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడి బాట కార్యక్రమం ద్వారా పాఠశాలలకు దూరంగా ఉన్న పిల్లలను గుర్తించి విద్యా ప్రవాహంలోకి తీసుకురావడం, మరోవైపు విద్యా సంస్థల్లో పారదర్శకతను పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.

# ఆశా వర్కర్స్ కు ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విదంగా పిక్స్డ్ వేతనం 18 వేలు చెల్లించాలి

**- గుర్రం పేట ప్రజా దర్బార్ లో మంత్రి కి వినతిపత్రం ఇచ్చిన ఆశాలు**

వెంకటాపూర్ (గుర్రం పేట )ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 06 (పీపుల్స్ న్యూస్)
ములుగు నియోజకవర్గం లోని గుర్రం పేట లో శనివారం జరిగిన ప్రజా దర్బార్ లో ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా లు శిశు సంక్షేమ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు గుండ్ల సుకన్య మాట్లాడుతు ఎన్నికలముందు ఆశా లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ పిక్స్డ్ వేతనం 18 వేలు తక్షణమే ప్రకటించిఅమలు చేయాలనీ ఆశా కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు జారీ



చేయాలనీ అర్హులైన ఆశా లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ ఇతర సమస్య లు పరిష్కారం చేయాలనీ కోరుతువినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో వసంత సంధ్య వనిత సునీత కోమల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు





(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 06 ( పీపుల్స్ న్యూస్)
మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని శనివారం ట్రైనీ కలెక్టర్లు ఎత్తబోయిన సాయి శివానీ, సచిన్ బసవరాజ్, నీలటూరు శ్రీకాంత్ రెడ్డి, పోతరాజు హరి



ప్రసాద్, పారస్ కుమార్, పామూరి సురేష్ లు సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయమండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువాలతో సన్మానించారు. ఆలయ చరిత్ర శిల్పకళా ప్రాముఖ్యత గురించి టూరిజం అధికారి సూర్య కిరణ్, టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట తహసీల్దార్ గిరి బాబు,, ఆర్ ఐ





రమేష్, టూరిస్ట్ పోలీసులు బద్రు, అరుణ్, దశరథ్, దేవాదాయ టూరిజం పురావస్తు శాఖల సిబ్బంది ఉన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 06 (పీపుల్స్ న్యూస్)
విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా, 132 కెవి ములుగు సబ్ స్టేషన్లో అత్యవసర నిర్వహణ (ఎమర్జెన్సీ మెయింటెనెన్స్) పనులు నిర్వహించనున్నందున తేదీ 07-06-2026 (ఆదివారం) ఉదయం 6.30 గంటల నుండి 10.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది. దీని ప్రభావం ములుగు, కాశీందేవ్ పేట, పత్తిపల్లి, అబ్బాపూర్, మల్లంపల్లి, రామచంద్రాపూర్, పందికుంట, కోడిశాలకుంట, లక్ష్మీదేవిపేట నర్సాపూర్, వెంకటాపూర్ 33 / 11 ఎజ సబ్ స్టేషన్ నందు అంతరాయం కలుగును.
పై తెలుపబడిన పరిధిలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయాన్ని గమనించి, శాఖ చేపడుతున్న నిర్వహణ పనులకు సహకరించవలసిందిగా కోరుతున్నాము.

# గిరిజన యువత ఉపాధి ప్రత్యేక శిక్షణనలు ప్రజాదర్బాల్లో పాల్గొన్న ఐటీడీఏ పివో లెనిన్ టోప్పో

బూర్గుపేట :ప్రజా దర్బార్లో భాగంగా శనివారం బూర్గుపేట గ్రామం వెంకటాపూర్ మండల్ ములుగు జిల్లా లో గుర్రంపేట గ్రామం భూపాలపల్లి మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ధనసరి సీతక్క పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గౌరవ ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏటూరు నాగారం గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఐదు సెంటర్ల ద్వారా వివిధ శిక్షణ సంస్థల ద్వారా నిర్వహిస్తున్నటువంటి ఉచిత శిక్షణా కోర్సుల గురించి తెలియజేసినారు. శిక్షణ సంస్థల అందిస్తున్నటువంటి శిక్షణ కోర్సులు వివరాలు. యూత్ ట్రైనింగ్ సెంటర్ ఎటునాగారం నందు టైలరింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ టెలికాలర్ హ్యాండ్ ఎంబ్రాయిడర్ కోర్సులు కలవు అనిములుగు నందు బ్యూటిషన్ కంప్యూటర్స్ వై టి సి




కాటారం నందు ఫుడ్ అండ్ బేవరేజ్ ఫ్రంట్ ఆఫీస్ సోలార్ టెక్నీషియన్ రిటైల్ కోర్సులు కలవని వై టి సి వరంగల్ నందు జూనియర్ సాఫ్ట్వేర్ డెవలపర్ వేర్హౌస్ అసోసియేట్ వేర్ హౌస్ సూపర్వైజర్ కోర్సులు కలవని పీఎంహెమహబూబాబాద్ నందు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ ఏసి టెక్నీషియన్ ఫైబర్ టెక్నీషియన్ కోర్సులు వివిధ సెంటర్లలో నిర్వహిస్తున్నట్టు గౌరవ ప్రాజెక్టు ఆఫీసర్ ఐటీడీఏ ఏటూరునాగారం గారు ఈ యొక్క కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కోర్సులను గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు అందరూ వినియోగించుకోగలరని తెలియజేసినారు.

# పశువుల రవాణాపై పోలీసుల మెరుపుదాడి

**- పశువులను రక్షించిన ఏటూరునాగారం పోలీసులు వాహనం స్వాధీనం..**

**- నిందితుడి అరెస్టు**

**- ఏటూరునాగారం ఎస్ఐ మహేష్ ఆధ్వర్యంలో చర్యలు**

ఏటూరునాగారం ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 06 (పీపుల్స్ న్యూస్)
ములుగు జిల్లాఏటూరునాగారం మండల కేంద్రంలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకుని, పశువులను రక్షించారు. అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనం (టీ ఎస్ 03 యూ డి 1632)ను ఏటూరునాగారం పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో వాహనంలో గోవులను అమానుషంగా



తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బ ంది ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకుని, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనలో సంబంధిత వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. పశువుల సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. అక్రమ గోవుల రవాణాను అడ్డుకుని, పశువులను రక్షించిన ఏటూరునాగారం ఎస్ఐ మహేష్‌ను స్థానికులు అభినందించారు. గో మాఫియాపై కఠిన చర్యలు కొనసాగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు"

# జూన్ 8న సర్వోదయమండలి జిల్లా మహాసభలు

## - జిల్లా అధ్యక్షుడు రమేష్



**వనపర్తి, జూన్ 6 (పీపుల్స్ న్యూస్) :** ఈ నెల 8 న మధ్యాహ్నం రెండు గంటల నుంచి వనపర్తి శ్వేతా నగర్ లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాలలో సర్వోదయం మండలి జిల్లా మహాసభలు ప్రారంభమవుతాయని జిల్లా అధ్యక్షుడు రమేష్ తెలిపారు. వనపర్తి ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ వినోబాభావే భూదానోద్యమం సందర్భంగా జిల్లాలో పెద్ద ఎత్తున భూములను సేకరించి పేదలకు పంచారన్నారు. భూదానం చేసిన వారి వారసులు తర్వాతి కాలంలో వాటిని ఆక్రమించారని చాలా మేరకు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. వాటి రక్షణ, స్వాధీనం చేసుకునేందుకు పోరాటం చేయాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలో 8న జరిగే జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సర్వసేవా రాష్ట్ర ఇంచార్జ్ షేక్ హుస్సేన్, జాతీయ కార్యదర్శి అవినాష్, సర్వోదయమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ శంకర్ నాయక్ ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదమ్మ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్ కుమార్ హాజరవుతున్నారని సర్వోదయమండలి జిల్లా కమిటీ సభ్యులు సానుభూతిపరులు మేధావులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీగా చల్వాయి ఎంపిక

**- ములుగు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో మరో గుర్తింపు**











**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 06 (పీపుల్స్ న్యూస్ )**
చల్వాయి గ్రామపంచాయతీ బృందాన్ని అభినందించిన మంత్రి దనసరి అనసూయ సీతక్కప్రపంచ పర్యావరణ దినోత్సవం--2026 సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ విభాగంలో ఉత్తమ పనితీరు కనబర్చిన గ్రామపంచాయతీల ఎంపికలో భాగంగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ రాష్ట్రంలోని ఉత్తమ మూడు గ్రామపంచాయతీలలో ఒకటిగా ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చల్వాయి గ్రామ సర్పంచ్ మేకల రాధ మరియు పంచాయతీ కార్యదర్శి బి. రాజశేఖర్లకు అవార్డును ప్రదానం చేశారు. శనివారం ములుగు జిల్లాలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క చల్వాయి గ్రామపంచాయతీ సాధించిన ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి అవార్డుకు చల్వాయి గ్రామపంచాయతీని నామినేట్ చేసి విజయవంతంగా ఎంపిక చేయడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. అలాగే మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శి తదితరులను మంత్రి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో పనితీరు కనబర్చుతూ స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, గోవిందరావుపేట ఎంపీడీవో వరుణ్ కుమార్, మండల పంచాయతీ అధికారి మమత తదితరులు పాల్గొన్నారు.

# అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జూన్ 6 (పీపుల్స్ న్యూస్) :**
భార్యపై అనుమానంతో భర్త గొడ్డలితో తల మీద కొట్టి హత్య చేసిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... చర్చి గాగిళ్ళపూర్ కు చెందిన అయ్యగారి సంతోష్ కుమార్ చారి (44) అనే వ్యక్తి కి 21 సంవత్సరాల క్రితం సంతోషి తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. అయితే తన భార్య వేరే వాళ్ళ తో మాట్లాడుతూ అక్రమ సంబంధం పెట్టుకుంది అని అనుమానం తో తన ఇంటిలో నిద్రిస్తున్న తన భార్య సంతోష (38 ) ని గొడ్డలితో తల మీద కొట్టి హత్య చేశాడు. ఈ విషయంలో కేసు నమోదు చేసి శనివారం నిందితున్ని రిమాండ్ కు తరలించారు.

# రుతుపవనాల ముందస్తు సందడి - హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన



**హైదరాబాద్ :** భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరవుతున్న భాగ్యనగరాన్ని వరుణుడు కరుణించాడు. నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం కురిసింది. ఫలితంగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జూబ్లీహిల్స్, ఫిలింనగర్, బోరబండ, యూసఫ్‌గూడ, ఎస్?ఆర్?నగర్, సనత్‌నగర్, రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్ ప్రాంతాల్లో వర్షం కురుసింది. హైదర్‌గూడ, ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. ఈ వాన జల్లులతో నగరవాసులకు ఉపశమనం లభించినట్టైంది. ఇంకోవైపు రంగారెడ్డి జిల్లా కోహెడ, పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు : నగరంలోని మెహదీపట్నం, విజయనగర్ కాలనీ, మాసబ్ ట్యాంక్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం నమోదైంది. వర్షం ప్రారంభం కావడంతో రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం కావడంతో కార్యాలయాలు, వ్యాపార సంస్థల నుంచి ఇంటికి బయలుదేరిన ఉద్యోగులు వాన కారణంగా ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొన్నారు. వర్షం కురవడంతో నగరంలోని పలు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నెమ్మదించింది. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు : ముఖ్యంగా మెహదీపట్నం జంక్షన్, మాసబ్ ట్యాంక్, విజయనగర్ కాలనీ ప్రాంతాల్లో వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగరంలోని కొన్ని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపై నిలిచింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయితే ఎండ తీవ్రత నుంచి ఉపశమనం లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఏపీను తాకిన రుతుపవనాలు : మరోవైపు నైరుతి రుతుపవనాలు ఇవాళ ఆంధ్రప్రదేశ్?లోని రాయలసీమ ప్రాంతాన్ని తాకాయి. మరో రెండు రోజుల్లో రాష్ట్రంలో ప్రవేశించే అవకాశం ఉంది. దీని ముందస్తు ప్రభావం వల్లే రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరో 3 రోజుల వరకు రాష్ట్రంలో మోస్తరు వర్షాలు పడే అవకాశముంది. అప్పటి లోగా నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తే భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.

# పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

**- అర్హులందరికీ సంక్షేమ పథకాల అమలు**
**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం**
**వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాలతో మహిళల స్వయం సమృద్ధి**
**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**















**ములుగు జిల్లా ప్రతినిధి జూన్ 06 (పీపుల్స్ న్యూస్)**
పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని, భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తు న్నామని, వడ్డీ లేని రుణాలు, ఉపాధి అవకాశాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూర్గుపేట గ్రామంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో బూర్గుపేట, లక్ష్మీపురం, చక్రవర్తిపల్లి, అడవి రంగాపూర్, మల్లయ్యపల్లి గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, భూ సమస్యల పరిష్కారం, మహిళల ఆర్థిక సాధికారత లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా వెంకటాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని తెలిపారు. రామచంద్రాపురం ప్రాంతంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సుమారు 10 వేల ఎకరాల భూములకు సంబంధించిన సర్వే ప్రక్రియ పూర్తయిం దని, అర్హులైన రైతులకు త్వరలోనే పట్టాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. తిమ్మాపురం, పట్వారీపల్లె ప్రాంతాల భూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళా సంఘాలకు రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆదాయ వనరులు పెంపొందించే కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రతి మండల సమాఖ్యకు బస్సులను అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నా మని, వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామ స్థాయిలో మహిళలకు ఉపయోగపడే విధంగా వినియోగించుకోవచ్చని తెలిపారు. మహిళలే గ్రామాభివృద్ధికి ప్రధాన శక్తిగా నిలుస్తారని పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్లు, రేషన్ కార్డులు, విద్యుత్, తాగునీరు, ఉపాధి హామీ, అంగన్‌వాడీ సేవలు వంటి అంశాలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నామని చెప్పారు. ప్రజా దర్బార్ ద్వారా అందిన దరఖాస్తులకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు, పెన్షన్లు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో మండల స్థాయిలో ప్రజా దర్బార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఐటిడిఏ పరిధిలో పరిష్కరించగల సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఐటిడిఏ ఆధ్వర్యంలో పలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. బ్యూటీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, స్టిచింగ్ అండ్ ఎంబ్రాయిడరీ వంటి కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని, ఏటూరునాగారం, జాకారం, వరంగల్‌లోని యూత్ ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని వివరించారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు శిక్షణ అనంతరం పరిశ్రమలు, ప్రైవేట్ సంస్థలతో అనుసంధానం కల్పించి ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. గిరిజన యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ., సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# విద్యార్థుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి

**- సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్**



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 6 (పీపుల్స్ న్యూస్) :** విద్యార్థుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ సూచించారు. , ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు, ప్రతినిధులు , సంబంధిత శాఖల అధికారులతో శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆడిటోరియంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ అధికారులు, ఆర్టీసీ ప్రతినిధులు, ట్రాఫిక్ పోలీసులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు, విద్యా సంస్థల రవాణా నిర్వాహకులు , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విద్యార్థులను తరలించే ప్రతి వాహనం భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించడంతో పాటు సీసీటీవీ కెమెరాలు, జీపీఎస్ ఆధారిత రియల్‌టైమ్ లొకేషన్ ట్రాకింగ్ వ్యవస్థలు, అత్యవసర భద్రతా పరికరాలతో ఉండాలని తెలిపారు. వాహనాల నిర్వహణ, డ్రైవర్ల అర్హతలు, లైసెన్సులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తదితర అంశాలపై కఠిన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సైబరాబాద్ పోలీసులు, ఎస్సీఎస్సీ సంయుక్తంగా రూపొందించిన స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్పై ప్రత్యేక ప్రజెంటేషన్ నిర్వహించారు విద్యార్థుల రవాణాలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, నిబంధనల అమలు , భద్రత, అందుబాటు ధరల్లో రవాణా సేవలు కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలని వివరించారు.స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్‌లో భాగంగా ప్రత్యేక మొబైల్ అప్లికేషన్‌ను అభివృద్ధి





చేస్తున్నట్లు సీపీ వెల్లడించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయాణిస్తున్న వాహనానికి సంబంధించిన కీలక సమాచారాన్ని నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనంలో విద్యార్థుల సంఖ్య నిర్దేశిత పరిమితికి మించి ఉందా లేదా వాహనం నడుపుతున్న డ్రైవర్ వివరాలు, డ్రైవింగ్ లైసెన్స్ స్థితి, వాహనం ఫిట్‌నెస్, ప్రయాణ మార్గం, ప్రస్తుత లొకేషన్ వంటి వివరాలు యాప్‌లో అందుబాటులో ఉంటాయని చెప్పారు. కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా విద్యార్థుల రవాణా వాహనాలను రియల్ టైమ్‌లో పర్యవేక్షించే విధానాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. దీనివల్ల అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే అవకాశం ఉండటంతో పాటు విద్యార్థుల భద్రత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.విద్యార్థుల డ్రాపింగ్, పికప్ సేవలు, పాఠశాలలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు, క్రీడా శిక్షణా కేంద్రాలకు వెళ్లే సమయంలో ఎదురయ్యే రవాణా సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతు ందని సీపీ తెలిపారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించడం, భద్రతా ప్రమాణాల అమలు, సమర్థవంతమైన రవాణా వ్యవస్థ ఏర్పాటు ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రైవేట్ ట్రావెల్స్ ప్రతినిధులు ట్రాఫిక్ నిర్వహణ, ఆర్టీఓ అనుమతులు, లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ మరియు ఇతర కార్యనిర్వహణ అంశాలకు సంబంధించిన సమస్యలను సీపీ దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై స్పందించిన సీపీ, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సాధ్యమైన పరిష్కారాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. భారీ దృష్టికోణంతో రూపొందించిన ఈ కార్యక్రమం ప్రారంభ దశలో కొన్ని చిన్న సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నప్పటికీ, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగాలని సీపీ సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ ప్రాజెక్టు విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే అవకాశం ఉందని తెలిపారు.విద్యార్థుల భద్రత, తల్లిదండ్రుల విశ్వాసం, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, ట్రాఫిక్ నిర్వహణ , సమర్థవంతమైన రవాణా వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకుని స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, శేరిలింగంపల్లి ఎడిసిపి హనుమంతరావు, ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ శీతల్ సోహన్, మేడ్చల్ డిటిఓ శ్రీనివాస్, ఆర్టీసీ డిఎం మియాపూర్-1 ప్రశాంత్ మియాపూర్ -2 వెంకటేశం ఇతర ఉన్న అధికారులు పాల్గొన్నారు.

# స్త్రీ రైడ్ --ఉమెన్ డ్రైవర్స్ ఇనిషియేటివ్ ప్రారంభం







**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో, జూన్ 6 (పీపుల్స్ న్యూస్) :** మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ, వారికి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో 'స్త్రీ రైడ్ --ఉమెన్ డ్రైవర్స్ ఇనిషియేటివ్ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. మహిళల భద్రత, సాధికారత, ఆర్థిక స్వాతంత్ర్యం పరస్పరం అనుసంధానమైన అంశాలని, మహిళలకు గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో మరింత బలమైన స్థానాన్ని కల్పించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తొలి దశలో భాగంగా 50 మంది మహిళా బైక్ రైడర్లు, నలుగురు మహిళా ఆటో డ్రైవర్లు, ఒక మహిళా క్యాబ్ డ్రైవర్‌కు ప్రత్యేక శిక్షణ అందిం





చారు. ప్రజా రవాణా, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల మహిళా ప్రయాణికుల్లో భద్రతా భావం పెరుగుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, పట్టణ ప్రాంతాల్లో మహిళలకు మరింత సురక్షితమైన రవాణా సేవలు అందించడంలో మహిళా డ్రైవర్లు కీలక పాత్ర పోషించగలరని తెలిపారు. మహిళా డ్రైవర్లకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్ర మాన్ని ఎంఎడబ్ల్యుఓ సీఈఓ జై భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్ద తుగా జీపీ సీఈఓ ప్రసన్న నారాయణ, మహీంద్రా ఆటో సంస్థ వాహనాలను అందించగా, బీగిలి, జీపీ, ఎంఎడబ్ల్యుఓ సంస్థలు కలిసి శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా జెండా తో స్త్రీ రైడ్ ని ప్రారంభించారు. ఆ తరువాత డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి ప్రొఫెషనల్ డ్రైవర్లుగా పనిచేయడానికి సిద్ధపడటం సంతోషకరమని తెలిపారు. ప్రభుత్వ ప్రజాపాలన, అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళ సాధికారత, భద్రత, సామర్థ్య పెంపు ప్రధాన అంశాలని ఆయన పేర్కొన్నారు. మహిళల విజయంలో కుటుంబ సభ్యుల పాత్ర అత్యంత కీలకం. భర్తలు, తల్లిదండ్రులు, అన్నదమ్ములు, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఉంటే మహిళలు ఏ రంగం లోనైనా విజయాలు సాధించగలరు. కుటుంబ మద్దతు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది" అని ఆయన అన్నారు.మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందని, సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో షీ టీమ్, షీ క్యాబ్ వంటి కార్యక్రమాలను ప్రవే శపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళల భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా పోలీస్ సిబ్బంది నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, మహిళా అధికారులు కీలక బాధ్యతలు నిర్వహించాలంటే కుటుంబ సభ్యుల సహకారం అత్యంత అవసరమన్నారు.స్త్రీ రైడ్ కార్యక్రమం ద్వారా మహిళలు డ్రైవింగ్‌ను ఉపాధిగా ఎంచుకొని తమ కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.మీరు రోడ్లపై పనిచేసే సమయంలో కొన్ని సవాళ్లు ఎదురవుతాయి. కొంతమంది ఆకతాయిలు ఇబ్బంది పెట్టే అవకాశాలు కూడా ఉంటాయి. అయితే పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది. ధైర్యంగా ముందుకు సాగాలి" అని మహిళలకు సూచించారు.దేశ రక్షణలో మహిళలు ఇప్పటికే ఫైటర్ పైలట్లుగా సేవలు అందిస్తున్నారని, అదే స్ఫూర్తితో రవాణా, సేవా, ఉత్పత్తి రంగాల్లో మహిళలు మరింత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు సంప్రదాయ వృత్తులకు మాత్రమే పరిమితం కాకుండా కొత్త రంగాల్లో అడుగుపెట్టి సమాజంలో మార్పుకు నాంది పలకాలని, స్త్రీ రైడ్ కేవలం ఒక రవాణా కార్యక్రమం మాత్రమే కాకుండా మహిళలకు ఆత్మవిశ్వాసం, గౌరవం, ఆర్థిక భద్రత, స్వాతంత్ర్యాన్ని అందించే ఒక ఉద్యమంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీజీపీ సి.వి. ఆనంద్‌తో పాటు మహిళా భద్రత విభాగం డీజీ చారు సిన్హా, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి, లా అండ్ ఆర్డర్ డీజీ మహేష్ భగవత్, డీజీ ఆర్గనైజేషన్స్ స్వాతి లక్రా, మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, ఐజీ రోడ్ సేఫ్టీ రమేష్ నాయుడు, ఇతర ఉన్నతాధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా వెళ్లాలనుకునే విద్యార్థులకు గుడ్‌న్యూస్ - బ్యాలెట్ సిస్టమ్‌తో అభ్యర్థుల ఎంపిక



విదేశాల్లో చదువుకోవాలి ! అక్కడే మంచి ఉద్యోగం సాధించి సెటిల్ అవ్వాలి ! ఇదే నేటి యువత కల. ముఖ్యంగా ఆస్ట్రేలియా వెళ్లాలనుకునే భారతీయ యువతకు అక్కడి ప్రభుత్వం ఒక బంపర్ ఆఫర్ ప్రకటించింది. వర్క్ అండ్ హాలిడే వీసా-సబ్‌క్లాస్ 462తో పాటు యువ ప్రొఫెషనల్స్ కోసం మేట్స్? ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చింది. అయితే ఇందులో ఒక ట్విస్ట్ ఉంది. ఇప్పటివరకు ఉన్న పద్ధతి కాకుండా, ఇకపై బ్యాలెట్ సిస్టమ్ లాటరీ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అసలు ఈ బ్యాలెట్ విధానం ఎలా పనిచేస్తుంది.? ఎవరికి అర్హత ఉంటుంది? లాటరీలో పేరు వచ్చాక ప్రాసెస్ ఏంటి? ఈ అంశాలపై పూర్తి క్లారిటీ ఇచ్చేందుకు విదేశీ విద్య, ఉపాధి వ్యవహారాల నిపుణులు ఆలపాటి శుభకర్‌తో మా ప్రతినిధి వల్లభనేని రంగారావు ప్రత్యేక ముఖాముఖి.ప్రశ్న : ఆస్ట్రేలియా బ్యాలెట్ వీసా అంటే ఏంటి? స్టూడెంట్ వీసా, వర్క్? వీసాకు ఇది ఏవిధంగా భిన్నమైనదిఆస్ట్రేలియా 462 సబ్‌క్లాస్ వీసాగా దీనిని పిలుస్తారు. దీనిని వర్క్? అండ్? హాలిడే వీసాగా కూడా పిలుస్తారు. దీనిలో సంవత్సరం పాటు వీసా సమయం ఉంటుంది. దీనిని ఆధారంగా చేసుకుని ఉద్యోగాలు, ట్రావెలింగ్, చిన్న కోర్సులు కూడా చేసుకోవచ్చు. భారత విద్యార్థులు ఎలాంటి కష్టం లేకుండా బ్యాలెట్ సిస్టమ్ ద్వారా ఎంపికైతే ఆదేశానికి సులభంగా వెళ్లొచ్చు.

ప్రశ్న : ఈ వీసా పొందేందుకు ఎలాంటి నైపుణ్యం కావాలి?

దీనికోసం అప్లై చేసేందుకు 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉండాలి.

మీ వద్ద కనీసం డిప్లొమా, బ్యాచ్?లర్స్ డిగ్రీ ఉంటే సరిపోతుంది.

ఈ వీసాను రెండు సార్లు పొడిగించుకునే సౌకర్యం ఉంది.

ఈ నెల 4 నుంచి 26 వరకు బ్యాలెట్ ఓపెన్?లో ఉంటుంది. దీనిలో మన వివరాలు నమోదు చేస్తే డ్రా పద్ధతిలో వాటిని ఎంపిక చేస్తారు. వారికి ఈ వీసాను మంజూరు చేస్తారు.

విద్యార్థులు వీటిని వినియోగించి అక్కడే చదువు పూర్తి చేసి ఉద్యోగాలు సంపాదిస్తే వర్కింగ్ వీసా తీసుకునే సౌకర్యం ఉంటుంది.ప్రశ్న : వీసా ఎంపికను ఎలా నిర్వహిస్తారు? యువత ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి?మొదట బ్యాలెట్‌కు ఎంపికవుతాం. వీరంతా తమ వివరాలను వీసా అధికారులకు వివరాలు అందించాల్సి ఉంటుంది. తర్వాత మనకు వీసా వస్తుంది. మన ఎడ్యుకేషనల్ క్వాలిఫికేషన్, ఫండింగ్ , భారత్?కు తిరిగి వస్తారని ఆధారాలను వీసా అధికారులకు చూపించాల్సి ఉంటుంది. వీటిని పరిశీలించాక మనకు వీసా వస్తుంది.

ప్రశ్న : ఈ వీసాతో విద్య ఉపాధితో పాటు భవిష్యత్తులో పర్మినెంట్? వర్క్ వీసాగా అప్?గ్రేడ్? అయ్యే అవకాశం ఉందా?అవకాశాన్ని వినియోగించుకుని సరైన ఉద్యోగాన్ని ఎంచుకుని ఉంటే ఇద్యోగం ఇచ్చిన సంస్థ సాయంతో పర్మినెంట్ వీసా పొందవచ్చు.

ప్రశ్న : మేట్ కూడా బ్యాలెట్ విధానంలోనే కొనసాగుతోంది. ఈ రెండు వీసాలకు మధ్య తేడా ఏంటి మొబిలిటీ అరేంజ్‌మెంట్ ఫర్ టాలెంటెడ్ యాంగ్ ప్రొఫెషనల్ స్కీమ్ (మేట్స్) వీసా కేటగిరీలో దీన్ని గతేడాది లాంచ్? చేశారు. దీనిలో కేవలం హైలీ ప్రొఫెషనల్, కొన్ని కేటగిరీలను మాత్రమే చూస్తున్నారు. ముఖ్యంగా ఏఐ, మెషిన్ లెర్నింగ్, రెన్యూవబుల్ ఎనర్జీ, అగ్రీ టెక్?, ఐసీటీ ప్రొఫెషనల్స్ కంప్యూటర్ ప్రొఫెషనల్స్, ఫిన్? టెక్ లాంటి వారినే తీసుకుంటున్నారు. వీటిలోనూ 30 ఏళ్లలోపు వయసు ఉన్న వారినే ఎంపిక చేస్తారు. ఆపై వీరికి ఒక సంవత్సరానికి వీసా ఇస్తారు. మేట్స్ వీసాలో 3 సంవత్సరాల వరకు పెంచుకునే వెసులుబాటు ఉంది. దీనికోసం అప్లై చేసే వారు ఏ కేటగిరీకి అప్లై చేస్తున్నారో అన్నీ సరిచూసుకోవాలి. అప్లికేషన్? పెట్టే ముందు అన్నీ సరిచూసుకోవాలి. నిపుణుల సలహా తీసుకోవాలి. ఈ వీసాతో ఆస్ట్రేలియాలో సులువుగా సెటిల్ కావచ్చు.ప్రశ్న : ప్రపంచంలోని ఏయే దేశాల్లో బ్యాలెట్ విధానంలో వర్క్? అండ్? హాలీడే వీసా అందుబాటులో ఉంది?ఇలాంటి వీసా సదుపాయం యూకేలో ఉంది. దీనిని యూకే యూత్? మొబిలిటీ ప్రోగ్రాం ఉంటారు. దీనికి అప్లై చేయడానికి కూడా 30 ఏళ్ల లోపు వయసు ఉన్నవారే అర్హులు. తర్వాత కనీసం డిగ్రీ అర్హత ఉండాలి. ఇది కూడా సంవత్సరం వీసా. అక్కడ మంచి ఉద్యోగంలో చేరి వర్క్ వీసా పొందొచ్చు.ఇదే తరహా వీసా కెనడాలోనూ ఉంది. దీనిని? ఐఈసీ వీసా అంటారు. సంవత్సరం వరకు ఉండొచ్చుజర్మనీ దేశంలోనూ ఈ అవకాశం ఉంది. జర్మన్? ఆపర్చునిటీ కార్డ్‌లో పేరుతో సంవత్సరం వీసా ఇస్తారు. ఆ సమయంలో జాబ్? వెతుక్కోవచ్చు. తర్వాత సెటిల్?అయ్యే అవకాశం ఉంటుంది.ప్రశ్న : తెలుగు రాష్ట్రాల వారు ఏయే దేశాలకు వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నారు?యూఎస్?, యూకే, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు ఎక్కువగా మన దేశం నుంచి వెళ్తున్నారు. ముఖ్యంగా యాకేలో వీసా సులభంగా ఇస్తున్నారు. వీటితో పాటు సింగపూర్?, మలేషియా, దుబాయ్?, న్యూజిలాండ్?, ఐర్లాండ్?లకూ? ఆసక్తి చూపుతున్నారు.

జర్మనీ, జపాన్, సౌత్ కొరియా దేశాలకు వెళ్లాలనుకునేవారు అక్కడి భాషలను నేర్చుకోవాల్సి ఉంటుంది.ప్రశ్న : బ్యాలెట్ విధానంలోనూ అనేక మోసాలు పెరిగే అవకాసం ఉంది. నకిలీ జాబ్? వీసాను ఎలా గుర్తించాలి? యువత ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

మనకు వీసా ఇప్పిస్తాం అనే వారి పూర్తి సమాచారం తెలుసుకోవాలి. వారి అర్హతలేంటో చూడండి. సర్టిఫికేషన్స్? ఉన్నాయా అని పరిశీలించండి. గతంలో ఎంతమందికి ఇలా చేయగలిగారు. ఎవరైనా మీకు వీసా ఇస్తామని లక్షల్లో సొమ్ము అడిగితే అది నకిలీదని గుర్తించండి. వీటికయ్యే ఖర్చు 25 డాలర్లు నుంచి 100 పౌండ్ల వరకూ అవుతాయి. అంటే పదివేల లోపే అవుతాయి. కన్సల్టెన్సీ ఛార్జీలు వేలల్లోనే ఉంటాయి. అదే లక్షల్లో వసూలు చేస్తే నకిలీవిగా గుర్తించాలి. వారు చెప్పిన ఛార్జీలకు సంబంధించిన పత్రాలను పరిశీలించాలి. సోషల్?మీడియాలో చూసి ప్రభావితం కావద్దు. నిపుణుల సలహా తీసుకుంటే మరీ మంచిది.

# రుతుపవనాల ముందస్తు సందడి - హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన

**హైదరాబాద్:** భానుడి భగభగలతో ఉక్కిరిబిక్కిరవుతున్న భాగ్యనగరాన్ని వరుణుడు కరుణించాడు. నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్ వ్యాప్తంగా పలుచోట్ల వర్షం కురిసింది. ఫలితంగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. జూబ్లీహిల్స్, ఫిలింనగర్, బోరబండ, యూసఫ్‌గూడ, ఎస్?ఆర్?నగర్, సనత్‌నగర్, రాయదుర్గం, మాదాపూర్, గచ్చిబౌలి, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్ నగర్ ప్రాంతాల్లో వర్షం కురుసింది. హైదర్‌గూడ, ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. ఈ వాన జల్లులతో నగరవాసులకు ఉపశమనం లభించినట్లైంది. ఇంకోవైపు రంగారెడ్డి జిల్లా కోహెడ, పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు : నగరంలోని మెహదీపట్నం, విజయనగర్ కాలనీ, మాసబ్ ట్యాంక్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం నమోదైంది. వర్షం ప్రారంభం కావడంతో రోడ్లపై ప్రయాణిస్తున్న వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం కావడంతో కార్యాలయాలు, వ్యాపార సంస్థల నుంచి ఇంటికి బయలుదేరిన ఉద్యోగులు వాన కారణంగా ట్రాఫిక్? సమస్యలను ఎదుర్కొన్నారు. వర్షం కురవడంతో నగరంలోని పలు ప్రధాన రహదారులపై ట్రాఫిక్ నెమ్మదించింది.లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు : ముఖ్యంగా మెహదీపట్నం జంక్షన్, మాసబ్ ట్యాంక్, విజయనగర్ కాలనీ ప్రాంతాల్లో వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నగరంలోని కొన్ని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపై నిలిచింది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అయితే ఎండ తీవ్రత నుంచి ఉపశమనం లభించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఏపీను తాకిన రుతుపవనాలు : మరో రెండు రోజుల్లో రాష్ట్రంలో ప్రవేశించే అవకాశం ఉంది. దీని ముందస్తు ప్రభావం వల్లే రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. మరో 3 రోజుల వరకు రాష్ట్రంలో మోస్తరు వర్షాలు పడే అవకాశముంది. అప్పటి లోగా నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తే భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది.


## త్వరలో పలురాష్ట్రాల్లో ప్రారంభం కానున్న ఎస్ఐఆర్ ప్రక్రియ- లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దు అయ్యే ఛాన్స్!



**హైదరాబాద్,**ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణఎస్ఆర్ ప్రక్రియ దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ ముగియగా, త్వరలో తెలంగాణలోనూ ప్రారంభం కానుంది. అయితే, ఎస్ఐఆర్ అనంతరం విడుదల చేసిన ఓటరు లిస్ట్‌లో పేరు లేకుంటే రేషన్ కార్డు రద్దయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.తాజాగా బంగాల్‌లో కొలువుదీరిన సువేందు అధికారి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో అనర్హులైన లబ్ధిదారులు, అక్రమ విదేశీ పౌరుల రేషన్ కార్డులను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ఆహార, పౌర సరఫరా శాఖ ఆదేశాలు జారీ చేసింది. 2026 ఓటరు లిస్టులో అనర్హులుగా తేలిన పీడీఎస్ లబ్ధిదారులను గుర్తించి వారి పేర్లను రేషన్ కార్డు నుంచి తొలగించనున్నారు.స్తవానికి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జూన్ 4నే విడుదలయ్యాయి. అంతేకాదు, ఈ ప్రక్రియను త్వరితగతిన జూన్? 15 నాటికి పూర్తి చేయాలని కంకణం కట్టుకుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లకు జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టంగా సూచించింది.రాష్ట్ర ఆహార పంపిణీ వ్యవస్థలో దీర్ఘకాలంగా పేరుకుపోయిన అక్రమాలను తొలగించేందుకు ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వంలో ఫుడ్ అండ్? కార్పొరేషన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అశోక్? కిర్తానియా, ఆహార శాఖను పూర్తిగా అవినీతి రహితంగా మార్చాలని పిలుపునిచ్చారు. 'ఖాద్య సాథి' పథకం కింద ఏటా ప్రభుత్వం వెచ్చించే వందల కోట్ల రూపాయల ప్రజాధనం పక్కదారి పట్టకుండా చూడటమే సువేందు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.స్టులో పేరు లేకుంటే రేషన్ కట్!అయితే, బంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయింది. అయితే, అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాను సవరించడానికి చేపట్టిన 'ూాణణ' (అందుబాటులో లేనివారు, నివాసం మారినవారు, మరణించినవారు లేదా నకిలీలు) పరిశీలన ప్రక్రియను ఇప్పుడు రేషన్ కార్డుల రద్దుకు ప్రధాన సాధనంగా ఉపయోగిస్తున్నారు. అయితే, అందుకు సంబంధించి ప్రత్యేకంగా ఐదు కేటగిరీల వినియోగదారులను గుర్తించి వారి కార్డులను రద్దు చేయనున్నారు.మొదటిగా 2015 డిసెంబర్ 16 నాటి డ్రాఫ్ట్ లిస్ట్‌లో లేనివారు, ఫామ్-6 ద్వారా జాబితాలో మళ్లీ పేరు నమోదు చేసుకోని వారి కార్డులు రద్దు అవుతాయి. రెండోది, మ్యాపింగ్ చేయకుండా ఉండి, విచారణ తర్వాత తిరస్కరణకు గురైన వ్యక్తులను ఈ జాబితాలో చేరుస్తారు. ఇక, మూడో, నాల్గవ కేటగిరీల కింద, డ్రాఫ్ట్ లిస్ట్ రెండో దశలో మినహాయించిన వారి కార్డులు, న్యాయపరమైన తీర్పు తర్వాత తొలగించిన వారి కార్డులు ఇకపై చెల్లుబాటు కావు. అంతేకాకుండా, 2026 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీలో-ూాణణగా గుర్తించిన వారిని తనిఖీ చేసి కార్డులను రద్దు చేస్తారు.

కొంతమందికి తాత్కాలిక ఉపశమనంఅయితే, ఈ కఠిన నిబంధనల నుంచి కొంతమందికి తాత్కాలిక ఉపశమనం లభించనుంది. ఎస్ఐఆర్ ట్రిబ్యునల్‌లో తమ పేరు చేర్చాలని అప్పీల్ చేసుకున్న వారు, లేదా పౌరసత్వ సవరణ చట్టం కింద పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న వారి రేషన్ కార్డులను ప్రస్తుతానికి అమలులోనే ఉంటాయి. అలాగే వారి దరఖాస్తులు లేదా అప్పీళ్లు పూర్తయ్యే వరకు వారికి ఎప్పటిలాగే రేషన్ సరుకులు అందుబాటులో ఉంటాయి. అయితే, ఈ మినహాయింపు పొందాలంటే లబ్ధిదారులు తమ దరఖాస్తుకు సంబంధించిన సరైన పత్రాలను ప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఏరియా ఇన్‌స్పెక్టర్ క్షేత్రస్థాయికి వచ్చి ఈ పత్రాల నిజానిజాలను స్వయంగా పర్యవేక్షిస్తారు. ఒకవేళ వ్యక్తి తన క్లెయిమ్‌కు మద్దతుగా చెల్లుబాటు అయ్యే పత్రాలను సమర్పించడంలో విఫలమైతే, సంబంధిత అధికారి రేషన్ కార్డు చేస్తారు. దాని ఆధారంగా ఉన్నతాధికారులు తుది నిర్ణయం వెలువరిస్తారు.

## కేసు కొట్టేస్తామని రూ.5 లక్షల దోపిడీ - ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సూడో పోలీస్ అరెస్ట్?




**హైదరాబాద్,**గతంలో నకిలీ ఆర్మీ కల్నల్ అవతారమెత్తి జైలుకు వెళ్లాడు. రెండుసార్లు పీడీ యాక్ట్ కింద శిక్ష అనుభవించాడు. అతనిపై ఏపీలోని భీమవరంలో రౌడీ షీట్ కూడా ఉంది. అయినా అతడి తీరు మారలేదు. ఈసారి ఏకంగా ఐపీఎస్ అధికారిగా అవతారమెత్తి, సొంతంగా సూడో పోలీస్ వ్యవస్థనే ఏర్పాటు చేసి అమాయకులను బురిడీ కొట్టించడం ప్రారంభించాడు. చివరకు కూకట్‌పల్లి సీసీఎస్, జగద్గిరిగుట్ట పోలీసులు జరిపిన జాయింట్ ఆపరేషన్‌లో ఈ కిలాడీ దొంగ, అతని ముఠా గుట్టును రట్టు చేశారు. మరోసారి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పెద్ద కేసు అవుతుందని బెదిరించి : పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఏడాది మే 18న కూకట్‌పల్లిలోని జయనగర్ నివాసి అయిన కావూరి పూర్ణచందర్ రావు అనే వ్యక్తి ప్రశాంత్‌నగర్ వైపు వెళ్తుండగా కొందరు వ్యక్తులు తమ కారుతో అడ్డగించారు. తాము పోలీసులమని, హర్యానాలో పూర్ణచందర్ రావుపై ఉన్న కేసుకు సంబంధించి అక్కడికే తీసుకెళ్తామని నమ్మబలికారు. అప్పటికే తనపై హర్యానాలో కేసు ఉండటంతో పూర్ణచందర్‌రావు కూడా ఏం మాట్లాడలేకపోయాడు. వెంటనే బలవంతంగా కారులో ఎక్కించుకుని నేరుగా సూర్యాపేటకు తరలించారు.కేసు తీవ్రతను చెప్పి భయపెట్టి, ఒక ఏటీఎం ద్వారా రూ.లక్ష నగదును డ్రా చేయించుకున్నారు. అంతటితో ఆగకుండా, తిరిగి హైదరాబాద్ తీసుకొస్తూ మార్గమధ్యంలో ఫోన్?పేతో పాటు ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా కూడా వసూలు చేశారు. ఇలా బాధితుడి నుంచి మొత్తం రూ.5.26 లక్షలు దండుకున్నారు. కూకట్‌పల్లి పరిధిలోకి వచ్చాక పూర్ణచందర్‌రావు మొబైల్ ఫోన్‌లోని సిమ్? కార్డులను తొలగించి, అతనికి ఒక సాధారణ మొబైల్ ఫోన్ ఇచ్చి వెళ్లిపోయారు. మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.నిందితుల కోసం స్పెషల్ టీమ్ : పూర్ణచందర్‌రావు ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. కూకట్‌పల్లి సీసీఎస్, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. పాత నేరస్థుల వేలిముద్రలు, ముఖ కవళికలను గుర్తించే అత్యాధునిక సాంకేతికత ద్వారా నిందితులను గుర్తించారు. పక్కా సమాచారం మేరకు ప్రధాన నిందితుడు నాగరాజు రఘు వర్మగా గుర్తించారు. ఉత్తర్?ప్రదేశ్‌కు చెందిన ఏ2 యశ్వంత్ సింగ్ అలియాస్ రాహుల్, బిహార్‌కు చెందిన ఏ3 ప్రదీప్ నిజాంపేటలోని ఒక రూమ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకుఅధికారి అనుకోకుండా నాగరాజును కలిశాడు. పోలీస్? అవతారంలో ఉన్న నాగరాజును నమ్మి పూర్ణచందర్ రావు కేసు గురించి చెప్పి, పరిష్కరించేందుకు సహాయం చేయాలని తెలిపాడు. అలా వీరికి పూర్ణచందర్ రావు కేసు గురించి తెలిసింది. నిందితుడిపై రెండుసార్లు పీడీ యాక్టు ప్రయోగించినా మారలేదు. ఏ రాష్ట్రానికి వెళ్తే అక్కడికి తగిన పోలీసు వేషధారణ, ఐడీ కార్డులు, స్టాంపులు ఏర్పాటు చేసుకున్నాడు" - కోటిరెడ్డి, కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీజైలుకెళ్లినా మారని వైఖరి : నిందితుడు గతంలో ఎన్నిసార్లు జైలుకు వెళ్లి వచ్చినా, పీడీ యాక్ట్‌లు పెట్టినా రౌడీ షీటర్ నాగరాజు తన బుద్ధి మార్చుకోకుండా నకిలీ పోలీస్ వ్యవస్థతో సమాంతర సామ్రాజ్యం నడపాలని చూశాడని పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. నిందితుల నుంచి ఒక కంట్రీమేడ్ పిస్టల్, ఒక ఎయిర్ పిస్టల్, 2 గన్?లు, పోలీస్ యూనిఫారాలు, హోదాలను సూచించే గ్రేడింగ్ స్టార్ సింబల్స్, నేరాలకు ఉపయోగించిన ఒక కారు, ఒక బైక్, నకిలీ , రబ్బర్ స్టాంపులు, బేడీలు, 10 మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# నిజాంపేట్ డంపింగ్ యార్డ్ను వెంటనే మరో ప్రాంతానికి తరలించాలి

**- సామాజిక కార్యకర్త ఆకుల సతీష్**





**కుత్బుల్లాపూర్,జూన్ 6 (పీపుల్స్ న్యూస్) :** నిజాంపేట్ డంపింగ్ యార్డ్ను వెంటనే మరో ప్రాంతానికి తరలించాలని, అది సాధ్యం కాకపోతే శాస్త్రీయ విధానంలో చెత్త నిర్వహణ చేపట్టే ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త ఆకుల సతీష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యను మున్సిపల్ అధికారులు పూర్తిగా గాలికి వదిలేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్లో పేరుకుపోతున్న చెత్తను ప్రతిరోజూ తరలించాల్సి ఉండగా, అధికారులు కాలయాపన చేయడం వల్ల ప్రస్తుతం చెత్త రోడ్లపైకి చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్‌లోని చెత్తను జవహర్‌నగర్‌కు తరలించేందుకు సంవత్సరానికి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నప్పటికీ, ఏ రోజు చెత్తను ఆ రోజే తరలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడటమే కాకుండా, డంపింగ్ యార్డ్ సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు దుర్వాసన, కాలుష్యం , ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ఈ సమస్య పరిష్కారం కోసం గత ఐదేళ్లలో ప్రజలతో కలిసి అనేకసార్లు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం ఈ సమస్యను కొనసాగించిందని ఆరోపించిన ఆయన, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సరైన చర్యలు తీసుకోకపోవడం విచారకరమని అన్నారు.జిహెచ్ఎంసీ పరిధిలో రామ్కీ సంస్థ ద్వారా అమలు చేస్తున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకుని, ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే సుమారు 180 టన్నుల చెత్తను అదే రోజున తరలించేలా తగిన ఒప్పందాలు చేసుకోవాలని కోరారు. సీఎంసీ కమిషనర్, జోనల్ కమిషనర్‌లు తక్షణమే జోక్యం చేసుకుని నిజాంపేట్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే చర్యలు చేపట్టాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈ అంశాన్ని అత్యవసరంగా పరిగణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సమాజంలో భార్యాభర్తల మధ్య పరస్పర గౌరవం కుటుంబ జీవితానికి ఎంతో అవసరం

**- తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్**












**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూన్ 6 (పీపుల్స్ న్యూస్) :** నేటి సమాజంలో భార్యాభర్తల మధ్య పరస్పర గౌరవం కుటుంబ జీవితానికి ఎంతో అవసరమని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు.మహిళల భద్రత, కుటుంబ సంక్షేమం, వైవాహిక బంధాల పరిరక్షణ లక్ష్యంగా మల్కాజిగిరి కమిషనరేట్ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో, సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్-- ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్స్ ఆధ్వర్యంలో "మీ సురక్ష -- కలసి ఉంటే కలదు సుఖం" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం , తెలంగాణ పోలీస్ శాఖ అమలు చేస్తున్న మహిళా భద్రత కార్యక్రమాలను వివరించారు. మహిళలు, పిల్లల భద్రత, గౌరవం, సాధికారత ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యతలలో ఒకటని పేర్కొన్నారు.షీ టీమ్స్, భరోసా కేంద్రాలు, మహిళా పోలీస్ స్టేషన్లు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు, షీ షటిల్స్, సీడిఈడబ్ల్యు, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు వంటి కార్యక్రమాలు మహిళల భద్రతను మరింత బలోపేతం చేశాయని తెలిపారు.కుటుంబ సామరస్యాన్ని పెంపొందించడం, వైవాహిక బంధాలను బలోపేతం చేయడం, మహిళల భద్రతపై అవగాహన కల్పించడం, కుటుంబ వివాదాలను కౌన్సెలింగ్ , మధ్యవర్తిత్వం ద్వారా శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్ల జోక్యంతో తిరిగి కలిసిన 150కి పైగా దంపతులు, వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కుటుంబ కౌన్సెలింగ్ విజయాలను గుర్తు చేస్తూ, సంభాషణ, పరస్పర అవగాహన, గౌరవం కుటుంబ బంధాల పరిరక్షణలో ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం ద్వారా వివరించారు."మీ సురక్ష -- కలసి ఉంటే కలదు సుఖం" కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, కౌన్సెలింగ్ మరియు మధ్యవర్తిత్వం ద్వారా కుటుంబాలను తిరిగి కలపడంలో మహిళా భద్రత విభాగం, మల్కాజిగిరి కమిషనరేట్ చేస్తున్న కృషిని అభినందించారు. మహిళా భద్రతా విభాగం డీజీపీ చారు సిన్హా మాట్లాడుతూ కుటుంబ సంబంధాల బలోపేతానికి భార్య భర్తలు ఇద్దరూ ఓపికతో , విశ్వాసం తో పాటు ఇద్దరి మధ్య అవగాహన అవసరమని చెప్పారు. భరోసా కేంద్రాలు, సీడిఈడబ్ల్యు, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు కుటుంబ వివాదాల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు.తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ హెడ్ ఎస్.ఎన్. శ్రీదేవి మాట్లాడుతూ వివాహం పరస్పర గౌరవం, అవగాహన, ఆధారపడిన సామాజిక వ్యవస్థ అని చెప్పారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో కౌన్సెలింగ్, కీలకమన్నారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి మాట్లాడుతూ సీడిఈడబ్ల్యు, ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు కుటుంబ వివాదాల పరిష్కారం, మహిళా సాధికారత, కుటుంబ సంక్షేమానికి సమర్థ వేదికగా మారాయని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎనిమిది ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు పనిచేస్తున్నాయని, ఇప్పటివరకు 9,700కు పైగా కేసులను పరిష్కరించడంతో పాటు 32,000కు పైగా కౌన్సెలింగ్ సెషన్లు నిర్వహించినట్లు తెలిపారు.సీడిఈడబ్ల్యు , మహిళా పోలీస్ స్టేషన్లు కలిసి 377 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి 16 వేల మందికి పైగా ప్రజలకు చేరువయ్యాయని, సీడిఈడబ్ల్యు సేవలపై 90 శాతానికి పైగా సంతృప్తి వ్యక్తమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా తిరిగి కలిసిన దంపతు లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కుటుంబ కౌన్సెలింగ్, వివాదాల పరిష్కారం, పునరావాసం, కుటుంబ సంక్షేమంలో విశేష సేవలందించిన ఉత్తమ సీడిఈడబ్ల్యు కేంద్రాలు, కౌన్సిలర్లు, సిబ్బందిని సత్కరించారు.ఈ సందర్భంగా తిరిగి కలిసిన దంపతులు తమ అనుభవాలను పంచుకుంటూ, తమ కుటుంబాలను నిలబెట్టడంలో సహకరించిన కౌన్సెలర్లు, పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా భద్రతా విభాగం డీజీపీ చారు సిన్హా, తెలంగాణ స్టేట్ జ్యుడీషియల్ అకాడమీ ఎస్.ఎన్. శ్రీదేవి, మై ఛాయిస్ ఫౌండేషన్ ప్రతినిధి పెర్ల్ చోరగుడి, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, మహిళా భద్రత డీసీపీ టి. ఉషారాణి, సీనియర్ పోలీస్ అధికారులు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, షీ టీమ్స్, భరోసా కేంద్రాల ప్రతినిధులు, సీడిఈడబ్ల్యు , కౌన్సెలర్లు, భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు, తిరిగి కలిసిన దంపతులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన బిజెపి

**• కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో దేశ సంపద • దిగజారుతున్న పేద, మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు**

**• కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా 9న సిపిఎం దేశవ్యాప్త నిరసనలు**

**రాజమహేంద్రవరం,జూన్6:** దేశ ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన పేపర్ లీకేజీలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్మిక హక్కులపై దాడులకు వ్యతిరేకంగా జూన్ 9న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి. ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సిపిఎం తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన ఓ సమావేశం శనివారం సిపిఎం కార్యాలయంలో జువ్వల రాంబాబు అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిధి గా పాల్గొన్న వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థను తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. సంపద కొద్దిమంది కార్పొరేట్ సంస్థల చేతుల్లో కేంద్రీకృతమవుతుండగా, పేదలు మరియు మధ్యతరగతి ప్రజల జీవన పరిస్థితులు రోజురోజుకు దిగజారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేని స్థాయికి చేరుకుందని, కోట్లాది మంది యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో బలహీనపరుస్తోందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను విపరీతంగా పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని పేర్కొన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని, వివిధ ప్రవేశ, ఉద్యోగ పరీక్షల్లో వరుసగా జరుగుతున్న పేపర్ లీకేజీలు పరీక్షా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీశాయని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాలపాటు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, ఎనిమిది గంటల పని విధానాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి విస్తృత ఐక్య పోరాటాలు అవసరమని అన్నారు.ప్రజల జీవన సమస్యలను పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజలను విభజించే రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. ప్రజల అసలు సమస్యలైన ఉపాధి, విద్య, వైద్యం, ధరల నియంత్రణ వంటి అంశాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి టి అరుణ్ మాట్లాడుతూ ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, కార్మిక వ్యతిరేక విధానాలు, ప్రజా రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 9న నిర్వహించే నిరసన కార్యక్రమాలలో ప్రజలు, యువత,



విద్యార్థులు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆంధ్రా పేపర్ లిమిటెడ్ కడియం యూనిట్ లో యాజమాన్యం నిరంకుశ వైఖరి కారణంగా 1200 మంది పర్మినెంట్ కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని కోరారు. సమావేశం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి పవన్, పి తులసి, జిల్లా కమిటీ సభ్యులు సుందర బాబు, పూర్ణిమ రాజ్, ఎస్ ఎస్ మూర్తి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మోసాలకు అడ్డుకట్ట ఏదీ ..?

ఆర్థిక కుంభకోణాలు, మోసాలను పసిగట్టలేక పోతున్నారు. దేశంలో ఎవరు ఎలా దోచేస్తున్నారో గుర్తించడం లేదు. అధికారంలో ఉన్నవారిది ఒక ర కమైన దోపిడీ, ఆర్థికంగా ఉన్నవారిది మరో రకమైన దోపిడీ అన్నట్లుగా కాలం నడుస్తోంది. అధికారంలో ఉండి ఆర్థిక మోసాలకు పాల్పడ్డ వారిని ఏమీ చేయడం లేదు. వారు అక్రమాలకు పాల్పడ్డట్లు రుజువులున్నా బోను ఎక్కించడం లేదు. తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇష్టారాజ్యంగా చేస్తున్న పనులపై నిఘా లేకుండా పోయింది. అజమాయిషీ లేదు. విచారణలు లేవు. తెలంగాణలో కాళేశ్వరం కథ కంచికి చేరింది. లక్షకోట్లు పెట్టి ఓ ప్రాజెక్ట్ కడితే అందులో అవతవకలు, ఆర్థిక మోసాలు జరిగాయన్న వారే దానిపై విచారణ జరిపించడం లేదు. ఇ- కార్ రేసులో నేరుగా విదేశీ సంస్థకు డబ్బులు చెల్లించినా కిమ్మనడం లేదు. ఎపిలో రుషికొండపై జగన్ ప్యాలెస్‌లు కట్టుకుంటే చర్యలు లేవు. మద్యం కుంభకోణానికి పాల్పడితే దిక్కులేదు. భూకుంభకోణలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇప్పటికే దేశంలో అనేక ఆర్థిక మోసాలు జరిగాయి. విజయ్ మాల్యా, నీరవ్ మోడీ, లలిత్ మోడీ వంటివారు దేశం బయటనే ఉన్నారు. వారిపై ఎలాంటి చర్యలు లేవు. దేశంలో కొందరు బ్యాంకులకు ఎగనామం వేస్తున్నా పట్టింపు లేదు. ఇవన్నీ కూడా ఇతరకుల ఆదర్శంగా నిలుస్తున్నాయని భావించాలి. తాజాగా రాజేష్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్ (ఆర్ఇఎల్) భారీ ఆర్థిక అరాచకం దేశంలోనే కాదు అంతర్జాతీయ కార్పొరేట్ రంగాన్ని షేక్ చేస్తోంది. ఇలాంటి వారు మోసం చేస్తున్నా.. గుర్తించలేక పోయారు. ఎల్ఐసి లాంటి సంస్థ ఇందులో పెట్టుబడులు పెట్టి ఇప్పుడు భారీగా నష్టపో యిం ది. ఆర్థిక మోసాలను ఎంత చాకచక్యంగా చక్కబె ట్టవచ్చో 'లక్కీ భాస్కర్' మూవీలో చూపించారు. 1980లనాటి షేర్ల స్కామ్ కింగ్ పిన్ బిగ్‌బుల్ హర్షద్ మెహతా షేర్ మార్కెట్‌ను ఎలా మోసం చేశడో గుర్తుండే ఉంటుంది. వ్యవస్థలోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొంటున్న పలువురు భారీ అక్రమాలకు బరితెగిస్తున్నారు. వారి చేతుల్లో ఎంతోమంది అమాయకులు మోసపోతున్నారు. సహారా ఇండియా, అగ్రిగోల్డ్, లీఫిన్ ఇండియా లాంటి సంస్థలు కూడా ఎంతగా మోసం చేశాయో చూసాం. ఇటీవల నల్లగొండ, కర్నూలు జిల్లాలో మైక్రో ఫైనాన్స్ మోసం బయటపడింది. అయినా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం లేదు. చిట్టీల పేరుతో గ్రామాలు మొదలు పట్టణ్యాల వరకు కోట్లల్లో మోసలు చేస్తూనే ఉన్నారు. తాజాగా బెంగళూరుకు చెందిన ప్రముఖ బంగారం, ఆభరణాల దిగ్గజం ఆర్ఇఎల్ తన వాస్తవ ఆదాయాన్ని రూ.15.15 లక్షల కోట్లు అధికంగా చూపించి, తన షేర్ వాల్యూను భారీగా పెంచుకొని, మదుపరులను, అలాగే ప్రభుత్వ వ్యవస్థలను మోసగించినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని సెక్యూర్టీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా సెబి విచారిస్తే తప్ప వెలుగులోకి రాలేదు. ఆర్ఇఎల్ స్కాం దేశ కార్పొరేట్ చరిత్రలో అతిపెద్ద కుంభకోణంగా చెబుతున్నారు. ఇలాంటి స్కామే 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సత్యం కంపెనీలో జరిగింది. రూ.7,800 కోట్ల మేర కంపెనీ బ్యాలెన్స్‌షీట్‌లో తేడా వచ్చింది. ఎక్కువ ఆదాయం చూపించి సత్యం కంపెనీ షేర్ విలువను పెంచుకుందని ఆరోపణలొచ్చాయి. ఈ కేసులో సత్యం కంపెనీ అధినేత రామలింగరాజుకు ఏడేళ్ల జైలు శిక్ష పడింది. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ అదానీ కంపెనీ ఆర్థిక మోసాలను ఆధారాలతో సహా 2003 జనవరిలో బయటపెట్టడం పెను సంచలనం అయింది. ఆదానీ గ్రూపు తమ షేర్ విలువను పెంచుకునేందుకు గ్రూపు ఆదాయాన్ని అధికంగా చూపించడంతోపాటు పలు ఆర్థిక అవకతవకలకు పాల్పడిందన్నది ప్రధాన అభియోగం. దాంతో అదానీ ఆర్థిక సామ్రాజ్యం రూ.లక్షల కోట్ల మేర పతనమైంది. తూతూ మంత్రంగా సెబి దర్యాప్తు సాగింది. చివరికి అదానీ గ్రూపుపై 'హిండెన్‌బర్గ్'వి ఆధారాల్లేని ఆరోపణలుగా కొట్టిపారేసింది. ఉదారవాద ఆర్థిక విధానాలే ఆర్థిక స్కాంలకు మూలం. ఓ సామాన్యుడు సెబీకి లేఖ రాయడం, అది విచరణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఆర్ఇఎల్ కంపెనీ ప్రమోటర్, ప్రస్తుత ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన రాజేష్ మెహతాను సెక్యూర్టీస్ మార్కెట్ నుంచి తాత్కాలికంగా నిషేధించింది. ఆర్ఇఎల్ అక్రమాలను కేంద్ర ప్రభుత్వ సంస్థలుకానీ, నిఘా విభాగాలు కానీ గుర్తించలేకపోవడం వ్యవస్థీకృతంగా ఉన్న జాడ్యంగా చూడాలి. ఒక సాధారణ ఇన్వెస్టర్ 2025లో ఇ-మెయిల్‌లో చేసిన ఫిర్యాదుతో తీగ లాగితే డొంక కదిలింది. సెబి రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టినా, కంపెనీకి సంబంధించిన ఆడిట్ రిపోర్టులను చూపించమని పలు మార్లు నోటీసులిచ్చినా ఆర్ఇఎల్ యాజమాన్యం సహకరించలేదు. అందుకే సెబి ఆ సంస్థ స్కాంపై నివేదిక వెల్లడించాల్సి వచ్చింది. రార్పొరేట్ స్కాంలన్నింటిలో దండలో దారంలో కనిపించేది విదేశాల్లో ఆ సంస్థలు ఏర్పాటు చేసే అనుబంధ షెల్, సూట్‌కేస్ కంపెనీలు, వాటి ద్వారా ఈ దేశంలో అక్రమాలు. ఆర్ఇఎల్ కూడా అదే చేసింది. సిట్జర్లాండ్ నుంచి కథ నడిపించింది. ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫయినరీ 'వాల్కంబీ'ని 2015లో కొనుగోలు చేసింది. సంస్థ ఆదాయాన్ని రూ.వందల కోట్లను వేలు లక్షల కోట్లుగా తప్పుడు పద్ధతుల్లో చూపించింది. సంస్థ సి.ఎం.డి. రాజేష్ మెహతా తన వ్యక్తిగత ఖాతాలకు సంస్థ నిధులను భారీగా నిబంధనలకు విరుద్ధంగా మళ్లించారు. సంస్థలో కీలక స్థానాల్లో ఉన్న మరి కొంత మంది సైతం ఇదే పని చేశారు. ఈ కఠోర విషయాలను సెబినే వెల్లడించింది. కంపెనీ కార్పొరేట్ గవర్నెన్స్ లోపభూయిష్టంగా ఉందని ఇప్పుడు గుర్తించడం ప్రభుత్వ వ్యవస్థల పనితీరులో డొల్లతనానికి నిదర్శనం. ఇలాంటివి ఇంకా ఎన్ని జరుగుతున్నాయో తెలియదు. బయటపడితే తప్ప తెలు సుకోలేం. ప్రజలు అనేక విధాలుగా ఇప్పుడు మోస పోతున్నారు. ఈ క్రమంలో పకడ్బందీ చర్యలతో ఆర్థిక మోసాలకు కళ్లెం వేయాలి. కేవలం సైబర్ మోసాలే కా కుండా ఇలాంటి బడా మోసాలపైనా దృష్టి సారించాలి.



# ఆదాయం కోసం అడ్డగోలు నిర్ణయాలు

**• భూముల విలువలకు తోడు..మద్యం ధరలు**

**• ఈ నెలలోనే మద్యం ధరలు పెంచే యోచన**

**హైదరాబాద్,జూన్6:** రాష్ట్ర ప్రభుత్వం భూముల విలువలను పెంచేసింది. ఆదాయం సమకూర్చుకోవడం లక్ష్యంగా ఎట్టకేలకు శుక్రవారం నుంచి అమలులోకి తెచ్చింది. మరో వారం పదిరోజుల్లో మద్యం ధరలు కూడా పెరగనున్నాయి. ఒక్కో బాటిల్‌పై 80 నుంచి వందవరకు పెంచుతారన్న ప్రచారం సాగుతోంది. తెలంగాణలో మద్యం ధరలు పెరగనున్నాయి. పెరిగిన ధరలు ఈనెల 15 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలుస్తోంది. లిక్కర్ తయారీ కంపెనీల ఒత్తిడి మేరకు ప్రభుత్వం మద్యం ధరలను పెంచడానికి సిద్ధమైనట్లు సమాచారం. ముడి సరుకుల ధరలు, రవాణా ఖర్చులు బాగా పెరిగిన నేపథ్యంలో మద్యం ధరలను కూడా పెంచాలని లిక్కర్ కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ఈమేరకు ప్రభుత్వం కూడా సానుకూలంగానే ఉంది. భూముల ధరలు పెంచడం, మద్యం ధరలు పెంచడం ద్వారా ఉచిత పథకాలకు ఢోకా లేకుండా చూసుకుంటున్నారు. అలాగే భూములను కూడా ఎక్కడిక్కడ తెగనమ్ముతున్నారు. ఇదిలావుంటే ఈసారి భూముల విలువలు పెరుగుతాయనే అనుమానంతో ఆస్తుల క్రయ, విక్రయదారులు గురువారం వరకు పెద్ద మొత్తంలో స్లాట్లు బుక్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. తాజాగా, భూముల మార్కెట్ విలువలు రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రాగానే రిజిస్ట్రేషన్లు తక్కువ సంఖ్యలో అయ్యాయి. ప్రతి జిల్లాలో సగటున 50శాతం వరకు భూ విలువలు పెరగ్గా, కమర్షియ ల్ ప్రాంతాల్లో భారీగా పెంచారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ అధికారులు పెద్దగా పెంపు లేదని చెబుతున్నా, ప్రాంతాల వారీగా పెరిగిన మార్కెట్ విలువలను చూస్తుంటే రిజిస్ట్రేషన్ల భారం అధికంగానే ఉంది. భూముల ధరలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలతో పాటు అభివృద్ధి, పారిశ్రామిక ప్రాంతాలు ఉన్న చోట మార్కెట్ విలువలను 50శాతం మేర పెంచారు. గ్రామీణ, పట్టణాల్లో క్షేత్రస్థాయి అధ్యయనం చేసి శాస్త్రీయంగా మార్కెట్ విలువలను సవరించామని అధికారులు చెబుతున్నా, ఆస్తుల క్రయ విక్రయదారులకు భారీగానే భారం మోపారని తెలుస్తోంది. ధరలు పెరుగుతాయని ముందస్తు సమాచారం తోనే పాత ధరలకే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పలువురు రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారు. భూముల విలువలు సవరణతో మార్కెట్ విలువ ప్రకారం అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో రిజిస్ట్రేషన్లు భారం కానున్నాయి. వాస్తవానికి ఏటా కొంత మేరకు మార్కెట్ విలువలను సవరించాల్సిన ప్రభుత్వం ఏకంగా ఒకేసారి పెంచడంతో ఆస్తుల క్రయవిక్రయదారులపై భారం పెరిగింది. ప్రజలపై భారాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వ ఖజానాను నింపేలా మాత్రమే అధికారులు కసరత్తు చేశారని తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అధికారులు గతంలో ఉన్న మార్కెట్ విలువలను రెట్టింపు చేశారని, ఇది శాస్త్రీయంగా లేదని పలువురు పేర్కొంటున్నారు. వ్యవసాయ భూముల విలువను సైతం భారీగా పెంచడంతో ఆస్తుల కొనుగోలుదారులు ఆందోళనకు గురవుతున్నారు. కమర్షియల్ ప్రాంతాల్లో 100శాతం మేరకు మార్కెట్ విలువలను పెంచారు. కొన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో, రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉన్న చోట స్వల్పంగా పెంచినా, పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరేలా మార్కెట్ విలువను పెంపుదల చేశారు. మార్కెట్ విలువలు పెరగడంతో స్టాంపు డ్యూటీ, ఇతర రిజిస్ట్రేషన్ చార్జీల భారం సామాన్య, మధ్య తరగతి ప్రజలపై అధికంగానే ఉండనుంది.

# పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

**• ఇరాన్ డ్రోన్లను కూల్చిన అమెరికా సైన్యం**

**• హోర్ముజ్ జలసంధి వద్ద మళ్లీ ఉద్రిక్తతలు**

**టెహ్రాన్,జూన్6:** పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మళ్లీ ముసురుతున్నాయి. హోర్ముజ్ జలసంధి లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన నాలుగు డ్రోన్లను అమెరికా సైన్యం కూల్చివేసింది. దీనికి ప్రతీకారంగా, ఇరాన్ తీరప్రాంతంలోని నిఘా రాడార్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులకు దిగింది. ఈ పరిణామం ఇరు దేశాల మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది.హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే అంతర్జాతీయ వాణిజ్య నౌకలకు ఇరాన్ డ్రోన్ల వల్ల తక్షణ ముప్పు పొంచి ఉందని అమెరికా సెంట్రల్ కమాండ్ స్పష్టం చేసింది. ఆత్మరక్షణ చర్యల్లో భాగంగానే జలసంధిలోని ఒక ద్వీపంతో పాటు ఇరాన్ తీరంలోని కీలక రాడార్ సైట్‌లపై తాము దాడులు చేసినట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. మరోవైపు, ప్రపంచ ఇంధన సరఫరాకు గుండెకాయ లాంటి హోర్ముజ్ జలసంధిపై పట్టు సాధించేందుకు ఇరాన్ ప్రయత్నిస్తుండగా, అందుకు ప్రతిగా అమెరికా ఇరాన్ రేవులపై ఆంక్షలు, దిగ్బంధనాన్ని విధిస్తోంది. ఈ వారంలోనే కువైట్ ప్రధాన విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌పై ఇరాన్ డ్రోన్లు దాడి చేశాయి. ఈ ఘటనలో ఒకరు మరణించగా, డజన్ల కొద్దీ ప్రయాణికులు గాయపడ్డారు. దీనివల్ల ఎయిర్‌ఫీల్డ్ తాత్కాలికంగా మూతపడింది. ఈ దాడితో తీవ్ర ఆగ్రహానికి గురైన అమెరికా, తాజా ఘర్షణతో ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు పంపింది. రాడార్ సైట్‌లపై దాడులతో పాటు, హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తున్న ఇరాన్ లింక్డ్ చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం తమ ఆధీనంలోకి తీసుకుంది. ఆంక్షల పరిధిలో ఉన్న చమురును విక్రయించడం ద్వారా ఇరాన్ లాభపడకుండా అడ్డుకునేందుకు అమెరికా ఈ చర్య చేపట్టింది. అలాగే, ఇరాన్ ఇంధన రంగానికి సహాయం చేస్తున్న పలువురు వ్యక్తులు, సంస్థలు, ట్యాంకర్లపై అమెరికా కొత్తగా మరికొన్ని ఆర్థిక ఆంక్షలను విధించింది. ఇరాన్-అమెరికా ఘర్షణ కేవలం జలసంధికే పరిమితం కాలేదు. అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, లెబనాన్ ప్రభుత్వాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ తిరస్కరించింది. ఈ క్రమంలో శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారు.

# ఈ ప్రత్యేక తిథుల్లో చేయాల్సిన, చేయకూడని పనులు ఇవే!



తెలుగు పంచాంగం ప్రకారం మే 17 నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది. ప్రతి సంవత్సరంలో 12 నెలలు ఉంటే ఈ సంవత్సరంలో మాత్రం 13 నెలలు ఉండటం విశేషం. సాధారణంగా అధిక మాసంలో శుభకార్యాలు నిషిద్ధం అయినప్పటికీ కొన్ని వైదిక పరమైన కార్యక్రమాలు జరుపుకోవచ్చని పండితులు చెబుతున్నారు. అయితే అధిక జ్యేష్ఠంలో కూడా కొన్ని ప్రత్యేక తిథులు ఉంటాయి. శాస్త్రం సమ్మతించిన కొన్ని శుభకార్యాలు కూడా చేసుకోవచ్చు.

అధిక జ్యేష్ఠంలో పుణ్య తిథులు

మే 17, ఆదివారం, అధిక జ్యేష్ఠ శుద్ధ పాడ్యమి: ఈ రోజు నుంచి అధిక జ్యేష్ఠ మాసం ప్రారంభం అవుతుంది.మే 18, సోమవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ విదియ: చంద్రోదయం. అధిక మాసంలో వచ్చే తొలి చంద్రోదయం. ఈ రోజు సాయంత్రం మనః కారకుడైన చంద్రుని నెలవంకను దర్శించడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఈ రోజు చంద్రుని ధ్యానించడం వలన శుభాలు చేకూరుతాయి.

మే 22, శుక్రవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ షష్ఠి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణమే 23, శనివారం, అధిక జ్యేష్ఠ శుద్ధ సప్తమి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణ, బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మే 25, సోమవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ నవమి/దశమి: రోహిణి కార్తె ప్రారంభం

మే 27, బుధవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో గరుడోత్సవం, మూడేళ్లకు ఒకసారి మాత్రమే వచ్చే పద్మిని ఏకాదశి

మే 28, గురువారం, అధిక జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి/త్రయోదశి: హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాలు ప్రారంభం, ధ్వజారోహణం, పక్ష ప్రదోషంమే 29, శుక్రవారం, అధిక జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి: కర్తరి త్యాగంమే 31, ఆదివారం, అధిక జ్యేష్ఠ పౌర్ణమి: తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి వారి చక్రస్నానం, ధ్వజావరోహణం, బ్రహ్మోత్సవాలు సమాప్తం.జూన్ 1, సోమవారం అధిక జ్యేష్ఠ బహుళ పాడ్యమి: హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి గరుడోత్సవంజూన్ 2, మంగళవారం అధిక జ్యేష్ఠ బహుళ విదియ: యమునా నది పుష్కరాలు ప్రారంభం, ఆది పుష్కరాలు

జూన్ 4, గురువారం అధిక జ్యేష్ఠ బహుళ చవితి: సంకష్టహర చవితి

చవితి: సంకష్టహర చవితి

జూన్ 5, శుక్రవారం అధిక జ్యేష్ఠ బహుళ పంచమి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం, హృషీకేశ్ నారాయణవనం శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి చక్రస్నానం, బ్రహ్మోత్సవాలు ముగింపు, ధ్వజావరోహణం

జూన్ 8, సోమవారం, అధిక జ్యేష్ఠ బహుళ అష్టమి: మృగశిర కార్తె ప్రారంభం

జూన్ 11, గురువారం, అధిక జ్యేష్ఠ బహుళ ఏకాదశి: సర్వ ఏకాదశి

జూన్ 12, శుక్రవారం, అధిక జ్యేష్ఠ బహుళ ద్వాదశి/త్రయోదశి: పక్ష ప్రదోషం

జూన్ 13, శనివారం, అధిక జ్యేష్ఠ బహుళ త్రయోదశి/చతుర్దశి: శని త్రయోదశి, మాస శివరాత్రిజూన్ 15, సోమవారం, అధిక జ్యేష్ఠ బహుళ అమావాస్య: సోమవతి అమావాస్య ఈ రోజుతో అధిక జ్యేష్ఠం సమాప్తమవుతుంది.

అధిక మాసంలో ఏవి చేయవచ్చు? ఏవి చేయకూడదు?అధిక మాసంలో వివాహాలు, గృహప్రవేశాలు, నామకరణ వేడుకలు, శంకుస్థాపనలు, ఉపనయనాలు, అన్నప్రాశను, నూతన వ్యాపార ప్రారంభాలు, అక్షరాభ్యాసాలు, పిల్లలకు చెవులు కుట్టించడం వంటి శుభకార్యాలు నిర్వహించకూడదు. శ్రీమంతం వేడుకలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించవచ్చు.విష్ణువు ఆరాధనప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఏర్పడే ఈ అధిక మాసానికి శ్రీ మహావిష్ణువు అధిపతి కావున ఈ అధిక మాసం సమయంలో శ్రీ మహావిష్ణువును భక్తితో పూజించిన వారికి ధనధాన్యాలకు, అష్టైశ్వర్యాలకు కొరత ఉండదని స్వయంగా శ్రీ మహావిష్ణువే వరం ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయి. అలాగే ఈ మాసంలో చేసే జపతపాలకు, పితృ కార్యాలకు, దానధర్మాలు అధిక ఫలం ఉంటుందని శాస్త్ర వచనం. రానున్న అధిక మాసంలో శాస్త్రం సూచిన విధంగా పుణ్య తిథులు ఆచరిస్తూ శ్రీ మహావిష్ణువును పూజిస్తూ సకల సౌభాగ్యాలు పొందుదాం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతం విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# బిర్లా మందిర్‌కు 50 ఏళ్లు పూర్తి- హుస్సేన్ సాగర్ ఒడ్డున వెన్నెలలా మెరిసే ఆలయ విశేషాలివే!



కుంభకోణం చుట్టూ నవగ్రహ దేవాలయాలు – గ్రహ దోషాలను తొలగించే 9 మహా క్షేత్రాలు

తమిళనాడు ఆలయాలకు పుట్టినిల్లుగా ప్రసిద్ధి చెందింది. అందునా ఈ రాష్ట్రంలోని ఒక్క కుంభకోణంలోనే దాదాపు 2000 ఆలయాలు వెలసి ఉన్నాయి. అందుకే తమిళనాడు యాత్రలో కుంభకోణం దర్శనం ప్రధానమైనది. సాధారణంగా శివాలయంలో కానీ వేరే ఇతర ఆలయాలలో కానీ నవగ్రహాలను ప్రతిష్ఠించి ఉండడాన్ని చూస్తాం. కానీ కుంభకోణం చుట్టూతా నవగ్రహాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో ప్రత్యేక ఆలయం వెలసి ఉండడం విశేషం. ఈ కథనంలో కుంభకోణం పరిసరాల్లో వెలసిన నవగ్రహాల ఆలయాల విశేషాలు చూద్దాం.

నవ గ్రహ దేవాలయాలునవగ్రహాలు తొమ్మిది. తమిళనాడులోని కుంభకోణం క్షేత్రానికి అతి సమీపంలో ఒక్కొక్క గ్రహానికి ఒక్కొక్క దేవాలయం వెలసి ఉంది. ఈ ఆలయాలను దర్శిస్తే చాలు గ్రహపీడలు తొలగుతాయని విశ్వాసం. ఈ ఆలయాలనే నవగ్రహ స్థలాలు అని అంటారు. నవగ్రహ దేవాలయాల విశేషాలు చూద్దాం.సూర్యనార్ కోయిల్ – తిరుమంగళం కుడినవగ్రహాలకు అధిపతి సూర్యుడు. తమిళనాడు రాష్ట్రంలోని కుంభకోణం నుంచి 15 కిలోమీటర్ల దూరంలో సూర్యనార్ కోయిల్ పేరుతో సూర్యభగవానునికి ప్రత్యేక సూర్య దేవాలయం ఉంది. ఈ ఆలయంలో సూర్య భగవానుడు ఆయన సతీమణులు అయిన ఉష, ఛాయా సమేతంగా వెలసి ఉన్నారు. ఈ ఆలయాన్ని క్రీ . శ 1075 -1120 సంవత్సరాల మధ్య కాలంలో నిర్మించినట్లు ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తుంది. ఈ ఆలయ ప్రాంగణంలో కాశీ విశ్వేశ్వరుడు విశాలక్ష్మీని, నవగ్రహాలచే ప్రతిష్ఠించిన వినాయకుని కూడా దర్శించుకోవచ్చు. ఈ ఆలయాన్ని దర్శించడం వలన ఆయురారోగ్య ఐశ్వర్యాలు చేకూరుతాయని విశ్వాసం.తిరువైయార్ చంద్రగ్రహ దేవాలయం తమిళనాడులోని తిరువైయారుకు 5 కిలోమీటర్ల దూరంలో చంద్ర గ్రహ దేవాలయం వెలసి ఉంది. తిన్గాలుర్ కోవిల్ అని పిలువబడే చంద్ర దేవాలయంలోని చంద్ర భగవానుని దర్శనం మానసిక ప్రశాంతత, ఐహిక సుఖాన్ని, దీర్ఘాయుష్షును ప్రసాదిస్తుందని భక్తుల నమ్మకం. సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో వచ్చే ఫల్గుణ నక్షత్ర సమయాలలో చంద్రకాంతి ఇక్కడి ఆలయములోని శివలింగంపై సరాసరిగా ప్రసరించే దృశ్యం అద్భుతం.

అంగారక (కుజ) గ్రహ దేవాలయం – వైదీశ్వరన్ కోయిల్తిరువైయార్‌కు ఆరు కిలోమీటర్ల దూరంలో కుజ దేవాలయం ఉంది. ఈ ఆలయానికి వైథీశ్వరన్ కోవిల్అని పేరు. అంగారకుడు అంటే కుజుడు అనేక వ్యాధులను పోగొడతాడని విశ్వాసం. ధైర్యం విజయం శక్తికి అంగారకుడే కారణం. ఇక్కడే జటాయువు, గరుడుడు, సూర్యుడు అంగారకుని పూజించారని స్థలపురాణం చెపుతోంది. వివాహం ఆలస్యం కావడం, సంతానం కలగడంతో ఇబ్బందులు ఉన్నవారు ఈ అంగారక క్షేత్రాన్ని దర్శిస్తే శుభాలు చేకూరుతాయని విశ్వాసం.

బుధగ్రహ దేవాలయము – తిరువెన్నాడు

అంగారక ఆలయానికి 10 కిలోమీటర్ల దూరంలో బుధగ్రహ దేవాలయం వెలసి ఉంది. దాదాపు 3000 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన ఈ ఆలయంలో స్వామి శ్వేతా రన్యేశ్వరుడుగా పూజలందుకుంటున్నాడు. ఇక్కడ అమ్మవారు బ్రహ్మ విద్య అంబికా దేవిగా కొలువై ఉన్నారు. వాల్మీకి రామాయణంలో కూడా ఈ దేవాలయం గురించిన ప్రసక్తి ఉందని పెద్దలు చెబుతారు. మహిమాన్వితమైన ఈ బుధగ్రహ దేవాలయాన్ని దర్శించిన వారికి వ్యాపారాభివృద్ధి, బుద్ధిబలం చేకూరుతాయని విశ్వాసం.బృహస్పతి (గురు) గ్రహ దేవాలయం ఆలంగుడి

కుంభకోణానికి 18 కిలోమీటర్ల దూరంలో ఆలంగుడిలో గురు గ్రహ దేవాలయం వెలసి ఉంది. దీనినే గురుస్థానం అని కూడా అంటారు. గురు దక్షిణామూర్తి ఆలయంగా ప్రసిద్ధి చెందిన ఈ క్షేత్రం తమిళనాడులో ప్రఖ్యాతి గాంచిన దివ్యక్షేత్రము. దీనిని క్రీ.శ 1131 లో విక్రమ చోళ చక్రవర్తి నిర్మిచారని ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. సాక్షాత్తు శివుడే దేవ గురువు బృహస్పతిగా, గురు దక్షిణామూర్తిగా పూజలందుకుంటున్న ఈ పుణ్యక్షేత్రాన్ని గురుడికి ఇష్టమైన గురువారం నాడు దర్శిస్తే ఆటంకాలు తొలగి, ఇక పూర్తి కావు అని అనుకున్న పనులు కూడా పూర్తవుతాయని విశ్వాసం.

శుక్ర గ్రహ దేవాలయం – కాంచునూరు.

సూర్యనార్ కోవిల్ నుంచి 3 కిలోమీటర్ల దూరంలో శుక్ర గ్రహ దేవాలయం వెలసి ఉంది. ఈ క్షేత్రానికి పలాశవనం, బ్రహ్మపరి, అగ్నిస్థలము అని పేర్లు కూడా ఉండడం విశేషం. ఇక్కడే బ్రహ్మ దేవుడు పార్వతీ పరమేశ్వరుల వివాహాన్ని దర్శించాడట. ఇక్కడ భర్తలు తమ భార్యల ఆరోగ్యం కోసం పూజలు చేస్తారు. ఈ క్షేత్రాన్ని దర్శించడం వలన ఐశ్వర్యం, సుఖభోగాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

శని గ్రహ దేవాలయం – తిరునల్లార్

కుంభకోణానికి 53 కిలోమీటర్ల దూరంలో, కరైకాల్‌కు 5 కి.మీ దూరంలో తిరునల్లార్ శనీశ్వర దేవాలయం వెలసి ఉంది. ఈ ఆలయంలో వెలిసిన స్వామి వారి పేరు దర్భారణ్యేశ్వరుడు. ఇక్కడ వెలసి ఉన్న నల తీర్థంలో స్నానం చేస్తే సర్వపాపాలు హరించి పోతాయని విశ్వాసం. ఈ క్షేత్రాన్ని దర్శిస్తే ఏలినాటి శని బాధలు తొలగుతాయని విశ్వాసం.

రాహు గ్రహ దేవాలయం – తిరునాగేశ్వరం.

కుంభకోణానికి 5 కిలోమీటర్ల దూరంలో రాహుగ్రహ దేవాలయం వెలసి ఉంది. ప్రపంచంలోనే రాహువుకు ప్రత్యేకంగా ఉన్న ఏకైక ఆలయం ఇదే! ఇక్కడి శివుడు నాగనాద స్వామి. అమ్మవారు గిరి గుజాంబికా దేవి. ఇక్కడ ప్రతిరోజూ రాహుకాల సమయంలో శివునికి పాలాభిషేకం చేస్తారు. ఆ పాలాభిషేకం జరిపినప్పుడు రాహువు శిరస్సు పై నుంచి పాలు పోస్తే కంఠ భాగం అంటే మెడ దగ్గరకు వచ్చేసరికి పాలు అన్ని నీలం రంగులోకి మారతాయి. ఇక్కడ పూజలు చేసుకునే వారికి రాహు దోషాలు పోతాయని విశ్వాసం.


కేతు గ్రహ దేవాలయం – కిల్ పేరుంపళ్లమ్.

తిరువెన్నాడ్ నుంచి 6 కిలోమీటర్ల దూరంలో కేతు గ్రహ దేవాలయం వెలసి ఉంది. ఇక్కడి శివుడు మహా మహిమాన్వితుడు. రాహుకేతువులు జంట సర్పాకారంలో కలిసి ఉండి, క్షీర సాగర మథనం లో శివునికి సాయం చేశారని ప్రతీతి. ఈ ఆలయములో కేతు గ్రహ దోషానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నవగ్రహాలకు సంబంధించిన ఈ 9 క్షేత్రాలలో ఉన్న 9 పుష్కరిణిలలో పవిత్ర స్నానాలు ఆచరించి, 12 వారాలు నవగ్రహాలను ఆరాదిస్తే, నవగ్రహాలకు సంబంధించిన సకల దోషాలు తొలగుతాయని, నవగ్రహాల అనుగ్రహంతో సుఖశాంతిమయమైన జీవనం గడుపుతారని శాస్త్రవచనం.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

# ఇన్‌స్టా, ఫేస్‌బుక్ ప్రేమలు" - మీరూ ఈ మూడు దశలను దాటేశారా

పంజాబ్?లోని పటియాలాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగినిని ఆమె మాజీ ప్రియుడు 20సార్లు కత్తితో పొడిచి హతమార్చాడు. ఆపై తానూ అదే కత్తితో పొడుచుకుని ఆత్మహత్యకు యత్నించాడు. ఆఫీసు పనివేళల్లో తమ కళ్లెదుట జరుగుతున్న ఈ ఘోరాన్ని ఆపేందుకు సహోద్యోగులు విఫలయత్నం చేశారు. ఇలాంటి ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. వాటిపై ఆరా తీస్తే సోషల్ మీడియాలో పరిచయాలు కనిపిస్తుంటాయి. ఇన్?స్టా, ఫేస్?బుక్?లో చిగురించిన స్నేహం ప్రేమగా మారి విడిపోయిన తర్వాత హత్యలకు దారితీసినట్లుగా కనిపిస్తుంటుంది.



అదెలా సాధ్యం?ఒకరినొకరు ప్రేమించుకున్న తర్వాత అంత ఘోరంగా ఎందుకు హతమారుస్తారు? సామాజిక మాధ్యమాల్లో ఏర్పడిన పరిచయంతో ప్రేమ ఎలా సాధ్యం? ప్రేమైనా, పెళ్లైనా ముందూ, వెనుక ఎన్నో ఆలోచిస్తాం. కానీ, ప్రత్యక్షంగా చూడని వారిని ప్రేమించడం ఎలా సాధ్యం? ఇలాంటి సంఘటనల వెనకాల పెద్ద చరిత్ర ఉందని సైకాలజిస్టులు పేర్కొంటున్నారు.సోషల్ మీడియాలో 'హనీట్రాప్' ఘటనలు సైతం తరచూ వార్తల్లోకెక్కుతాయి. వీటిని సాధారణ నేరాలు కానే కాదు. మనసు ఎలా పనిచేస్తుంది? అది బలహీనతగా ఎలా మారుతుంది? అనే విషయాలను తెలియజేసే ఘటనలు ఇవి. ఒక్కసారికే ఇలా వలలో పడడం జరగదని పరిచయం, ప్రత్యేక శ్రద్ధ, దగ్గరితనం అనే మూడంచెల్లో జరుగుతుందని నిపుణులు చెప్తున్నారు.ట్రెండింగ్?లో "1-1-1-1 రూల్" – భార్యాభర్తల మధ్య గొడవలకు "నో" ఛాన్స్! వలవేసే వారు ముందుగా మాటలు కలిపి పరిచయం పెంచుకుంటారు. తరచూ కామెంట్లు, కాంప్లిమెంట్లు, ప్రశంసలతో ముంచెత్తుతారు. ఆ తర్వాత మనసులో చోటు సంపాదించి దగ్గరవుతారు. ఈ సమయంలో వారు మన భావోద్వేగాలకు అనుగుణంగా ప్రవర్తిస్తుంటారు. ద్వేషించే వారి మరింత ద్వేషిస్తున్నట్లుగా, మీ ఇష్టాలు, అభిరుచులను తమకు ఇష్టమైనవిగా ప్రకటిస్తుంటారు. ప్రారంభంలో ఏ విషయంలోనూ మీకు వ్యతిరేకంగా అభిప్రాయం వ్యక్తం చేయరు. ఇక వారి గురించి ఆలోచిస్తున్నట్లు తెలియగానే కొన్నాళ్లు కనిపించకుండా ఉంటారు. ఇక్కడే పెద్ద మార్పు జరుగుతుంది. ఈ మార్పు వల్ల సదరు వ్యక్తిపై విచిత్రమైన ఆకర్షణ పెరుగుతుంది.తనకు ఏమైంది? నా వల్ల ఏమైనా ఇబ్బంది పడ్డారా? ఎందుకు దూరమయ్యారు? అని ఇలా ఆలోచిస్తూ తమను తామే ప్రశ్నించుకుంటూ కలత చెందుతారు. సరిగ్గా అదే సమయంలో, అవతలి వ్యక్తి తిరిగి ప్రత్యక్షమవుతారు. మీపై కొంచెం ప్రేమ చూపించగానే కలత పోయి ప్రేమ పెరిగిపోయి ఇంకాస్త లోతులో కూరుకుపోతారు.కాగ్నిటివ్ బయాస్ అంటేమనకు నచ్చిందే నిజమని నమ్మడం సహజ లక్షణం. ఎవరైనా మనతో బాగా మాట్లాడితే చాలు! వాళ్లవల్ల పొంచి ఉన్న ప్రమాదాన్ని గమనించనివ్వదు. అందుకే నచ్చిన చిన్న విషయాలు గుర్తుంచుకుని మిగతా ప్రమాదాలను, స్నేహితులు, తల్లిదండ్రుల హెచ్చరికలను పక్కన పెడతాం. దీన్నే "కాగ్నిటివ్ బయాస్" అంటారు. ఈ సమయంలో నిర్ణయాలు మన చేతుల్లో కాకుండా భావోద్వేగాల అదుపులోకి వెళ్తాయి. అవతలి వ్యక్తికి దూరంగా ఉండటం (ఆన్‌లైన్‌లోనే అయినా) కష్టంగా అనిపించడం ఇందులో తొలి దశ. అనుబంధం అవసరంలా అనిపించడమే నిజమైన వల అని తెలుసుకోవాలి. వాస్తవానికి బయటి నుంచి చూస్తే అది ఒక చాట్ మాత్రమే కానీ, లోతుగా చూస్తే అది ఆరపడే పరిస్థితి.

ఆ లోటు తీర్చుకోవడానికే

ఇది కేవలం వ్యక్తిగత బలహీనత కాదని, సమాజంలో పెరుగుతున్న భావోద్వేగాల బోలుతనానికి నిదర్శనం అని ప్రముఖ సైకాలజిస్ట్ వడ్లమూడి చంద్రకళ తెలిపారు. కుటుంబాల్లో, స్నేహాల్లో మనుషులు భౌతికంగా దగ్గరగానే ఉంటున్నా మానసికంగా చాలా దూరంగా ఉంటున్నారని ఆమె వివరించారు. వెతుక్కుంటున్నారని చెప్పారు. సమస్య సోషల్ మీడియాలో లేదని, మన అవగాహనాలోపం అని స్పష్టం చేసారు. మనసులో ఎవరో తెలీని వ్యక్తి గురించి కలత మొదలైందంటే ఆగి ఆలోచించమని అర్థం చేసుకోవాలని సూచించారు. మన భావోద్వేగాలు ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకున్నప్పుడు, ఎదుటి వారు వాటిని ఎలా వాడుకుంటారో మనం గ్రహించగలిగితే అదే మనకు నిజమైన భద్రత అని తెలిపారు.

# ఈ మొక్కలతో ఇల్లు చల్లగా ఉంటుందట - మీరూ ఇలా ట్రై చేసి చూడండి!

ఇప్పుడు బయట ఎండ మండిపోతోంది. ఇంట్లోనూ ఉక్కపోత తప్పట్లేదు. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి ఏసీలను తెగ వాడేస్తున్నాం. అలా వాడటం అనేక ఆరోగ్య సమస్యలకు కారణం కావొచ్చుంటున్నారు నిపుణులు. దీనికి పరిష్కారంగా ఇంట్లోనే కొన్ని రకాల మొక్కల్ని పెంచుకుంటే గాలి శుద్ధి, ఆహ్లాదకర వాతావరణంతో పాటు చల్లగా కూడా ఉంటుందని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎలాంటి పెంచుకుంటే మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం!కలబంద : ఎండా కాలంలో ఇంట్లో కలబంద మొక్కల పెంపకం ప్రయోజనకరంగా ఉంటుంది. కేశ సంరక్షణకు, చర్మ సౌందర్యానికి ఉపయోగపడే కలబంద. గది ఉష్ణోగ్రతలను క్రమబద్ధీకరించడంలోనూ ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.వెదురు పామ్ : ఈ మొక్కలు కాంతి తక్కువ ఉన్న పరిస్థితుల్లోనూ పెరుగుతాయి. కాలుష్యాన్ని తొలగించి గాలి తాజాగా, చల్లగా ఉండేలా చేస్తాయి.మీ ఇంట్లో ఇద్దరు పిల్లలున్నారా? – మీరు ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!బేబీ రబ్బర్ : ఇంట్లో పెంచుకునే అందమైన మొక్కల్లో బేబీ రబ్బర్ ఒకటి. ఈ మొక్కలు గాలిలో టాక్సిన్లు తొలగించి, నాణ్యతను మెరుగుపరిచి వాతావరణాన్ని చల్లగా ఉంచుతాయి. చిన్నగా ఉంటుంది. కాబట్టి, దీన్ని ఇంట్లో ఎక్కడైనా సులభంగా పెంచుకోవచ్చు. రోజూ నీరు పోయాల్సిన అవసరం లేదు. 2010లో టెక్సాస్ ఎ అండ్ ఎం యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం, బేబీ రబ్బరు మొక్కలు



కార్బన్?డయాక్సైడ్ స్థాయిలను తగ్గించడంలో, ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి.ఇంట్లో ఉండే పచ్చని మొక్కలను చూడడం వల్ల కంటికి ప్రశాంతత కలిగి మనసు ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. ఈ మొక్కల్ని వారంలో నాలుగు రోజులు ఇంట్లో, రెండు రోజులు ఆరు బయట పెడితే ఎక్కువ కాలం ఉంటాయి. – ఎం. శ్రీధర్, ఉద్యాన శాఖ, అసిస్టెంట్ డైరెక్టర్

ఫైకస్ : దీన్ని చిన్నపాటి కుండీ లేదా తొట్టెలో ఇంట్లోనే పెంచుకోవచ్చు. ఈ మొక్క గాలిని శుద్ధి చేస్తుంది. ఫార్మాల్డి హైడ్, బెంజీన్, ట్రైక్లోరో ఎథిలీన్ వంటి గాలిలోని కాలుష్యాలను తొలగించడంతో పాటు వేడిని తగ్గించడంలో సాయపడుతుంది.లెమన్?గ్రాస్ : ఆక్సిజన్?తో పాటు యాంటీ ఆక్సిడెంట్లకు గొప్పగా పని చేస్తాయి. ఇవి గాలిని శుద్ధిచేసి పరిసరాలు తాజాగా ఉండేందుకు తోడ్పడతాయి.

ఫెర్న్ : ఎండాకాలంలో ఇంటిని చల్లగా ఉంచగల మొక్క ఇది. నిండా ఆకులతో కనువిందు చేసే ఫెర్న్ గాలిలో తేమను నిలిపే గుణం కలిగి ఉంటుంది. గాలిలోని కార్బన్?డయాక్సైడ్?ను గ్రహించి ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది. ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలోనూ సహాయపడుతుంది.స్నేక్ ప్లాంట్ : ఈ మొక్కలు ఫార్మాల్డిహైడ్, బెంజీన్ వంటి టాక్సిన్లను తొలగించడంతో ఇంట్లో గాలి శుభ్రపడుతుంది. ఇది రాత్రిపూట ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.స్పైడర్ ప్లాంట్ : గాలిలో ఉండే కార్బన్?డయాక్సైడ్, ఫార్మాల్డి హైడ్?లను తొలగించడంలో స్పైడర్ ప్లాంట్?లు ప్రభావవంతంగా పనిచేస్తాయి. ఇవి గాలిలో తేమను జోడించి ఇల్లంతా చల్లగా ఉండేలా చేస్తాయట.తులసి : తులసి ఇంట్లోని కార్బన్?డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి హానికరమైన కాలుష్య కారకాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తుంది. ఇది రోజులో సుమారు 20 గంటల వరకు ఆక్సిజన్?ను విడుదల చేస్తుంది.

# ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరం: వైయస్ జగన్



**తాడేపల్లి:** రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం అమలు దాదాపు నిలిచిపోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు వైద్యులు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌ను కలిసి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్‌ను నరసరావుపేట, గుంటూరు ప్రాంతాలకు చెందిన పలువురు వైద్యులు కలిసి రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగ పరిస్థితులు, రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో మాట్లాడిన వైద్యులు ఆరోగ్యశ్రీ పథకం సక్రమంగా అమలు కాకపోవడం వల్ల వేలాది మంది పేద రోగులు చికిత్సకు నోచుకోలేకపోతున్నారని తెలిపారు. ఆసుపత్రులకు మంజూరు చేసే ఎల్వోసీలు కూడా పారదర్శకంగా ఇవ్వకుండా, అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న కొన్ని ఆసుపత్రులకే ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. ఆరోగ్యశ్రీ పరిధిలో చికిత్స అందించాల్సిన వ్యాధులకు కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా నిధులు కేటాయిస్తూ, అందులో అవినీతి, కమీషన్లకు అవకాశం కల్పిస్తున్నారని వైయస్ జగన్ దృష్టికి తీసుకువచ్చారు.
ఈ సందర్భంగా స్పందించిన వైయస్ జగన్,

# రాయపోల్ మండల రైతు వేదికలో వ్యవసాయ,మరియు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు ఎరువుల డీలర్ల సమావేశం...

- నకిలీ విత్తనాలు మరియు ఎరువులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు
- రాయపోల్ వ్యవసాయ అధికారి నరేష్,రాయపోల్ ఎస్ ఐ మానస

**రాయపోల్, 06 జూన్** :రాయపోల్ మండల రైతు వేదికలో వ్యవసాయ అధికారులు మరియు పోలీస్ శాఖ వారు నిర్వహించిన డీలర్ల సమావేశంలో భాగంగా రైతులకు నాణ్యమైన వరి సన్న రకాలను ఎక్కువ మొత్తంలో అందు బాటులో ఉంచాలని మొక్కజొన్న, పత్తి విత్తనాల కొరత లేకుండా చూడాలని ,ప్రతి కొనుగోలుపై కచ్చితమైన రశీదు ఉండాలని స్టాక్ బోర్డులో నిర్దిష్టమైన లాదేవీల ప్రక్రియ రైతులకు కనబడేలా



చూడాలని ,నకిలీ విత్తనాల పరంగా కఠినమైన చర్యలు తప్పవని రాయపోల్ వ్యవసాయ అధికారి నరేష్ పేర్కొన్నారు
అలాగే రాయపోల్ ఎస్ ఐ కుంచెం మానస తెలిపిన వివరాలను ఏ ఎస్ ఐ దేవయ్య వివరిస్తూ విత్తనాలు ఎరువుల, పురుగు మందులను లైసెన్సువారిగా స్టాక్ రిజిస్టర్లు కచ్చితంగా పాటించాలని ,నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని తెలిపారు మరియు లైసెన్సు కలిగిన కంపెనీల ఎరువులు గాని విత్తనాలను గాని మాత్రమే కొనుగోలు చేయాలని లైసెన్సు లేనటువంటి ఎలాంటి కంపెనీ ఎరువులను విత్తనాలను అమ్ముటకు వీల్లేదని హెచ్చరించారు.
డీలర్లు తప్పనిసరిగా విత్తనాలు మరియు ఎరువుల విషయంలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలు గాని ఎరువులు గాని కొనుగోలు చేసినా ,రైతులకు అమ్మినట్లు తెలిసినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తక్షణమే వారి లైసెన్సును రద్దుచేసి అట్టి వారిపై తక్షణ కర్తవ్యం గా కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై దేవయ్య మరియు జనార్ధన్, ఫెర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు...

# పెదపెంకి గ్రామ ఫైలేరియా సమస్యకు సమష్టి కృషితో చెక్

- గ్రామంలో అన్ని వర్గాలను ఒప్పించి, మెప్పించిన తీరు ప్రశంసనీయం
- రూ.6.18 కోట్లతో గ్రామంలో మ్యాజిక్ డ్రెయిన్లు, రోడ్లు
- 2018లో ఫైలేరియా సమస్య నా దృష్టికి వచ్చినపుడు ఆవేదన కలిగించింది
- గ్రామాన్ని త్వరలోనే సందర్శిస్తా
- పెదపెంకి గ్రామ సమస్యపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన
- ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు

**పార్వతీపురం :** "ఓ చిన్న గ్రామంలో నెలకొన్న సామాజిక అంతరాల వల్ల, యావత్ గ్రామమంతా భయానక ఫైలేరియా (బోద) వ్యాధి బారి పడిన వైనం 2018లోనే నా దృష్టికి వచ్చింది. గ్రామంలోని మురుగునీరు బయటకు పారకపోవడంతో అక్కడ ప్రమాదకర వ్యాధి వ్యాపించిందని తెలుసుకొని విస్తుపోయాను. అప్పట్లోనే దీనిపై మాట్లాడాను. అయితే అధికారంలోకి వచ్చాక ఈ సమస్య మీద ప్రత్యేక దృష్టి సారించడంతో సమస్యను శాశ్వతంగా పరిష రించే మార్గాలని కనుగొన్నామ'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. యంత్రాంగం సమష్టిగా పని చేస్తే ప్రజలకు సంబంధించిన ఏ సమస్యను అయినా సానుకూలంగా, సావధానంగా ఎలా పరిష్కరించవచ్చో పార్వతీపురం మన్యం జిల్లా, పెదపెంకి గ్రామంలో చేపట్టిన సమగ్ర అభివృద్ధి ద్వారా నిరూపించామని చెప్పారు. గ్రామం మొత్తం మీద 197 ఫైలేరియా (బోద) కేసులు నమోదై, జాతీయస్థాయికి వెళ్లిన సమస్యను ఓ ప్రణాళిక ప్రకారం యంత్రాంగం అధిగమించిన విధానం సర్వదా అభినందనీయ ‘మన్నారు. మొదట అభివృద్ధిని వ్యతిరేకించిన గ్రామస్థులే ఇప్పుడు ఫలితాలను చూసి ప్రభుత్వాన్ని, అధికారులను మెచ్చుకోవడం




సాధారణ విషయం కాదు అన్నారు. మన్యం జిల్లా, పెదపెంకిలో భారీగా నమోదు అయిన ఫైలేరియా కేసులు, కూటమి ప్రభుత్వంలో ఆ గ్రామంపై పెట్టిన ప్రత్యేక శ్రద్ధ, సాగుతున్న పనులపై జిల్లా అధికారులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు శనివారం వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గాయి మాట్లాడుతూ "సామాజిక అంతరాల వల్ల పెదపెంకి గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లోని మురుగు నీరు బయటకు వెళ్లకుండా ఒకే దగ్గర నిల్వ ఉండిపోయింది. ఫలితంగా క్యూలెక్స్ దోమలు అధికమై గ్రామంలోని వారంతా వ్యాధి బారినపడ్డారు. మురుగు నీరు ఒకే దగ్గర ఉండిపోవడంతో దోమలు పెరిగాయి. ఫలితంగా ఎక్కడా లేనట్లుగా ఒకే ఊరిలో అధికంగా కేసులు నమోదు అయ్యాయి. ఇది ఆరోగ్య హెచ్చరిక అయింది. గ్రామంలో జనాభా క్రమంగా తగ్గిందిమన్యం జిల్లాలో కీలకమైన ఈ గ్రామ జనాభా ఒకప్పుడు 7,900 ఉండేది. అయితే ఫైలేరియా కేసులు అధికంగా నమోదు కావడం, వ్యాధి ప్రబలడం వల్ల గ్రామంలో పదేళ్లలో జనాభా 12 శాతం తగ్గింది. చాలామంది వ్యాధులకు బయటపడి వలస వెళ్లిపోయారు. అధికారంలోకి రాగానే ఏజెన్సీ గ్రామం అయిన పెదపెంకి మీద ప్రధానంగా ఫోకస్ చేశాము. జిల్లా యంత్రాంగంతో మాట్లాడి కారణాలను తెలుసుకునే పని మొదలుపెట్టాం. గ్రామంలో విభిన్న వర్గాల మధ్య ఉన్న కొన్ని అంతరాల వల్ల వాడుకునే మురుగు నీటిని కూడా బయటకు కూడా పంపలేని విభేదాలు ఉన్నట్లు తేలింది. దీంతో గ్రామ సమగ్రాభివృద్ధి మీద దృష్టి సారించాం. పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి డ్రెయిన్ల ఆక్రమణలు తొలగించాం. అందరితో కలిసి కూర్చొని మాట్లాడి నరేగా నిధులు రూ.6.18 కోట్లతో మేజిక్ డ్రెన్లు, సీసీ రోడ్లు నిర్మించడంతో మంచి ఫలితాలు వచ్చాయి. మురుగు నీరు ఇంకిపోయేలా మ్యాజిక్ డ్రెన్లు, వర్షపు నీరు నిలిచిపోకుండా సీసీ రోడ్లు వేయించాం. దీంతో నీరు ఎక్కడ నిలవకుండా పారుదల సౌకర్యం ఏర్పడింది. మురుగుపోయిందని, డ్రైనేజీ కంపు లేకుండా చేశారని క్రమంగా గ్రామస్థుల నుంచి అనుకూలత వచ్చింది. ఫలితంగా కేసుల తీవ్రత తగ్గింది. దీనికి త్వరలోనే శాశ్వత పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం కలిగింది.

విభిన్న రకాల దోమలకు నిలయం అయింది

పెదపెంకి గ్రామాన్ని జిల్లా యంత్రాంగం సమగ్రంగా జల్లెడ పట్టినపుడు చాలా చోట్ల డ్రైనేజీ ఆక్రమణలు, డ్రైనేజీలకు సరైన ముగింపు లేకపోవడం, దారి మళ్లింపు వంటి అంశాలు బయటపడ్డాయి. ప్రతి చోట మురుగునీరు పారేందుకు వీలు లేని పరిస్థితి గమనించారు. దీంతోక్యూలెక్స్ లార్వా, ఎనాఫిలిస్ లార్వా భారీగా మురుగునీటిలో పేరుకుపోవడం గుర్తించారు. ఫైలేరియాతోపాటు చికన్ గన్యా, డెంగీ వ్యాధులు రావడానికి కారణం అయ్యే దోమల లార్వాలు మురుగులో అధికంగా కనిపించాయి. గ్రామంలోని మురుగునీటిలో అధికంగా దోమలు ఉండటంతో గ్రామస్థులపై పదేపదే దాడి చేసి కుట్టడం వల్లనే ఈ బోద వ్యాధి గ్రామంలో బాగా ప్రబలింది. ఈ విషయాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ, ఆక్రమణలు తొలగిస్తూ, మురుగు కాల్వలను పటిష్టంగా నిర్మిస్తూ ఓ క్రమపద్ధతిలో జిల్లా యంత్రాంగం ముందుకు కదలిన తీరు అభినందనీయం. సమష్టిగా గ్రామస్థులను ఒప్పించి గ్రామంలో మురుగునీరు లేకుండా డ్రైన్లను నిర్మించడంతో దుర్వాసన రాకుండా, రోగాలు లేకుండా చేయగలిగాం. 20 మేజిక్ డ్రైన్ల నిర్మాణం ద్వారా గ్రామంలో ఇప్పుడు స్వచ్ఛమైన వాతావరణం కనిపిస్తోంది. సమస్య కూడా పూర్తి అదుపులోకి వస్తుందని భావిస్తున్నాను. త్వరలో గ్రామాన్ని స్వయంగా సందర్శిస్తాను. జిల్లా కలెక్టర్ శ్రీ ప్రభాకరరెడ్డి గారికి, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను" అన్నారు.

# రోజూ కంప్యూటర్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారా.. ఈ సులభమైన వ్యాయామాలు చేయండి..



నేటి ఉద్యోగ జీవితంలో ఎక్కువ సమయం కంప్యూటర్ ముందు కూర్చొని పనిచేయడం సాధారణంగా మారిపోయింది. అయితే గంటల తరబడి ఒకే భంగిమలో కూర్చోవడం వల్ల మెడ నొప్పి, భుజాల బిగుతు, వెన్నునొప్పి, నడుము సమస్యలు వంటి అనేక శారీరక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌ఫోన్‌లను నిరంతరం ఉపయోగించే వారిలో ఈ సమస్యలు మరింత ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే రోజువారీ జీవితంలో కొన్ని సులభమైన వ్యాయామాలను చేర్చుకోవడం ద్వారా ఈ అసౌకర్యాలను తగ్గించుకోవచ్చని ఫిట్‌నెస్ నిపుణులు సూచిస్తున్నారు. థొరాసిక్ రొటేషన్ స్ట్రెచ్..కంప్యూటర్ లేదా మొబైల్ స్క్రీన్ వైపు ఎక్కువసేపు తల వంచి చూడటం వల్ల మెడ, భుజాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. దీని ఫలితంగా కండరాలు బిగుసుకుపోయి నొప్పి, అసౌకర్యం ఏర్పడుతుంది. ఈ ప్రభావాలను తగ్గించేందుకు శరీర కదలికలను పెంచే కొన్ని స్ట్రెచింగ్ వ్యాయామాలు ఉపయోగపడతాయి. అలాంటి వ్యాయామాల్లో మొదటిది థొరాసిక్ రొటేషన్ స్ట్రెచ్. ఈ వ్యాయామం కోసం నాలుగు కాళ్లపై నిలబడి ఒక చేతిని నేలపై ఉంచి, మరో చేతిని శరీరానికి ఆనించి ఉంచాలి. ఆ తర్వాత నెమ్మదిగా ఛాతిని పైవైపు తిప్పుతూ చేతిని పైకి ఎత్తి, తిరిగి మొదటి స్థితికి రావాలి. ఈ కదలిక వెన్నెముక మధ్య భాగం కదలికలను మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా ఛాతి భాగాన్ని తెరచి బిగుతును తగ్గిస్తుంది.థ్రెడ్ ది నీడిల్ స్ట్రెచ్..థ్రెడ్ ది నీడిల్ స్ట్రెచ్ కూడా కార్యాలయ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరమైన వ్యాయామంగా ఉంటుంది. టేబుల్‌టాప్ స్థితిలో ఉండి ఒక చేతిని ఎదురుగా ఉన్న చేతి కిందుగా నేలపైకి జార్చాలి. ఆ తర్వాత అదే చేతిని పైవైపు ఎత్తుతూ ఛాతిని తెరవాలి. ఈ వ్యాయామం మెడ, భుజాలు, పైభాగం వెన్నులో పేరుకుపోయిన ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. మరో ప్రభావవంతమైన వ్యాయామం ఓపెన్ బుక్ స్ట్రెచ్. పక్కకు పడుకుని పై కాలి మోకాలి కింద దిండు లేదా కుషన్ ఉంచాలి. శరీర కింది భాగాన్ని కదపకుండా పై భాగాన్ని నెమ్మదిగా వెనక్కి తిప్పుతూ పై చేతిని ఎదురువైపు చాపాలి. పుస్తకం తెరిచినట్లుగా కనిపించే ఈ కదలిక ఛాతి కండరాలను సాగదీసి మెడ, భుజాలు, పై వెన్ను భాగంలోని బిగుతును తగ్గించడంలో సహాయపడుతుంది. వై-టి-డబ్ల్యూ-ఐ ఎక్స్‌టెన్షన్స్..వై-టి-డబ్ల్యూ-ఐ ఎక్స్‌టెన్షన్స్ అనే వ్యాయామం భంగిమను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పొట్టపై పడుకుని చేతులను ముందుగా్ ఆకారంలో చాపి, తర్వాత ౧, ఔ ఆకారాల్లో కదిలిస్తూ మళ్లీ మొదటి స్థితికి తీసుకురావాలి. ఈ వ్యాయామం పై వెన్ను, భుజాలు, భంగిమను నిలబెట్టే కండరాలను బలపరుస్తుంది. ముఖ్యంగా కంప్యూటర్ ముందు ఎక్కువసేపు కూర్చునే వారిలో వంగిన భుజాలను సరిచేయడంలో ఇది సహాయపడుతుంది. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం వల్ల కండరాల బిగుతు తగ్గి శరీర కదలికలు మెరుగుపడతాయి. అలాగే ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కలిగే ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో సహాయపడతాయి. పని మధ్యలో చిన్న విరామాలు తీసుకుంటూ ఈ తరహా స్ట్రెచింగ్ వ్యాయామాలను అలవాటు చేసుకోవడం ద్వారా మెడ, భుజాలు, వెన్నెముక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# జీరో లిక్విడ్ డిశ్చార్జి పంచాయతీలతో గోదావరి పుష్కరాలకు మరింత శోభ

- పంచాయతీల నుంచి మురుగు నీరు నదిలోకి కలవకూడదు
- ప్రతి పంచాయతీలోనూ ప్రత్యేక ప్రణాళిక అవసరం
- మ్యాజిక్ డ్రెయిన్లతో మంచి ఫలితాలు
- మునికూడలి పుష్కర ఘాట్ ను మోడల్ గా తీర్చిదిద్దుతాం
- మునికూడలి ఘాట్ కి సప్తర్షి పుష్కర్ ఘాట్ గా నామకరణం
- దేశంలోనే మొదటి జీరో లిక్విడ్ డిశ్చార్జి పంచాయతీగా మునికూడలి నిలవాలి
- గోదావరి మోడల్ పుష్కర్ పంచాయతీ ప్రణాళికపై సమీక్ష చేసిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు

‘**గోదావరి:** పుష్కరాలను స్వచ్ఛంగా, శుభ్రంగా నిర్వహించాలన్నది కూటమి ప్రభుత్వ తపన. ఇందుకు అనుగుణంగా గోదావరి పుష్కరాలకు ఆతిథ్యం ఇచ్చే 268 గ్రామ పంచాయతీలను మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్దుతాం. పంచాయతీల నుంచి వచ్చే మురుగు నీరు చుక్క కూడా గోదావరిలోకి కలవడకుండా చర్యలు తీసుకోవాలి. జీరో లిక్విడ్ డిశ్చార్జి పంచాయతీలుగా తీర్చేదిద్దే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలి. ఇందుకు పక్కా ప్రణాళికను సిద్ధం చేయాల'ని ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ



పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు. గోదావరి మోడల్ పుష్కర్ పంచాయతీ ప్రణాళికపై శనివారం గోదావరి పుష్కరాలకు సంబంధించిన జిల్లా కలెక్టర్లతో, పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "గోదావరి పుష్కర ఘాట్లు, పుష్కర నగర్ ల వద్ద ఏర్పాట్లు, సౌకర్యాల విషయంలో ముందస్తు ప్రణాళిక అవసరం. ముఖ్యంగా కాలుష్యరహిత గోదావరి పుష్కరాల నిర్వహణ అనేది లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నాం. ఇందుకు అనుగుణంగా పని చేయండి. పుష్కర నగర్ల వద్ద పార్కింగ్, వీధి దీపాలు, వస్త్రాలను మార్చుకునే గదులు, జల్లు స్నానాలు, రోడ్లు, డ్రెయిన్లు, ఆలయాలు, ఇతర ఏర్పాట్లన్నీ పక్కాగా ఉండేలా చూడండి. వాహనాల నిలుపుదలకు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ప్రత్యేకంగా ఇవ్వండి. ఏ ప్రాంతం వైపు నుంచి వచ్చే వారు ఆ ప్రాంతంలోనే స్నానాలను ఆచరించి వెళ్లేలా చూడండి. ఘాట్ వెడల్పు, వచ్చే జనంపై ముందస్తు అంచనా అనేది చాలా ముఖ్యం. అవసరం అయితే వచ్చే భక్తులను బట్టి ఘాట్ వెడల్పు పెంచుకునే వెసులుబాటును ముందస్తుగానే ఉంచుకోండి. పంచాయతీల నుంచి చుక్క మురుగు నీరు గోదావరిలో కలవకూడదుగోదావరిలోకి మురుగు నీరు కలవకుండా పక్కా చర్యలు తీసుకోవాలి. పంచాయతీల మురుగు నీటి వ్యవస్థను సరిదిద్దాలి. పుష్కరాలకు సంబంధించిన పంచాయతీల్లో సీసీ రోడ్లు, మ్యాజిక్ డ్రెయిన్ల ద్వారా మురుగు నీటిని సమూలంగా అరికట్టేలా పంచాయతీలవారీగా ప్రణాళికను సిద్ధం చేయండి. గోదావరిలోకి పంచాయతీల నుంచి చుక్క మురుగునీరు కూడా రాకుండా చేయాలి. దీనికి సంబంధించి ఏ పనులు చేయాలి..? ఎంత ఖర్చు అవుతుంది..? అనే ప్రణాళికను వెంటనే చూసుకోవాలి. ప్రధాన ఘాట్లలో గోదావరికి హారతి కార్యక్రమం గురించి దేవాదాయ శాఖను సమన్వయం చేసుకొని ఆలయాల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయండి. మ్యాజిక్ డ్రైన్ల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. పంచాయతీల్లో మురుగు నీరు కనిపించకుండా ఈ డ్రైన్లు చేస్తున్నాయి.మునికూడలి ఘాట్ జాతీయ స్థాయి మోడల్ కావాలిసీతానగరం వద్ద ఉన్న మునికూడలి ఘాట్ ను జాతీయ స్థాయి మోడల్ ఘాట్ గా తీర్చిదిద్దాలన్నది లక్ష్యం. ?మునికూడలి ఘాట్ కి సప్తర్షి పుష్కర్ ఘాట్ పేరిట తీర్చిదిద్దాలి. 80 మీటర్ల వెడల్పు ఉన్న ఈ ఘాట్ లో 75 వేల మంది పుష్కర స్నానం చేసేందుకు అనువుగా ఉంట ుంది. ఈ ఘాట్ వద్ద అవసరం అయిన అన్ని ఏర్పాట్లను పక్కాగా చేయండి. పార్కింగ్ కోసం రైతుల పొలాలను ఉపయోగి ంచినా, మట్టి తీసినా పార్కింగ్ ఫీజులో వారికి వాటా ఇచ్చేలా ప్లాన్ చేయ ుండి. వారి అనుమతి తీసుకొని పుష్కరాలకు వారి సహాయ సహకారాలతోనే ముందుకు వెళ్దాం. ఈ ఘాట్ వద్ద సోమేశ్వ రాలయం, వేణుగోపాల స్వామి ఆలయాలున్నాయి. వీటిని ఆధునీకరించే పనులు వేగవంతం చేయండి. నేను ఈ నెలలో జరగనున్న కేబినెట్ సమావేశం తర్వాత మునికూడలి ఘాట్ ను సందర్శిస్తాను. చేయాల్సిన పనులను స్వయంగా పరిశీ లిస్తాను. సమష్టిగా పనిచేసి పుష్కరాల నిర్వహణలో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలి" అన్నారు. ఈ సమావేశంలో పంచా యతీ రాజ్ కమిషనర్ శ్రీ కృష్ణతేజ, ఓఎస్డీ శ్రీ వెంకటకృష్ణ ఉన్నారు.

# కంటి సమస్యలను కలగజేస్తున్న వెగోవీ ఔషధం.. అధ్యయనంలో వెల్లడి..

ఊబకాయం నియంత్రణలో విస్తృతంగా ఉపయోగిస్తున్న బరువు తగ్గించే ఔషధం వెగోవీ గురించి తాజాగా వెలువడిన ఒక అధ్యయనం వైద్య రంగంలో చర్చనీయాంశమైంది. ఈ ఔషధం వినియోగం, ఆకస్మిక దృష్టి నష్టం కలిగించే అరుదైన కంటి సమస్య మధ్య బలమైన సంబంధం ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. అయితే వెగోవీ నేరుగా అంధత్వానికి కారణమవుతుందని అధ్యయనం పేర్కొనలేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. వెగోవీలో సెమాగ్లుటైడ్అనే క్రియాశీల పదార్థం ఉంటుంది. ఇది రిసెప్టర్ అగోనిస్ట్ వర్గానికి చెందిన ఔషధం. ఊబకాయం, అధిక బరువును నియంత్రించడంలో ఇది మంచి ఫలితాలు ఇస్తుండటంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది దీనిని ఉపయోగిస్తున్నారు. అయితే, దీని దీర్ఘకాలిక ప్రభావాలపై పరిశోధనలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ తాజా అధ్యయనం వెలుగులోకి వచ్చింది.అధికమవుతున్న ఇస్కీమిక్ ఆప్టిక్ న్యూరోపతి..ఈ పరిశోధన బ్రిటిష్ జర్నల్ ఆఫ్ ఆప్తాల్మాలజీలో ప్రచురితమైంది. అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నిర్వహించే అడ్వర్స్ ఈవెంట్ రిపోర్టింగ్ సిస్టమ్ నమోదైన 2017 నుంచి 2024 వరకు 3 కోట్లకుపైగా నివేదికలను పరిశోధకులు విశ్లేషించారు. వీటిలో 31 వేలకుపైగా నివేదికలను సెమాగ్లుటైడ్ ఆధారిత మందులకు సంబంధించినవిగా గుర్తించారు. అధ్యయనంలో వెగోవీతోపాటు ఓజెంపిక్‌రైబెల్సస్ వంటి సెమాగ్లుటైడ్ ఔషధాలను పోల్చి పరిశీలించారు. అందులో వెగోవీ వినియోగదారుల్లో ఇస్కీమిక్ ఆప్టిక్ న్యూరోపతి అనే కంటి వ్యాధికి సంబంధించిన సంకేతాలు అత్యధికంగా కనిపించినట్లు గుర్తించారు. ఓజెంపిక్‌కు సంబంధించి మొత్తం నివేదికలు ఎక్కువగా ఉన్నప్పటికీ, వెగోవీతో అనుబంధమైన ప్రమాద సంకేతం దాదాపు ఐదు రెట్లు అధికంగా ఉన్నట్లు పరిశోధకులు పేర్కొన్నారు.ఇస్కీమిక్ ఆప్టిక్ న్యూరోపతి అంటే..ఇస్కీమిక్ ఆప్టిక్ న్యూరోపతి సాధారణంగా కనిపించని తీవ్రమైన కంటి వ్యాధి. కంటినుంచి మెదడుకు దృశ్య సమాచారాన్ని పంపించే ఆప్టిక్ నర్వ్‌కు రక్తప్రసరణ తగ్గిపోవడం లేదా ఆగిపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. దీనిని కొన్నిసార్లు ఐ స్ట్రోక్ అని కూడా పిలుస్తారు. ఈ సమస్య వచ్చినప్పుడు అకస్మాత్తుగా చూపు మసకబారడం, కంటిచూపులో నల్లని మచ్చలు కనిపించడం, రంగులను గుర్తించే



సామర్థ్యం తగ్గిపోవడం లేదా ఒక్క కంటిలో వేగంగా చూపు కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొన్ని సందర్భాల్లో ఈ నష్టం శాశ్వతంగా మారే ప్రమాదం ఉంటుంది. వెగోవీతో ప్రమాదం ఎక్కువగా కనిపించడానికి ప్రధాన కారణం దాని మోతాదు కావచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. వెగోవీని సాధారణంగా బరువు తగ్గించేందుకు అధిక మోతాదులో ఇంజెక్షన్ రూపంలో ఇస్తారు. ఈ అధిక మోతాదులు రక్తపోటు, శరీర ద్రవాల సమతుల్యత లేదా రక్తప్రసరణపై ప్రభావం చూపి ఆప్టిక్ నర్వ్‌కు హాని కలిగించే అవకాశం ఉందని పరిశోధకులు అంచనా వేస్తున్నారు.పురుషుల్లోనే ఎక్కువ..అధ్యయనంలో మరో ఆసక్తికర అంశం కూడా వెలుగులోకి వచ్చింది. మహిళలతో పోలిస్తే పురుషుల్లో ఈ ప్రమాద సంకేతాలు మరింత ఎక్కువగా కనిపించినట్లు గుర్తించారు. వెగోవీ వాడుతున్న పురుషుల్లో ఈ కంటి వ్యాధితో సంబంధం బలంగా కనిపించగా, మొత్తం ప్రమాద స్థాయి మహిళల కంటే మూడింతలు అధికంగా ఉన్నట్లు విశ్లేషణ వెల్లడించింది. అయితే ఇందుకు కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని పరిశోధకులు చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ ఫలితాల ఆధారంగా వెంటనే చికిత్స మార్గదర్శకాలను మార్చాల్సిన అవసరం లేదు. మరింత విస్తృత స్థాయి అధ్యయనాలు అవసరమని వారు సూచిస్తున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే సవాల్

- దమ్ముంటే రాజీనామా చేసి నా పై గెలువు
- దోచుకోవడం తప్ప కొడంగల్ కు చేసింది ఏమీ లేదు
- ప్రతిపక్షంపై ఆరోపణలు మాని పాలనపై దృష్టి పెట్టండి
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్ జూన్ 7 :** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు నువ్వు పూర్తి చేసేదేముందయ్యా రేవంత్ రెడ్డి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలోనే 90 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశారు ఇంకా నువ్వు చేసేదే ముంది. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు కూడా ఈపాటికి పూర్తయ్యేది కానీ మీ పార్టీకి చెందిన పరిగి ఎమ్మెల్యే అనేకసార్లు ప్రాజెక్టుపై కేసులు వేయడం వల్ల ప్రాజెక్టు పనులు ఆగిపోయాయి. నిండు సభలో అబద్ధాలు మాట్లాడడం సిగ్గుచేటని కోడంగల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం బొంరేస్ పేట్ మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి సభలు పెట్టేది అభివృద్ధి పనుల కొరకు ప్రజా శ్రేయస్సు కొరకు కాదు ఓన్లీ కెసిఆర్ ని తిట్టడం కొరకే సభలు నిర్వహిస్తున్నారు అంటూ నరేందర్ రెడ్డి ఏద్దేవా చేశారు. కెసిఆర్ ఎక్కడ సభ పెట్టిన మీ పేరు కూడా ఎక్కడ ప్రాస్తమించడు ఎందుకంటే ప్రజాస్వామ్యం పై అవగాహన లేకుండా చిల్లర మాటలు మాట్లాడే మూర్ఖుల పేరు పలకడానికి కూడా కేసీఆర్ సహించడు అని నరేందర్ రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ అయినాప్పటికీ మేము ప్రతిపక్షంలోనే ఉన్నట్టు భావించి ప్రతిపక్ష నాయకులపై ఆరోపణలు చేయడం నీతిమాలిన చర్య అంటూ మండిపడ్డారు. నువ్వు చెప్పినట్టే మహబూబ్ నగర్ జిల్లాలోనే రాష్ట్రవ్యాప్తంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బొంద పెట్టడం కాయం అది గుర్తుపెట్టుకో రేవంత్ రెడ్డి అంటూ సవాల్ విసిరారు. అధికారంలోకి వచ్చి 30 నెలలకు గడుస్తున్న రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు.. ప్రజా పాలన అనే పేరు పెట్టి ప్రజలను మోసం చేస్తూ అబద్ధాలకే పరిమితమవుతున్నారు కాంగ్రెస్ ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు అంటూ విమర్శించారు.

**- దమ్ముంటే రాజీనామా నాపై గెలువు**

30 నెలల్లో ఎంతో అభివృద్ధి చేశాం అంటూ నిండు సభల్లో అబద్ధాలు చెప్పుకుంటున్నా రేవంత్ రెడ్డి మీరు నిజంగానే అభివృద్ధి చేస్తే కోడంగల్ లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కొడంగల్ నియోజకవర్గంలో మళ్లీ ఎలక్షన్స్ నిర్వహించి నాపై గెలిచి చూపించమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సవాల్ విసిరారు. మీరు అధికారంలోకి వచ్చి ఎంత అభివృద్ధి చేశారో ప్రజలే నిర్ణయిస్తారన్నారు. నీకు దమ్ముంటే నా సవాలను స్వీకరించి నాపై మళ్లీ పోటీ చెయ్ ఒకవేళ నేను కోడంగల్ లో ఓడిపోతే రాజకీయంగా తప్పుకుంటానని పట్నం నరేందర్ రెడ్డి తెలిపారు. అయ్యా రేవంత్ రెడ్డి కొడంగల్ లో మీరు చేసిన అభివృద్ధి కంటే అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు దోపిడీలు మాత్రం చరిత్రలో చెప్పుకునేవిధంగా చేశారన్నారు. రాష్ట్రమంతట ఎందుకు మన కోడంగల్ లోనే ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశావు రైతు భరోసా వేశావు నిరూపించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 40 శాతం కూడా రైతులకు రుణమాఫీ కాలేదు రైతు భరోసా పడలేదు కానీ రేవంత్ రెడ్డి ప్రతి సభలో అబద్ధాలు మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నాడు అంటూ తీవ్ర విమర్శలు చేశారు. చివరికి పెళ్లయి పిల్లలు పుట్టిన తర్వాత కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్నారు. ఇది మీ దిక్కుమాలిన ప్రభుత్వ పరిస్థితి అంటూ ఆరోపించారు. అబద్ధాలు మానుకొని పాలనపై దృష్టి పెట్టండి అంటూ పట్నం నరేందర్ రెడ్డి, సూచించారు.

**- ఇసుక వ్యాపారంతో రెచ్చిపోతున్న కాంగ్రెస్ నాయకులు**

కొడంగల్ లో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతూ ఇష్టానుసారంగా ఇసుక వ్యాపారం చేస్తున్నారు. అదే ప్రతిపక్ష నాయకులు ఎవరైనా వారి సొంత పని కోసం ఇసుక తీసుకువెళ్తే వాహనాలను సీజ్ చేస్తామంటూ పోలీసులను అడ్డు పెట్టుకొని అమాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూ దౌర్జన్యంగా లక్షల్లో డబ్బులు వసూలు చేస్తున్నారంటూ పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. గత మూడు రోజుల క్రితం పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు, ఒక్క జెసిబి లను పట్టుకున్న ఎస్సై ఒక్కో ట్రాక్టర్ కు 50,000 చొప్పున లక్ష రూపాయలు వసూలు చేసి జెసిబి కి 70,000 తీసుకొని ఎలాంటి కేసులు నమోదు చేయకుండా వాటిని విడిచిపెట్టారు. నేను ఎస్ఐ కి ఒకటే చెబుతున్నా మీరు పట్టుకొని వదిలేసిన రెండు ట్రాక్టర్లు జెసిబిలపై వెంటనే కేసులు నమోదు చేసి సీజ్ చేయాలి లేదు అంటే రోడ్డుపై బైఠాయించి నిరసన చేపడతామని హెచ్చరించారు. ఇంతే కాకుండా ఓ వ్యక్తి తన సొంత ఇంటి నిర్మాణానికి ఇసుక తీసుకువెళ్తుంటే అట్టి ట్రాక్టర్, ను పట్టుకున్న ఎస్ఐ 60 వేల రూపాయలు ఓ కాంగ్రెస్ నాయకుడికి ఇస్తేనే ట్రాక్టర్ వదిలిపెడతానని ఎస్సై చెప్పడం సిగ్గుమాలిన చర్య అంటూ పోలీసుల తీరుపై పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకుల మాటలు విని ఎవరెవరైతే ఎగిరెగిరి పడుతున్నారో ప్రతి ఒక్క అధికారికి వడ్డీతో సహా తిరిగి ఇస్తామని ప్రతి ఒక్కరి పేరు రాసుకుంటున్నామని పట్నం నరేందర్ రెడ్డి, మీడియా ముఖంగా పోలీసులను హెచ్చరించారు.

# సర్పంచుల వేతనాలు వెంటనే చెల్లించాలి

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ జూన్ 7 :** ప్రస్తుతం కొనసాగుతున్న సర్పంచులు, గత సంవత్సరం డిసెంబర్ 22వ తేదీన బాధ్యతలు చేపట్టారు. వారికి గౌరవ వేతనం నెలకు 6500 రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలి. ఇప్పటికీ ఐదు నెలలు పూర్తయింది. అంటే 32,500 ప్రతి సర్పంచ్ కు ప్రభుత్వం బాకీ పడింది. వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తుమని వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, ఈ సందర్భంగా మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.. 62,000 మంది అంగన్వాడి టీచర్లకు ఆయాలకు రెండు నెలలుగా జీతాలు రావడం లేదు. ఉపాధి సిబ్బందికి రెండు నెలలుగా జీతాలు పెండింగ్లో ఉన్నాయి. వీరందరికీ వెంటనే వేతనాలు విడుదల చేయాలి. మొదటి తారీకు రోజే ప్రతి ఉద్యోగికి జీతాలు ఇస్తున్నామని గొప్పలు చెప్పే రేవంత్ రెడ్డి కి ఈ విషయం తెలియదా.. అని విమర్శించారు. మాటలు కోటలు దాటుతున్నాయి, కానీ కాళ్లు గడప దాటడం లేదు అంటే ఇదేనేమో. ఇదేవిధంగా సర్పంచులకు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ వాళ్లను గ్రామాలలో తిరగనివ్వని రోజులు వచ్చే పరిస్థితి ఉంది. దీనిని కాంగ్రెస్ గవర్నమెంట్ గుర్తుపెట్టుకోవాలని మెతుకు ఆనంద్ అన్నారు.

# ఫ్రిజ్‌లో చీజ్ ను నిల్వ ఉంచుతున్నారా.. అయితే ఈ ముఖ్యమైన విషయాలను తెలుసుకోవాల్సిందే.. ?



పాలతో తయారు చేసే పదార్థాల్లో చీజ్ ఒకటి. చీజ్ తో రకరకాల పదార్థాలను తయారు చేసి తీసుకుంటూ ఉంటారు. చీజ్ తో చేసే పదార్థాలు చాలా రుచిగా ఉంటాయి. అయితే ఫ్రిజ్‌లో చీజ్‌ను నిల్వ చేయడం చాలా మందికి ఉన్న అలవాటు. దాన్ని ఎలా నిల్వ చేస్తున్నామన్న విషయం చీజ్ నాణ్యత, తాజాదనం, ఆరోగ్య భద్రతపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా చీజ్‌ను ప్లాస్టిక్ సంచుల్లో నిల్వ చేయడం సౌకర్యవంతంగా అనిపించినప్పటికీ, అది సరైన పద్ధతి కాదని హెచ్చరిస్తున్నారు.తేమ ఏర్పడే అవకాశం..చీజ్‌ను ప్లాస్టిక్ బ్యాగ్‌లో ఉంచినప్పుడు లోపల తేమ ఉండే అవకాశం ఉంటుంది. ఈ తేమ కారణంగా అవాంఛిత ఫంగస్ (మోల్డ్) వేగంగా పెరిగే పరిస్థితులు ఏర్పడతాయి. అంతేకాకుండా కొన్ని రకాల బ్యాక్టీరియా కూడా ఇలాంటి తడి వాతావరణంలో సులభంగా పెరిగే ప్రమాదం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. మరో ముఖ్యమైన అంశం ప్లాస్టిక్‌లో ఉండే రసాయనాలు. చీజ్‌లో కొవ్వు శాతం ఎక్కువగా ఉండటం వల్ల ప్లాస్టిక్‌లోని కొన్ని పదార్థాలు ఆహారంలోకి చేరే అవకాశం ఉంటుందని ఆహార భద్రత నిపుణులు చెబుతున్నారు. దీంతో దీర్ఘకాలికంగా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉంటుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.ఇలా చేయాలి..చీజ్‌ను సురక్షితంగా నిల్వ చేయాలంటే కాగితం ఆధారిత ర్యాపింగ్‌ను ఉపయోగించడం మంచిది. పార్చ్‌మెంట్ పేపర్ లేదా వెక్స్ పేపర్‌లో చీజ్‌ను చుట్టి, ఆ తర్వాత మూత ఉన్న డబ్బాలో ఉంచితే మరింత మెరుగైన ఫలితం ఉంటుంది. ఈ విధానం వల్ల చీజ్‌కు అవసరమైనంత గాలి ప్రసరణ లభించడంతోపాటు అదనపు తేమ పేరుకుపోకుండా ఉంటుంది. కాగితం చీజ్‌ను శ్వాసించడానికి అవకాశం కల్పిస్తుంది. దీంతో దాని సహజ రుచి, ఆకృతి, తాజాదనం ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. అదే సమయంలో ఫంగస్ పెరుగుదల ప్రమాదం కూడా తగ్గుతుంది. అందువల్ల ఫ్రిజ్‌లో చీజ్‌ను నిల్వ చేసే సమయంలో ప్లాస్టిక్ సంచులను ఉపయోగించే బదులుగా పార్చ్‌మెంట్ లేదా వెక్స్ పేపర్‌ను ఎంచుకోవడం ఉత్తమం. ఈ చిన్న మార్పు చీజ్‌ను ఎక్కువకాలం తాజాగా ఉంచడమే కాకుండా ఆహార భద్రతను కూడా మెరుగుపరుస్తుంది.

# పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ

- ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




**తాండూర్ జూన్ 7 :** రాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు పై కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులకు అవగాహన కల్పించారు. డబుల్ బెడ్ రూమ్ ల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహిస్తామని స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వికారాబాద్ జిల్లా కలెక్టర్ విభక్తి వారి అన్నారు. శనివారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తాండూరు నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూంల ఎంపిక ప్రక్రియపై జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తాండూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూముల నిమిత్తం 8333 దరఖాస్తులు వచ్చాయని, 1001 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయి. ప్రస్తుతం 581 ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ ఎమ్మెల్యే, తెలిపారు. ఇండ్ల కేటాయింపులు ఎలాంటి అవకతవకలు తావు లేకుండా ర్యాండమైజేషన్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.ర్యాండమైజేషన్ ద్వారా ఎంపికైన లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత ఉన్నట్లు అయితే మాత్రమే ఇండ్ల కేటాయింపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అర్హత లేకుండా ఇండ్ల కేటాయింపు జరిగిందని తెలిసిన పక్షంలో ఫిర్యాదులను స్వీకరించి మరో దఫా విచారణ చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లు,మునిసిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాథోడ్ దశరథ సింగ్, మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# హోటల్ స్లాబ్ కూలి నలుగురికి తీవ్ర గాయాలు

- మరో ఘటన పర్మిట్ రూములో అగ్నిప్రమాదం





**మర్పల్లి జూన్ 7 :** శిథిలావస్థకు చేరిన ఓ హోటల్ స్లాబ్ కూలి హోటల్, ల్లో టిఫిన్ చేస్తున్నా నలుగురిపై పడడంతో తీవ్ర గాయాలవ్వగా ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మర్పల్లి మండల కేంద్రంలో ఓ శిథిలావస్థకు చేరిన అతి పురాతనమైన భవనంలో జీవన ఉపాధి కోసం ఓ వ్యక్తి గత కొన్నేళ్లుగా హోటల్ నిర్వహిస్తున్నారు. రోజు మాదిరిగానే శనివారం నాడు కూడా హోటల్ తెరవగా ఉదయం ఆ హోటల్ కు వచ్చిన నలుగురు వచ్చి టిఫిన్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా స్లాబ్ కూలి వారిపై పడడం జరిగింది. గమనించిన అక్కడే ఉన్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికులతో కలిసి జెసిబి లతో సహాయక చర్యలు చేపట్టి ఇద్దరు క్షతగాత్రులను సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. మరో ఇద్దరిని పట్టణంలోని గోకుల్ ప్రైవేట్ ఆసుపత్రి,బాలాజీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో చికిత్స పొందుతున్నట్టు సమాచారం క్షేత్రగాతులను పరామర్శించిన పలువురు రాజకీయ నాయకులు,

**- మర్పల్లిలో మరో విషాద ఘటన.. అగ్నిప్రమాదం కలకలం**

వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో మరో ప్రమాదకర ఘటన చోటుచేసుకుంది. వైన్స్ దుకాణం పక్కన ఉన్న స్టాఫ్ విక్రయించే పర్మిట్ రూమ్ లో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో షాపులో ఉన్న సామగ్రితో పాటు ఒక త్రిచక్ర వాహనం పూర్తిగా అగ్నికి ఆహుతైంది. భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లూజ్‌మోషన్స్ తగ్గించే సులువైన ఇంటి చిట్కాలు




ఆధునిక వైద్యం ఎన్నో రకాల యాంటీబయాటిక్స్ తెచ్చినా అమ్మమ్మ చేతి మజ్జిగ అన్నం, పెరుగన్నం పవరే వేరు. లూజ్ మోషన్స్ అయినప్పుడు శరీరం నీరసించిపోవడమే కాకుండా కాపాడుతాయి. ఇవి కడుపును చల్లబరచడమే కాకుండా సహజసిద్ధంగా ఇన్ఫెక్షన్‌ను అదుపుచేస్తాయి. అవి కేవలం మోషన్స్ తగ్గించడమే కాకుండా శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. శరీరాన్ని మళ్లీ రీఛార్జ్ చేస్తాయి. మన వంటింటి పోపుల పెట్టెలోనే దాగున్న ఆ హోమ్ రెమిడీస్ గురించి తెలుసుకుందాం.. ఈరోజుల్లో చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే మెడికల్ షాప్‌కి పరిగెడుతుంటాం. కానీ పూర్వం ఇంట్లో ఎవరికైనా పొట్ట కరాబైనా, విరేచనాలు అవుతున్నా అమ్మమ్మలు, నానమ్మలు కంగారుపడకుండా ఇంటి చిట్కాలు చెప్పేవాళు.. టాబ్లెట్ల కంటే వంటింట్లో దొరికే సహజసిద్ధమైన వస్తువులే శరీరానికి మేలు చేస్తాయని నమ్మేవాళ్లు. జీలకర్ర, మెంతులు, పెరుగు, మజ్జిగ లాంటి సింపుల్ పదార్థాలతోనే మోషన్స్ తగ్గించేవాళ్లు. ఇదే విషయాన్ని ాజీూఎవీ అధ్యయనం సైతం పేర్కొంది. కాల పరీక్షకు ఎదురొడ్డి నిలిచిన కొన్ని బెస్ట్ హోమ్ రెమిడీస్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. మజ్జిగ ం జీలకర్ర పొడిలూజ్ మోషన్స్‌కి మజ్జిగ అత్యంత అద్భుతమైన ఔషధం. దీంట్లో ఉండే ప్రోబయోటిక్స్ కడుపుని శాంతింపజేస్తాయి. దీనిని ఎలా తీసుకోవాలంటే ఒక గ్లాస్ పలుచటి మజ్జిగలో కొద్దిగా వేయించిన జీలకర్ర పొడి, చిటికెడు నల్ల ఉప్పు లేదా మామూలు ఉప్పు కలిపి రోజుకు 2 లేదా 3 సార్లు తాగా. ఇది డీహైడ్రేషన్ కాకుండా కాపాడుతుంది. కడుపులోని ఇన్ఫెక్షన్ వల్ల మోషన్స్ అవుతుంటే మెంతులు బాగా పనిచేస్తాయి. దీనిని ఎలా తీసుకోవాలంటే ఒక చెంచా మెంతులను దోరగా వేయించి పొడి చేసుకోవాలి. ఈ పొడిని ఒక కప్పు తాజా పెరుగులో కలుపుకుని తినాలి. పెరుగులో ఉండే లాక్టోబాసిల్లస్ బ్యాక్టీరియా జీర్ణవ్యవస్థను సెట్ చేస్తుంది.దానిమ్మలో ఉండే టానిన్స్ విరేచనాలను అదుపు చేయడంలో పవర్‌ఫుల్‌గా పనిచేస్తాయి. దీనిని ఎలా తీసుకోవాలంటే రోజుకు ఒక గ్లాస్ దానిమ్మ రసం తాగొచ్చు. అలాగే ఎండిన దానిమ్మ తొక్కలను నీటిలో వేసి బాగా మరిగించి ఆ నీటిని వడకట్టి కొద్దిగా తేనె కలిపి తాగితే మోషన్స్ తొందరగా కంట్రోల్ అవుతాయి.లూజ్ మోషన్స్ అవుతున్నప్పుడు అన్నం అరగడం కష్టంగా ఉంటుంది. అందుకే అమ్మమ్మలు అరటిపండు, పెరుగన్నం కాంబినేషన్ ఉపయోగిస్తారు. అయితే దీనిని ఎలా ఉపయోగించాలంటే బాగా పండిన అమృతపాణి లేదా కర్పూర అరటి పండు తినడం వల్ల అందులో ఉండే పీచుపదార్థం మలాన్ని గట్టిపరుస్తుంది. అలాగే మెత్తగా వండిన అన్నంలో పెరుగు వేసి తింటే పొట్టలో హాయిగా ఉంటుంది.కడుపులో తిప్పడం, గ్యాస్, నొప్పితో కూడిన మోషన్స్‌కు ఇది అద్భుతంగా పనిచేస్తుంది. అయితే దీనిని ఎలా తీసుకోవాలంటే ఒక గ్లాస్ నీటిలో ఒక స్పూన్ జీలకర్ర, ఒక స్పూన్ ధనియాలు వేసి 5 నిమిషాలు బాగా మరిగించాలి. ఆ నీటిని వడకట్టి గోరువెచ్చగా ఉన్నప్పుడు కొద్దికొద్దిగా తాగుతూ ఉండాలి. ఇలా చేయడం వల్ల లూజ్ మోషన్స్ తగ్గుతాయి.

# రాహుల్, గిల్ సెంచరీల మోత..

## భారీ స్కోరు దిశగా భారత్..!

## అఫ్ఘాన్‌తో భారత్ ఏకైక టెస్టు

అఫ్ఘానిస్థాన్‌తో శనివారం ప్రారంభమైన ఏకైక టెస్టు తొలి రోజు ఆటలో టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ముల్లాన్‌పూర్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. తొలి రోజు ముగిసేసరికి 3 వికెట్ల నష్టానికి 368 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ శతకాలతో కదం తొక్కగా, యువ బ్యాటర్ సాయి సుదర్శన్ (81), రిషభ్ పంత్ (50 నాటౌట్) అర్ధసెంచరీలతో రాణించారు. అఫ్ఘాన్ బౌలర్లలో సలీమ్ సఫీ రెండు వికెట్లు పడగొట్టాడు. అఫ్ఘానిస్థాన్‌తో శనివారం ప్రారంభమైన ఏకైక టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆటలో టీమిండియా ఆధిక్యం కనబరిచింది. న్యూచండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బ్యాటింగ్ ఎంచుకున్నాడు. యశస్వి జైశ్వాల్‌తో పాటు కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అయితే 32 బంతుల్లో 24 రన్స్ చేసిన తర్వాత జైశ్వాల్.. తొలి వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన సాయి సుదర్శన్.. రాహుల్‌తో కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు .ఆడేది టెస్టు మ్యాచ్ అయినా.. సాయి సుదర్శన్ మాత్రం వేగంగా పరుగులు రాబట్టాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. సెంచరీ దిశగా అడుగులు వేశాడు.




మరోవైపు కేఎల్ రాహుల్ కూడా ఈజీగా పరుగులు రాబట్టాడు. దీంతో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. ఈ క్రమంలోనే కేఎల్ రాహుల్ శతకం పూర్తి చేసుకున్నాడు.

అయితే అదే స్కోరు వద్ద అతడు క్యాచ్ ఔట్ అయ్యాడు. సాయి సుదర్శన్ 104 బంతుల్లో 81 రన్స్ చేసి పెవిలియన్ చేరిపోయాడు. రాహుల్, సుదర్శన్.. రెండో వికెట్‌కు 139 పరుగులు జోడిం చారు. ఆ తర్వాత స్కోరు బోర్డును ముందుకు తీసుకెళ్లే బాధ్యతను కెప్టెన్ శుభ్‌మన్ గిల్ , రిషభ్ పంత్ తీసుకున్నారు. ఈ క్రమంలోనే శుభ్‌మన్ గిల్.. తన టెస్ట్ కెరీర్‌లో మరో శతకాన్ని పూర్తి చేశాడు. మరోవైపు రిషభ్ పంత్ కూడా ధాటిగా బ్యాటింగ్ చేసి.. అర్ధశ తకాన్ని పూర్తి చేసుకున్నాడు. దీంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్.. 85 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 368 పరుగులతో నిలిచింది. ప్రస్తుతం క్రీజులో శు భ్‌మన్ గిల్ (143 బంతుల్లో 103 రన్స్), రిషభ్ పంత్ (70 బంతుల్లో 50 రన్స్) ఉన్నారు. అఫ్ఘా నిస్థాన్ బౌలర్లలో మహమ్మద్ సలీమ్ సఫీ రెండు వికెట్లు తీశాడు. రెహ్మాన్ షరీఫ్ ఒక వికెట్ పడగొట్టారు. టీమి ండియా రెండో రోజు ఆటలో 500 రన్స్ మార్కు ను చేరుకుని.. ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసే అవకాశం ఉంది.



# సచిన్ రికార్డు బ్రేక్ చేసిన వైభవ్

ఐపీఎల్ 2026లో రికార్డుల మోత మోగించిన 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి జాతీయ జట్టు నుంచి తొలిసారి పిలుపు వచ్చింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌ల కోసం ప్రకటించిన భారత జట్టులో అతడికి చోటు దక్కింది. 15 ఏళ్ల 70 రోజుల వయసులోనే ఎంపికై సచిన్ టెండూల్కర్ రికార్డును వైభవ్ బ్రేక్ చేశాడు. ఐపీఎల్‌లో 776 పరుగులు, 72 సిక్సర్లతో ఆరెంజ్ క్యాప్, మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ అవార్డులను గెలుచుకుని, సెలక్టర్లు కచ్చితంగా ఎంపిక చేయాల్సిన పరిస్థితిని అతడు కల్పించాడు.15 ఏళ్ల వయసులోనే ఐపీఎల్‌లో రికార్డుల బూజు దులిపిన వైభవ్ సూర్యవంశీకి జాతీయ జట్టు నుంచి పిలుపు అందింది. ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో త్వరలో జరగనున్న టీ20 సిరీస్ కోసం భారత సెలక్షన్ కమిటీ శనివారం జట్లను ప్రకటించింది. ఇందులో వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కింది. తన ప్రదర్శనతో జట్టులో ఎంపిక చేయక తప్పని పరిస్థితిని వైభవ్ కలిగించాడని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించాడు. అయితే భారత జట్టు నుంచి తొలిసారి పిలుపు అందుకోవడం ద్వారా.. వైభవ్ సూర్యవంశీ రికార్డు క్రియేట్ చేశాడు.15 ఏళ్ల 70 రోజుల వయసులో వైభవ్‌కు టీమిండియా నుంచి పిలుపు అందింది. గతంలో ఈ రికార్డు టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్.. భారత్ తరపున 16 ఏళ్ల 205 రోజులు ఉన్నప్పుడు ఎంపికయ్యాడు. తాజాగా ఆ రికార్డును వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేశాడు. ప్రపంచ దృష్టిని తనవైపు ఆకర్షించాడు. కాగా ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ పలు భారీ రికార్డులు బ్రేక్ చేశాడు.

# రజత్ పాటిదార్‌కు మరోసారి మొండిచేయి



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్‌కు మరోసారి మొండి చెయ్యే ఎదురైంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో పాటు సూపర్ కెప్టెన్సీతో ఆర్‌సీబీని విజేతగా నిలబెట్టినా.. వరుసగా రెండో టైటిల్ అందించినా రజత్ పాటిదార్‌ను బీసీసీఐ సెలెక్టర్లు పట్టించుకోలేదు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనతో పాటు ఆసియా గేమ్స్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులోకి రజత్ పాటిదార్‌ను తీసుకోలేదు. శనివారం నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టును అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించిన సంగతి తెలిసిందే. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న సూర్యకుమార్ యాదవ్‌పై వేటు వేసిన సెలెక్షన్ కమిటీ అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను కొత్త సారథిగా ఎంపిక చేసింది. వైస్ కెప్టెన్‌గా తెలుగు తేజం తిలక్ వర్మను నియమించింది. ఐపీఎల్‌లో విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిన టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి కూడా అవకాశం కల్పించింది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో మొత్తం ఐదుగురు ఆటగాళ్లు ఉద్వాసనకు గురయ్యారు. నితీష్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్, ప్రిన్స్ యాదవ్‌లకు అవకాశం కల్పించారు.

# భవిష్యత్తు ప్రణాళికల్లో భాగంగానే శ్రేయస్‌కు బాధ్యతలు

### - చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వివరణ

భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను జట్టు నుంచి పూర్తిగా తొలగించడంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ శనివారం కీలక వివరణ ఇచ్చారు. మూడు నెలల క్రితమే దేశానికి టీ20 ప్రపంచకప్ అందించి, ఎంఎస్ ధోని, రోహిత్ శర్మల సరసన నిలిచిన కెప్టెన్‌ను పక్కన పెట్టడం సులువైన నిర్ణయం కాదని ఆయన అంగీకరించారు. అయితే ఒక మెగా టోర్నీ ముగిసిన తర్వాత భవిష్యత్తు ప్రణాళికలను పునఃసమీక్షించుకోవడం సహజమని పేర్కొన్నారు. సూర్యకుమార్ వ్యక్తిగత ఫామ్ క్షీణించడం, అదే సమయంలో రాబోయే రెండేళ్ల ప్రపంచకప్ సైకిల్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టు మేనేజ్‌మెంట్ ఈ కఠిన నిర్ణయం తీసుకుందని అగార్కర్ స్పష్టం చేశారు. జట్టు ప్రయోజనాల దృష్ట్యా శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించడమే సరైన మార్గమని సెలెక్షన్ కమిటీ భావించింది.ఐపీఎల్ టోర్నీలలో వేర్వేరు జట్లను విజయవంతంగా నడిపించిన అపారమైన నాయకత్వ అనుభవం శ్రేయస్ అయ్యర్‌కు ఉందని అగార్కర్ కొనియాడారు. 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను విజేతగా నిలిపిన అయ్యర్, ఆ తర్వాతి సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను రన్నరప్‌గా నిలబెట్టారు. ప్రస్తుత




2026 ఐపీఎల్ సీజన్ ప్రారంభంలో పంజాబ్ జట్టును వరుసగా ఏడు మ్యాచ్‌ల్లో అజేయంగా నడిపించి, కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ అవకాశాన్ని కోల్పోయారు. కెప్టెన్‌గా ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో ఆయన నిరూపించుకున్నారు. నాయకత్వ బాధ్యతలతో పాటు బ్యాటర్‌గా కూడా అయ్యర్ స్థిరమైన ప్రదర్శన చేయడం సెలెక్టర్లను ఎంతగానో ఆకట్టుకుంది. గత ప్రపంచకప్ జట్టు ఎంపిక సమయంలోనే శ్రేయస్ అయ్యర్ రేసులో నిలిచారని, అయితే అప్పట్లో సూర్యకుమార్ జట్టులో ఉండటం వల్ల ఆయనకు చోటు దక్కలేదని అగార్కర్ వెల్లడించారు. టీ20 ఫార్మాట్‌లో కెప్టెన్‌గా ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న అయ్యర్, ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టును నడిపించడానికి పూర్తి అర్హుడని కమిటీ నమ్మింది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే జట్టును సరికొత్తగా పునర్వ్యవస్థీకరించడంలో భాగంగానే ఈ మార్పులు జరిగాయి. రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో శ్రేయస్ అయ్యర్ సరికొత్త వ్యూహాలతో భారత జట్టును ముందుకు నడిపించనున్నారు.

# నార్వే చెస్ చాంపియన్‌గా ప్రజ్ఞానంద..



భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద అంతర్జాతీయ చదరంగ వేదికపై సరికొత్త చరిత్ర సృష్టించారు. ప్రతిష్టాత్మక నార్వే చెస్ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన తొలి భారతీయ ఆటగాడిగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ అద్భుత విజయంపై స్పందించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా ప్రజ్ఞానందకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజ్ఞానంద సాధించిన ఈ ఘనత భారత చెస్ రంగానికి ఒక గొప్ప మైలురాయి అని, అంతర్జాతీయ స్థాయిలో ఆయన చూపిస్తున్న ప్రతిభ అద్భుతమని ప్రధాని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. నార్వే రాజధాని ఓస్లోలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో సాధించిన విజయం ప్రజ్ఞానంద కెరీర్‌లోనే అత్యుత్తమమైనదిగా నిలిచిపోతుంది. ఈ టోర్నమెంట్‌లో ఒక దశలో వెనుకబడిన చెన్నై యువ సంచలనం ప్రజ్ఞానంద, ద్వితీయార్థంలో అద్భుతంగా పుంజుకుని ప్రపంచ అత్యుత్తమ ఆటగాళ్లను ఓడించారు. చివరి రౌండ్‌కు ముందు అమెరికా గ్రాండ్‌మాస్టర్ వెస్లీ సో స్వల్ప పాయింట్ల ఆధిక్యంతో టైటిల్ రేసులో ముందున్నారు. అయితే చివరి క్లాసికల్ గేమ్‌లో వెస్లీ సో డ్రా చేసుకోవడంతో ప్రజ్ఞానందకు సువర్ణావకాశం లభించింది. ఆఖరి పోరులో జర్మనీకి చెందిన విన్సెంట్ కీమర్‌ను తెల్ల ముక్కలతో ఎదుర్కొన్న ప్రజ్ఞానంద, ఒత్తిడిని అధిగమించి అద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించారు. వరుసగా నాలుగో క్లాసికల్ విజయాన్ని నమోదు చేయడం ద్వారా పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుని నార్వే చెస్ చాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్లసన్, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ డి గుకేష్, వెస్లీ సో, అలీరెజా ఫిరౌజ్జా వంటి దిగ్గజాలు బరిలో నిలిచారు. ఇంతటి కఠినమైన పోటీలో ప్రజ్ఞానంద కేవలం ఒకే వారంలో కార్లసన్, గుకేష్, ఫిరౌజ్జా, కీమర్లను క్లాసికల్ గేమ్‌లలో ఓడించడం విశేషం. ముఖ్యంగా హోమ్ గ్రౌండ్‌లో ఆడుతున్న ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్లసన్‌ను ఒకే టోర్నమెంట్‌లో రెండుసార్లు క్లాసికల్ చెస్‌లో ఓడించిన రెండో భారతీయ ఆటగాడిగా (విశ్వనాథన్ ఆనంద్ తర్వాత) ప్రజ్ఞానంద అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నారు. ఈ అద్భుత ప్రదర్శన ద్వారా లైవ్ రేటింగ్స్‌లో ఆయన ప్రపంచవ్యాప్తంగా 11వ స్థానానికి ఎగబాకారు.

# అత్యంత నైపుణ్యం కలిగిన జట్టుకు శుభాకాంక్షలు

### • కెప్టెన్సీ కోల్పోయిన తర్వాత సూర్య వ్యాఖ్యలు

భారత్‌కు టీ20 వరల్డ్‌కప్ అందించిన మూడు నెలలకే సూర్యకుమార్ యాదవ్‌పై సెలక్షన్ కమిటీ వేటు వేసింది. అతడిని టీ20 జట్టు కెప్టెన్సీ నుంచి తొలగించి ఆ బాధ్యతలను శ్రేయస్ అయ్యర్‌కు అప్పగించింది. అంతేకాకుండా టీమ్‌ఇండియా అప్‌కమింగ్ సిరీస్‌లకు అతడిని సభ్యుడిగా కూడా ఎంపిక చేయలేదు. రానున్న మూడు నెలల్లో భారత్ ఆడనున్న ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌లతోపాటు, ఆసియా గేమ్స్‌కు జట్లను సెలక్షన్ కమిటీ శనివారం ప్రకటించింది. అయితే జట్టు ప్రకటన తర్వాత సూర్య తన సోషల్ మీడియాలో ఓ పోస్టు షేర్ చేశాడు. అది వైరల్‌గా మారింది.ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలతోపాటు జపాన్ వేదికగా సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియా గేమ్స్ జట్టులోనూ సూర్యకు స్థానం దక్కలేదు. కొంతకాలంగా బ్యాటర్‌గా సూర్య పెద్దగా ఫామ్‌లో లేకపోవడంతో ఈ మూడు కీలక సిరీస్‌లకు సూర్యను సెలక్టర్లు ఎంపిక చేయలేదు. జట్టులో స్థానం కోల్పోయిన బాధలోనూ, సూర్య తన మంచి మనసు చాటుకున్నాడు. ఈ సిరీస్‌ల్లో ఆడనున్న టీమ్‌ఇండియాకు సూర్య శుభాకాంక్షలు తెలిపాడు. 'అత్యంత నైపుణ్యం కలిగిన జట్టుకు శుభాకాంక్షలు. ముందున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు మీకు ఆల్ ది బెస్ట్' అని పేర్కొన్నాడుఅలాగే మూడు సిరీస్‌లకు కూడా 15ఏళ్ల వైభవ్ సూర్యవంశీని సెలక్టర్లు ఎంపిక చేశారు. దీంతో అతడు తొలిసారి సీనియర్ టీమ్‌ఇండియా జట్టులో ఆడనున్నాడు. అతడి ఎంపికపై సూర్య హర్షం వ్యక్తం చేశాడు. 'దీనికి నువ్వు పూర్తిగా అర్హుడవు. టీమ్‌ఇండియాతో నీ జర్నీని చూసేందుకు ఆసక్తిగా ఉన్నా' అని ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చాడు. కొంతకాలంగా సూర్య ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. అయితే ఈ ఏడాది న్యూజిలాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో కమ్‌బ్యాక్ ఇచ్చినట్లు కనిపించాడు. 5 మ్యాచ్‌ల్లో 80.67 యావరేజ్‌తో 242 పరుగులు చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 190ం ఉండడం విశేషం. ఈ సిరీస్‌లో సూర్యనే టాప్ స్కోరర్. అయితే తర్వాత జరిగిన వరల్డ్‌కప్‌లో ఆకట్టులోలేదు. 9 మ్యాచ్‌ల్లో సూర్య 242 పరుగులు చేశాడు. ఇక రీసెంట్‌గా




ముగిసిన ఐపీఎల్ మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. 13 మ్యాచ్‌ల్లో 270 రన్స్ మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. అలాగే ప్రస్తుతం సూర్య వయసు 35ఏళ్లు. వచ్చే టీ20 వరల్డ్‌కప్, 2028 ఒలింపిక్స్ దాకా అతడికి 37 ఏళ్లు ఉంటాయి.

# పెద్దికి ఊహించని విజయం

## దర్శక,నిర్మాతల ఆనందం




'మేం నమ్మిన విషయాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. స్ఫూర్తిదాయకమైన 'పెద్ది' సినిమాని తమ పిల్లలతో కలిసి కుటుంబాలు ఆస్వాదిస్తున్నాయి. రానున్న పది రోజుల్లో 'పెద్ది' మరింత పెద్ద విజయంగా నిలుస్తుంది' అన్నారు బుచ్చిబాబు సానా. ఆయన దర్శకత్వంలో... రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'పెద్ది'. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పించాయి. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ సందర్భంగా బాక్సాఫీస్ ఛాంపియన్ పేరుతో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది చిత్రబృందం. దర్శకుడు మాట్లాడుతూ 'చాలా పెద్ద విజయం ఇది. ముందస్తు ప్రదర్శనల నుంచే నా ఫోన్ ఆగకుండా మోగుతోంది. నా తొలి చిత్రం 'ఉప్పెన' కంటే పది రెట్లు మించిన స్పందన వచ్చింది. సినిమా చూసినవాళ్లంతా ఎంతో స్ఫూర్తి పొందామని చెబుతున్నారు. రామ్‌చరణ్ పడిన కష్టాన్ని అందరూ గుర్తించారు. ఆయన లేకపోతే ఈ సినిమా లేదు' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల ఆదరణతో అద్భుతంగా దూసుకుపోతోంది 'పెద్ది' చిత్రం. తొలి రోజే రూ.135 కోట్లకుపైగా వసూళ్లు సాధించింది. రామ్‌చరణ్ కెరీర్‌లోనే అత్యుత్తమైన సినిమాగా నిలుస్తూ, రికార్డ్ స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది. నిర్మాత రవిశంకర్ యలమంచిలి మాట్లాడుతూ 'తెలుగులో ఇప్పటివరకూ చూడని ఓ కొత్త రకమైన క్రీడా నేపథ్యంలోని సినిమా ఇది. పిల్లలకు ఎంతగానో ఉపయోగపడే చిత్రం. అందుకే ఇంటిల్లిపాదీ వెళ్లి చూడాలని కోరుతున్నాం. దర్శకుడు బుచ్చిబాబు రాసిన కథ, అద్భుతమైన రామ్‌చరణ్ నటన కారణంగా ఈ సినిమా రికార్డు స్థాయిలో వసూళ్లు సాధిస్తోంది' అన్నారు.



# కాక్‌టెయిల్-2 లో నటించడానికి భయపడ్డా: రష్మిక

కొద్ది రోజుల్లో 'కాక్‌టెయిల్ 2'తో ప్రేక్షకుల్ని అలరించడానికి ముస్తాబవుతోంది అందాల తార రష్మిక. ఆమె, షాహిద్ కపూర్, కృతి సనన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమిది. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇందులో దియా పాత్రలో కనిపించనుంది రష్మిక. ఈ నేపథ్యంలోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న రష్మిక.. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులో నటించడం గురించి నేను అంత సులభంగా నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యంగా ఇందులో నటించడానికి నిజంగా భయపడ్డాను. ఎందుకంటే ఇప్పటి వరకు నేను భాగమైన చిత్రాల్లో ఇంత మోడ్రన్‌గా కనిపించలేదు. అందుకే ప్రారంభంలో ఈ చిత్రంలో నటించడం గురించి నేను తీసుకున్న నిర్ణయం సరైందా? కాదా? అనే సందేహం ఉండేది. కానీ అదే సమయంలో ఇంతకు ముందెప్పుడూ ఇలాంటి పాత్రలో చేయలేదు కాబట్టి.. ఇందులో నటించాను' అని చెప్పింది.

# ఫ్యాన్‌కు కుకీస్ పంపిన జూనియర్ ఎన్టీఆర్!






గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ కేవలం వెండితెరపైనే కాదు, వంటింట్లో కూడా తన ప్రతిభను చాటుకుంటున్నాడు. ఆయన వండే బిర్యానీ, నాటు కోడి కూర గురించి ఇప్పటికే ఇండస్ట్రీలో పెద్ద టాక్ ఉంది. అయితే, తాజాగా తారక్ తన కుకింగ్ స్కిల్స్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లి.. మొదటిసారి కుకీస్ బేక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఎన్టీఆర్ తాను స్వయంగా చేసిన కుకీస్ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అది చూసిన సాయి తేజ అనే అభిమాని సరదాగా ఇలా కామెంట్ చేశాడు. "అన్నా, మా ఇంట్లో ఇద్దరు పిల్లలు ఉన్నారు. మాకు కూడా రెండు కుకీస్ పంపిస్తావా?" అని అడిగాడు. దీనికి తారక్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా, 'కింగ్' సినిమాలోని బ్రహ్మానందం పాపులర్ మీమ్ డైలాగ్‌తో రిప్లై ఇచ్చాడు. "అడ్రస్ పెట్టు.. ఫాస్ట్ గా అడ్రస్ పెట్టు" అని సమాధానమిచ్చాడు. ఎన్టీఆర్ నుండి ఊహించని రిప్లై రావడంతో ఆ అభిమాని షాక్ అయ్యాడు. "అన్నా.. నీ రిప్లై చూసి నా చేతులు, కాళ్లు వణుకుతున్నాయి, కళ్లలో నీళ్లు ఆగడం లేదు. నా జీవితంలో ఇది మర్చిపోలేని క్షణం" అంటూ ఎమోషనల్ అయ్యాడు. అయితే, తారక్ కేవలం రిప్లైతోనే ఆగిపోకుండా, అన్న మాట ప్రకారం ఆ అభిమాని ఇంటికి నిజంగానే కుకీస్ పంపించి తన మనసును చాటుకున్నాడు.ఇక మరో నెటిజన్.. "బిర్యానీ, చికెన్ వండే టైగర్ ఇప్పుడు కుకీస్ కూడా చేస్తున్నారా?" అని జోక్ చేయగా... దానికి కూడా తారక్ అంతే ఫన్నీగా మరో బ్రహ్మానందం మీమ్ డైలాగ్ "మారాయ్.. అన్నీ మారాయ్!" అంటూ రిప్లై ఇచ్చారు. అభిమానులతో ఎన్టీఆర్ చేస్తున్న ఈ సరదా సంభాషణలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి.


# విమర్శలు కూడా సృజనాత్మకతగానే చూడాలి

సినిమా అంటేనే కేవలం కల్పిత కథ అని.. అందులోని తప్పొప్పులు నిర్ణయించుకునే పూర్తి విచక్షణ మనపైనే ఉంటుందని నటి అనసూయ భరద్వాజ్ అన్నారు. సమాజంలో జరిగే విషయాలకు సినిమాలతో ముడిపెట్టొద్దని అన్నారు. చిత్రరంగంపై బాధ్యత, సృజనాత్మక స్వేచ్ఛ గురించి ఆమె సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. 'ఒకప్పటి కథలలో నైతికత కనిపించేది. హీరో పాత్రలు స్ఫూర్తిదాయకంగా ఉండేవి. విలన్ పాత్రలు మనం అనుకరించకూడదు అనిపించేలా ఉండేవి. ఈ రోజుల్లో తెరకెక్కే కథల్లో ఈ స్పష్టత లోపిస్తోంది. పాత్రను గొప్పగా చూపించడం కోసం దర్శకులు ఈ గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. ఒక కథను తెరకెక్కిస్తు న్నామంటే.. దాని ప్రభావం ఎలా ఉంటుందనే దానిలో టెక్నికల్ టీమ్ నుంచి దర్శక నిర్మాతలు, నటీనటులు, చివరకు ప్రేక్షకులు కూడా కీలక పాత్రధారులే. అందుకే సినిమా ఎప్పుడూ బాధ్యతాయుతంగా ఉండాలి. సృజనాత్మకత విషయంలో వచ్చిన భేదాభిప్రాయాల వల్ల నేను కొన్ని షోల నుంచి వైదొలిగిన సందర్భాలూ ఉన్నాయి. దానివల్ల నా ప్రతిభకు తగిన అవకాశాలు రావడంలో ఇబ్బందులూ ఎదుర్కొన్నా. అంత కష్టంలోనూ నా సిద్ధాంతాల కోసమే నిలబడ్డాను అని అనసూయ చెప్పారు. సృజనాత్మక స్వేచ్ఛ అనేది చాలా అవసరం. అదే సమయంలో సామాజిక స్పృహ ఉండటం కూడా అంతే ముఖ్యం. సినిమాలు సమాజాన్ని మంచి మార్గంలో ముందుకు నడిపించాలని ఆశించకూడదు. అలాగని సమాజంపై ఎలాంటి ప్రభావం చూపవని కూడా అనుకోకూడదు. సమాజంలో జరిగే ప్రతి విషయానికి సినిమాను నిందించలేం. సోషల్ మీడియాలో చాలామంది ముందుకువచ్చి ఇలాంటి విషయాలపై చర్చలు పెట్టడం, కథల్లో పాత్రలను చూపించే విధానాలను ప్రశ్నించడం, విమర్శనాత్మకంగా ఆలోచించడాన్ని చూస్తుంటే నాకు నిజంగా సంతోషంగా ఉంది. అవసరమైనప్పుడు తప్పులను ప్రశ్నించడం అంటే సృజనాత్మకతపై దాడి చేయడం కాదు, అది సమాజంలో అవగాహన పెంచడం మాత్రమే' అని అనసూయ వివరించారు.



# 80 కేజీల డెడ్‌లిఫ్ట్ ఎత్తడంతో గాయమైంది...

## ఆ సమయంలో మంచానికే పరిమితమయ్యాను: రకుల్ ప్రీత్ సింగ్



ప్రముఖ నటి రకుల్ ప్రీత్ సింగ్ తాను గతంలో ఎదుర్కొన్న తీవ్రమైన ఆరోగ్య సమస్య గురించి తాజాగా స్పందించారు. జిమ్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో 80 కిలోల డెడ్‌లిఫ్ట్‌ను ఎటువంటి సేఫ్టీ బెల్ట్ లేకుండా ప్రయత్నించడం వల్ల స్లిప్ డిస్క్ బారినపడ్డానని, ఆ గాయం కారణంగా సుమారు 40 రోజుల పాటు మంచానికే పరిమితం కావాల్సి వచ్చిందని ఆమె తెలిపారు.

నేహా ధూపియా, అంగద్ బేడీలు నిర్వహిస్తున్న 'డబుల్ డేట్' టాక్ షోలో తన భర్త జాకీ భగ్నానీతో కలిసి పాల్గొన్న రకుల్, ఆనాటి చేదు అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. "మీ ట్రైనర్‌లు ఏం చెప్పినా సరే, డెడ్‌లిఫ్ట్ చేయడం అనేది అత్యంత ప్రమాదకరమైన వ్యాయామం. అది కేవలం ఒక ఇగో లిఫ్ట్ మాత్రమే. ఆనాడు నేను చేసిన చిన్న పొరపాటు స్లిప్ డిస్క్‌కు దారితీసింది" అని ఆమె పేర్కొన్నారు. ఆ గాయం కారణంగా కనీసం కదలలేని స్థితికి చేరుకున్నానని, నరాల సంబంధిత సమస్యలు కూడా తలెత్తాయని ఆమె వివరించారు.ఎంతో చురుకుగా ఉండే తాను, రోజువారీ పనుల కోసం కూడా ఇతరులపై ఆధారపడాల్సి రావడం తనను మానసిక వేదనకు గురిచేసిందని రకుల్ తెలిపారు. "ఇది కేవలం శారీరక గాయమే కాదు, నన్ను మానసికంగానూ ఎంతో కృంగదీసింది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఆ క్లిష్ట పరిస్థితుల్లో తన భర్త జాకీ భగ్నానీ తనకు అండగా నిలిచి ఎంతో ధైర్యాన్ని అందించారని ఆమె పేర్కొన్నారు.2024 ఫిబ్రవరిలో గోవా వేదికగా వివాహం చేసుకున్న ఈ జంట, తమ వైవాహిక బంధానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ఈ షోలో పంచుకున్నారు.




# జూలై నుంచి కల్కి-2 రెగ్యులర్ షూటింగ్

ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి సీక్వెల్‌గా రాబోతున్న 'కల్కి 2' అప్‌డేట్ గురించి నాగ్ అశ్విన్ క్లారిటీ ఇచ్చారు. సినిమా పనుల గురించి వివరణ చేస్తూ.. కల్కి 2 షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. వచ్చే జూలై నుండి కంటిన్యూగా షూటింగ్ ప్లాన్ చేశాం. చాలా శరవేగంగా షూటింగ్ పూర్తి చేసేలా అన్ని సన్నాహాలు జరుగుతున్నాయని నాగ్ అశ్విన్ వెల్లడించారు. ఈ అప్‌డేట్‌తో ప్రభాస్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.

# రామ్ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత..

## విజువల్స్‌పై భారీ అంచనాలు



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని దర్శకుడిగా మారి రూపొందిస్తున్న తొలి చిత్రం #RAPO23కి సంబంధించి ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులో జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినిమాటోగ్రాఫర్ తిరునవుక్కరసు (తిరు) భాగమయ్యారు. ఆయన చేరికతో సినిమా సాంకేతిక బృందం మరింత బలోపేతమైంది.తన పుట్టినరోజు సందర్భంగా మే 15న రామ్ ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. ఈ చిత్రానికి ఆయనే కథ, దర్శకత్వం అందిస్తూ, 'వీర' అనే ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఇది ఒక సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ అని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని 'రాపో సినిమాటిక్స్' అనే కొత్త బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ప్రస్తుతం శరవేగంగా ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రానికి తిరు కెమెరామెన్‌గా వ్యవహరించనుండటంతో అంచనాలు పెరిగాయి. '24', 'జనతా గ్యారేజ్', 'భరత్ అనే నేను', 'పేట' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలకు అద్భుతమైన విజువల్స్ అందించిన తిరు, రామ్ తొలి దర్శకత్వ చిత్రానికి ఎలాంటి దృశ్యమాన అనుభూతినిస్తారోనని ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది.

గతంలో 'ఆంధ్రా కింగ్ తాలుకా' (2025) చిత్రానికి గీత రచయితగా పనిచేసిన రామ్, ఇప్పుడు ఏకంగా రైటర్, డైరెక్టర్, హీరోగా బహుముఖ బాధ్యతలు చేపట్టడం విశేషం. తిరు చేరికతో #RAPO23 విజువల్స్ అత్యున్నత స్థాయిలో ఉంటాయని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. త్వరలోనే ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుండగా, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com